Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




| కాకినాడ | సంపుటి : 02 | సంచిక : 12 | బుధవారం | డిసెంబర్ 31, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| KAKINADA | Vol.No : 02 | Issue No :12 | Wednesday | 31 December 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలు



- టీటీడీ ఏర్పాట్లపై భక్తుల సంతృప్తి
- శ్రీవారి ఆలయంలో ఏర్పాట్లను పర్యవేక్షించిన టిటిడి చైర్మన్, ఈవో, అదనపు ఈవో

ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల :

తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రతిష్టాత్మకమైన వైకుంఠ ద్వార దర్శనాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తుల గోవిందనామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. శ్రీవారి దర్శనానంతరం భక్తులు వైకుంఠ ద్వార ప్రవేశం చేశారు. శ్రీవారి ఆలయం, బయటి క్యూలైన్లలో ఏర్పాట్లను టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఏర్పాట్లపై పలువురు భక్తులను అడిగి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ పర్వదినం సందర్భంగా టీటీడీ ప్రత్యేకంగా చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అద్భుతమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లతో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయని చెప్పారు. టీటీడీ చేసిన ఏర్పాట్లపై భక్తులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ వేకువజామున 12.05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరిచిన అనంతరం అర్చకులు స్వామివారికి నిత్య కైంకర్యాలు నిర్వహించి వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభించామన్నారు.

2 లో



# కోనసీమ కొబ్బరి రైతు కన్నీరు కదిలించింది

- 45 రోజుల్లో సమస్య పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ తో వస్తామని చెప్పాం
- 35 రోజుల్లోనే శంకరగుప్తం డ్రెయిన్ ఆధునికీకరణకు అడుగులు వేశాం
- ముక్కోటి పర్వదినాన సమస్యకు పరిష్కారం చూపడం ఆనందంగా ఉంది
- రైతుల ఆవేదన మనసుతో విని నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు
- కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుంది
- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునీకరణ పనులను వర్చువల్ గా శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- రూ. 20.77 కోట్లతో డ్రెయిన్ ఆధునికీకరణ



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

అన్నం పెట్టే రైతుకు అండగా నిలబడుతుంది కూటమి ప్రభుత్వం. మన రాష్ట్రం రైతు కన్నీరు పెట్టని రాష్ట్రంగా ఉండాలన్నది కూటమి ఆకాంక్ష. ఆ దిశగా అడుగులు వేస్తున్నాము. గత నెలలో రాజోలు పర్యటనకు వెళ్లినప్పుడు సముద్రం పోటుతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఏ విధంగా సమస్యగా మారి కొబ్బరి తోటలు నాశనం అవుతున్నాయో చూశారు. మరో కొబ్బరి చెట్టు దెబ్బతినక ముందే ఈ సమస్యను పరిష్కరించాలని నిర్ణయించుకున్నా. ముక్కోటి ఏకాదశి రోజున శంకరగుప్తం డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

2

## పుతిన్ 'అధికారిక నివాసం'పై ఉక్రెయిన్ దాడి



మాస్కో : రష్యా అధ్యక్షుడు పుతిన్ అధికారిక నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్‌లతో విరుచుకుపడింది. మాస్కో మరియు సెయింట్ పీటర్స్‌బర్గ్ మధ్య ఉన్న పుతిన్ నివాసంపై ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు 91 డ్రోన్‌లను ప్రయోగించినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఆ డ్రోన్‌లను వైమానిక రక్షణ వ్యవస్థ కూల్చివేసిందని అన్నారు. ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగలేదని అన్నారు. అమెరికాతో చర్చల ప్రక్రియ నుండి వైదొలిగే ఉద్దేశం లేదని, అయితే ఉక్రెయిన్ క్రిమినల్ పాలన క్షీణత కారణంగా ఉగ్రవాదం వైపు మళ్లిందని అన్నారు. దీంతో శాంతి ప్రక్రియలో 'రష్యా చర్చల స్థానం'

- మిగతా 2లో..

# సమన్వయ లోపంతో దుర్గ గుడిలో విద్యుత్ అంతరాయం


## తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు

- భక్తుల మనోభావాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
- దుర్గగుడి ఘటనపై రాజకీయ విమర్శలు దురదృష్టకరం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి : విజయవాడలోని దుర్గగుడిలో విద్యుత్ అంతరాయం అంశాన్ని కొందరు రాజకీయం చేయడం దురదృష్టకరమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో సుమారు 15 నిమిషాల పాటు విద్యుత్ అంతరాయం కలగడానికి గల కారణాలపై దేవాదాయ, విద్యుత్ శాఖాధికారులతో సమావేశం నిర్వహించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. విద్యుత్ అంతరాయం విషయం తన దృష్టికి రాగానే... యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరిచామని వెల్లడించారు. అధికారుల మధ్య సమన్వయం లోపం వల్లే దుర్గ గుడిలో కరెంట్ సరఫరా నిలిచి పోయిందన్నారు. దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు స్పష్టం చేశారు.

- మిగతా 2లో..



## గ్రూప్ 2 అభ్యర్థులకు హైకోర్టు ఊరట

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని గ్రూప్ -2 అభ్యర్థులకు హైకోర్టు తీర్పు ఊరటనిచ్చింది. గ్రూప్ -2 రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు మంగళవారం రోజు తీర్పు ఇచ్చింది. 2023 గ్రూప్ -2కు సంబంధించి రిజర్వేషన్ పాయింట్లను సవాల్ చేస్తూ కొంతమంది అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-2 నోటిఫికేషన్ రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. అలాగే సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు రిజర్వేషన్ రోస్టర్ పాటించాలని..

- మిగతా 2లో..

# వైద్య సిబ్బంది, ప్రజల తీరు మారాలి

- ఆరోగ్య భద్రత నవ సంవత్సరంలో సంకల్పం కావాలి
- వైద్య సిబ్బంది, రాష్ట్ర ప్రజలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: సమగ్ర ప్రజారోగ్య భద్రత సాధనకు వైద్యులు, ఇతర సిబ్బంది తీరు మారాలని, దీంతో పాటు ప్రజల ఆచార వ్యవహారాలు, జీవనశైలిలో సమగ్ర మార్పు రావాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ దిశగా అందరూ నూతన సంవత్సరం సందర్భంగా సంకల్పం తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు మంత్రి నూతన శుభాకాంక్షలు తెలిపారు.

- మిగతా 2లో..



## పెమ్మసాని గుంటూరును నాశనం చేశారు

వైసిపి సీనియర్ నేత అంబటి రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు: కేంద్రమంత్రి పెమ్మసాని గుంటూరు సిటీని సర్వనాశనం చేశారని వైసిపి సీనియర్ నేత అంబటి రాంబాబు విమర్శించారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అనుమతి లేకుండానే శంకర్ విలాస్ ఫ్లైఓవర్ కూల్చివేశారు. అద్భుతమైన కోర్ సెంటర్‌ను సేదు బంధు కింద తొక్కేశారు. కోర్టు ఆదేశాలను సైతం ఏమాత్రం లెక్క చేయకుండా భూసేకరణ చేశారు.

- మిగతా 2లో..

# జగన్ ఒక ఫెయిల్యూర్ పొలిటీషియన్

- విలాసం కోసం రుషికొండపై ప్యాలెస్
- రూ.400 కోట్ల ప్రజల సొమ్ము దుబరా
- మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



ప్రజాభూమి ప్రతినిధి,ఒంగోలు : జగన్ అంటేనే ఒక ఫెయిల్యూర్ పొలిటీషియన్ అంటూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన ఓ దగాకోరు అంటూ వ్యాఖ్యలు చేశారు. దోచుకోవటం, దౌర్జన్యాలు చేయడం, ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు చేయడమే అతని విధానమన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ..

- మిగతా 2లో..

## సంపాదకీయం

# రైతులకు కలిసి రాని కాలం



పంట పండించే రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. విత్తనాలు మొదలుకుని, యూరియా, ఇతర క్రిమి సంహారక మందులు ఇలా అనేక చోట్ల దగాపడుతూనే ఉన్నాడు. కాలం కలిసి వస్తే గిట్టుబాటు ధరల సమస్. కాలం కసలి రాకపోతే పంటలు ఎండిపోవడంతో వచ్చే కష్టాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతల విషయంలో ఎందుకనో స్పష్టమైన విధానంలో ముందుకు రావడం లేదు. రైతుభరోసా పేరుతో బురిడీ కొట్టించడం తప్ప సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయడం లేదు. యూరియా కష్టాలు తీరడం లేదు. పంటలను సకాలంలో కొనడం లేదు. కొన్నా గిట్టుబాటు ధరలు చెట్టించడం లేదు. ఈ సమస్యలు ఎవరు అధికారంలోకి వచ్చినా తీరడం లేదు. 2025 సంవత్సరంలో రైతులకు పెద్దగా లాభం దక్కలేదు. కష్టపడ్డా గిట్టుబాటు ధరలు దక్కలేదు. అన్ని పంటలకు ఇదే సమస్య ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్యల కారరణంగా రైతులు ఏటా చిత్తవుతున్నారు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతులను, నిపుణులను కూర్చోబెట్టి చర్చించడం లేదు. ఈయేడు పత్తి, మిర్చి, వరి పంటలను అధిక వర్షాలు దెబ్బతీసాయి. వచ్చిన పంటలను అమ్ముకుందామంటే గిట్టుబాటు ధరలు రావడం లేదు. రకరరకాల కారణాలతో గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. పత్తిరైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. అధిక వర్షాలతో పంట దిగుబడి తగ్గిందంటే ధరల్లో కోత విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదట్లో సీసీఐకి పత్తిని విక్రయించిన చాలామంది రైతులకు మద్దతు ధర లభించలేదు. తేమ పేరిట ధర తగ్గించడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. కొద్దిమంది నిల్వచేసుకుని ఇప్పుడు అమ్ముకుందామంటే సీసీఐ కోత విధించడంతో పాటు పత్తి బీబీ స్పెషల్ నుంచి మెక్‌మోడ్ కుమారిందని నెల వ్యవధిలో రూ.100కు పైగా కోత విధించారు. అయినా మద్దతు ధరకు రూ.100 నుంచి రూ.200 వరకు తగ్గించి కొనుగోళ్లు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వానలతో ఇబ్బందులు పడి పంటను సరైన ధర వచ్చే వరకు చూసి విక్రయిద్దామంటే ఇప్పుడు నాణ్యత పేరుతో కోతలు విధిస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట్టకుండా పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏటా పత్తి రైతుకు సీజన్ ఆరంభం నుంచి తిప్పలు తప్పడం లేదు. ప్రతికూల పరిస్థితుల్లో చేతికి వచ్చిన కొద్దిపాటి పత్తిని అమ్ముకునేందుకు కష్టాలు పడాల్సివస్తోంది. మొదట్లో తేమ పేరుతో మద్దతు ధర దక్కలేదు, ఇప్పడేమో నాణ్యత లేదంటూ సీసీఐ ధరల్లో కోత విధించడంతో రైతులు నష్టపోతున్నారు. నెల రోజుల వ్యవధిలో రూ.100కు పైగా కోత పెట్టడంపై పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ రూ.8,010 మద్దతు ధర ఇస్తుండగా, గరిష్టంగా రూ.7,800 తో మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉభయ రాష్ట్రాల్లో వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేపట్టారు. జిల్లా కేంద్రంలో 1 చొప్పన కొనుగోలు కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేసింది. పత్తిలో తేమ సంగతి పక్కన పెడితే పత్తిలో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని తొలుత రూ.50 కోత పెట్టి రూ.8,060 ధరతో కొనుగోళ్లు చేపట్టారు. మళ్లీ మరోమారు రూ.50 కోతపెట్టింది. ప్రస్తుతం పత్తిలో 8 శాతం తేమ ఉంటే రూ.8,010 మద్దతు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నా, గరిష్టంగా రూ.7,800 ధర మాత్రమే పెడుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు. సీసీఐ నిబంధనలతో విసుగు చెందిన రైతులు నగదు ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు రూ.7 వేలకే విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు తక్కువ ధరలను చూపి పత్తి కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. సీసీఐ నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారడంతో దిక్కుతోచని స్థితుల్లో గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు కపాస్ యాప్‌లో బుక్ చేసుకుని రైతుల పేరిట భూమి కాగితాలు, ఆధార్ చూపించి లాభాలు పొందుతున్నారు. వ్యాపారులకు కొనుగోలు సెంటర్ల వద్ద కొంతమంది ఆఫీసర్లు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. సీసీఐ తీరుతో రైతులు నష్టపోతుండగా, రైతుల నుంచి కొనుగోలు చేసి వ్యాపారం చేసే దళారులు బాగుపడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రాలో 2025 సంవత్సరం మొత్తంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా రాలేదు. మిర్చి ధర సగానికి పడిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన వ్యత్యాస ధర పథకం ఏమైందో తెలియదు. పొగాకు లెటర్ ఇచ్చిన కంపెనీలు పొగాకు కొనకుండా ఎగనామం పెట్టారు. ప్రభుత్వం 6 వేలకు, 9 వేలకు కొనిపిస్తానని కేంద్రాలు తెరిచింది. ప్రభుత్వం ప్రకటించిన ధర 10 శాతం మందికి కూడా రాలేదు. అత్యధిక భాగం 3 వేలకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఇంకా రైతుల దగ్గర పొగాకు ఉండిపోయింది. ఉల్లి రైతుకు కిలోకు రూపాయి కూడా రాని సందర్భాలు ఉన్నాయి, పారబోసిన సందర్భాలు ఉన్నాయి, పశువులను మేపిన సందర్భాలు ఉన్నాయి. హెక్టారుకు 50 వేలు ఎవరికి ఇచ్చారో, ఎందరికి ఇచ్చారో తెలియదు. మామిడి రైతులకు కిలో 12 రూపాయలకు కొనాలని, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ముదరా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముదరా 190 కోట్లు తీసుకున్న ఫ్యాక్టరీలు కుమ్మక్కై కిలో రూ.3 నుండి రూ.6 మధ్యనే కోనుగోలు చేశాయి. రైతులు రోడ్లపై పారబోయడం, చెట్లను నరికి వేయడం చూశాం. కోకో రైతులకు 11.84 కోట్ల రూపాయలు ఇచ్చారు. సగం మంది రైతులకే అందాయి. ముందుగా అమ్ముకున్న రైతులు ఉసూరుమన్నారు. పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెట్టినా ప్రైవేట్ వ్యాపారుల పెత్తనమే సాగింది. క్వింటాలు రూ.7710 మద్దతు ధర కాగా, రైతులు రూ.5000 నుండి రూ.6000 మధ్యనే అమ్ముకుంటున్నారు. టమోటా రైతులు పశువులు మేపుకున్న పరిస్థితి చూశాం. పప్పసెనగ, మొక్కజొన్న అయినకాడికి అమ్ముకోవడం తప్ప ప్రభుత్వం ఆదుకున్నది లేదు. అరటికాయలు మార్కెట్‌కు తెచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని తోటలలో వదిలివేయడం, పశువులను మేపడం చూశాం. రైతులు కోల్పోయింది వేల కోట్లు, ప్రభుత్వం చెల్లించింది 201 కోట్లుగా తేలింది. మొత్తంగా పంట ఏదైనా కష్టం తప్పడం లేదు..నష్టం తప్పడం లేదు. పాలకులు మాత్రం మాటలతో సరిపెడుతున్నారు.

# వైద్య సిబ్బంది, ప్రజల తీరు మారాలి

**ప్రజల బాధ్యత**

ప్రజారోగ్య పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఈ లక్ష్య సాధనకు ప్రజల పూర్తి భాగస్వామ్యం కీలకమని మంగళవారంనాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, నివాస ప్రాంతాల్లో పారిశుధ్యం, ఆరోగ్యకరమైన జీవన విధానం పట్ల ప్రజలు శ్రద్ధ వహించాలని మంత్రి కోరారు. వేగంగా విస్తరిస్తున్న మధుమేహం(బ్లడ్ షుగర్), రక్తపోటు(బ్లడ్ ప్రెషర్), క్యాన్సర్ వంటి అసంక్రమణ(నాన్ కమ్యునకబుల్ డిసీజెస్) వ్యాధులకు అరికట్టడానికి ప్రజల జీవన విధానంలో సమగ్ర మార్పుల అవసరాన్ని మంత్రి నొక్కివక్కాణించారు. ఆరోగ్యకరమైన ఆహారం, నిత్య వ్యాయామం, యోగా మరియు ధ్యానం ప్రక్రియల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణపై ప్రజలు దృష్టి పెట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. డయేరియా, విషజ్వరాలు వంటి సంక్రమణ వ్యాధులు(కమ్యునకబుల్ డిసీజెస్) నివారణకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం ఎంతో ప్రధానమని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ విషయాల్లో ప్రజలు ప్రజల నిర్లక్ష్యం, అజాగ్రత్త వలన ప్రభుత్వ ప్రయత్నాలు పూర్తి స్థాయిలో ఆశించిన మేర ఫలితాలు ఇవ్వడం లేదని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

**వైద్యులు, సిబ్బంది పాత్ర :** ప్రభుత్వాసుపత్రుల్లోని వైద్యులు, ఇతర సిబ్బంది విధుల నిర్వహణలో వెల్లడవుతున్న కొన్ని లోపాల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, ఆశించిన ఫలితాలు రావాలంటే వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది దృక్పథాల్లో మార్పులు రావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గత 19 నెలలుగా కూటమి ప్రభుత్వం ప్రయత్నాలతో కొంత మార్పు స్పష్టంగా వచ్చిందని, ఈ మార్పును మరింత విస్తృతంగా, లోతుగా సాధించాలని మంత్రి అభిప్రాయపడ్డారు. వైద్యులు, ఇతర సిబ్బంది రోగుల పట్ల సానుభూతి, సంవేదనతో వ్యవహరించాలని, వ్యాధులబారిన పడిన రోగుల ముఖాల్లో చిరునవ్వే వారి లక్ష్యం కావాలని, రోగులకు సేవచేయడం తమకు లభించిన ఒక మహత్తర అవకాశంగా భావించాలని మంత్రి సూచించారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా అందరూ సమిష్టి కృషి చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలు



రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేశామన్నారు. తొలిమూడు రోజులు ఈ-డిప్ ద్వార టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే దర్శనం ఉంటుందని తెలిపారు. టోకెన్ లేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకోవచ్చని చెప్పారు. టీటీడీ ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వార ఇచ్చే సూచనలను పాటిస్తూ దర్శన ప్రణాళికలను రూపొందించుకుంటే ఎలాంటి ఇబ్బందిలేకుండా స్వామివారిని దర్శించుకోవచ్చని చెప్పారు. దాదాపు 3500 మంది పోలీసు, విజిలెన్స్ సిబ్బంది పగడ్బందీ ప్రణాళికలతో భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. తొలిమూడు రోజుల పాటు టోకెన్ కలిగిన భక్తులు నిర్దేశిత టైమ్ స్లాట్ ప్రకారం దర్శన క్యూలైన్లకు వచ్చి స్వామివారిని దర్శించుకోవాలని తెలియజేశారు.

**వైభవంగా స్వర్ణరథోత్సవం**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తిరుమలలో స్వర్ణరథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9 నుండి 10.30 గంటల నడుమ శ్రీవారి రథరంగ డోలోత్సవాన్ని పురమాడ వీధుల్లో నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ పర్వదినాన తిరుమల శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు.

**శ్రీవారి ఆలయంలో శోభాయమానంగా పుష్పాలంకరణ :** శ్రీవారి ఆలయంలో ఏర్పాటుచేసిన పుష్పాలంకరణలు ఆకట్టుకున్నాయి. మహాద్వారం నుంచి ధ్వజస్తంభం వరకు, వైకుంఠ ద్వారంలో సంప్రదాయం ఉట్టిపడేలా పలురకాల పండ్లు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలు, పత్రాలతో శోభాయమానంగా అలంకరణలు చేపట్టారు. వైకుంఠ ప్రదక్షిణ చేసే భక్తులకు గొప్ప అనుభూతి పొందేలా ముస్తాబు చేశారు. పది రోజుల పాటు 50 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల ఫలాలు, నాలుగు టన్నుల కట్ ఫ్లవర్స్ అలంకరణలకు వినియోగించనున్నారు.

శ్రీవారి ఆలయం వద్ద శ్రీరంగనాథ స్వామి ఆలయ సెట్టింగు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో దాత సహకారంతో దీన్ని ఏర్పాటుచేశారు. వైకుంఠద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం 4.30 నుండి 5.30 గంటల నడుమ శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ల చక్రస్నానమహోత్సవం వైభవంగా జరుగనుంది. ఈ సందర్భంగా శ్రీస్వామి పుష్కరిణి తీర్థంలో చక్రస్నాన సుముహూర్తాన ఎవరైతే స్నానమాచరిస్తారో అటువంటి వారికి తిరుమల శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల పుణ్యతీర్థ స్నానఫలం దక్కుతుందన్నది ప్రాశస్త్యం. కాగా వైకుంఠద్వాదశినాడు కూడా తిరుమల శ్రీవారి ఆలయంలో ఆర్జితసేవలను టిటిడి రద్దు చేసింది.

# కోనసీమ కొబ్బరి రైతు కన్నీరు కదిలించింది



కోనసీమ కొబ్బరి రైతుల సమస్య తెలియజేసిన వెంటనే మనసుతో విని తక్షణం స్పందించి నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కోనసీమ రైతాంగం తరఫున ధన్యవాదాలు తెలిపారు. సుబ్రహ్మణ్య షష్టి రోజు సమస్య తెలుసుకుని.. ముక్కోటి ఏకాదశి నాటికి పరిష్కరించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ కార్యక్రమంలో వర్చ్యువల్ గా పాల్గొన్నారు. రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ శంకరగుప్తం నుంచి పాల్గొన్నారు. రూ. 20.62 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ 8.50 కిలోమీటర్ నుంచి 16.50 కిలోమీటర్ వరకు ద్వారా పూడిక తీత పనులు, డ్రెయిన్ మొదలైన ప్రాంతం నుంచి 14.50 కిలోమీటర్ వరకు ఇరువైపులా గట్లు పటిష్టపరచడం తదితర పనులు చేపట్టనున్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిశీలన చేసేందుకు రాజోలు నియోజకవర్గం కేశవదాసుపాలెం వచ్చినప్పుడు తలలు వాల్చిన కొబ్బరి తోటలు చూస్తే బాధ కలిగింది. రెండు దశాబ్దాల రైతుల ఆవేదన స్వయంగా విన్నాను. సుమారు లక్షన్నర చెట్లు మోడుబారిపోయిన విషయం తెలుసుకుని కలత చెందాను. కొబ్బరి తోటలు లేని కోనసీమను ఊహించలేం. అక్కడ పరిస్థితి చూసి తిరిగి వచ్చిన వెంటనే సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లా. 45 రోజుల్లో సమస్య పరిష్కారానికి ఒక యాక్షన్ ప్లాన్ అవసరం అని వివరించా. ఆయన సకాలంలో స్పందించి ఈ రోజున 35 రోజుల్లోపే రూ. 20.77 కోట్లు కేటాయించి ముక్కోటి ఏకాదశి పర్వదినాన పనులు ప్రారంభించే అవకాశం కల్పించారు. డ్రెయిన్ ఆధునికీకరణ చేయడంతో పాటు డ్రెయిన్ ఆక్రమణలు ఉన్న విషయం మా దృష్టికి వచ్చింది. శంకరగుప్తం డ్రెయిన్ లో 250 ఎకరాలు అన్యాక్రాంతం అయినట్టు తెలిసింది. ఈ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి. నవంబర్ 26న కేశవదాసుపాలెంలో పర్యటించినప్పుడు తక్షణ ఉపశమన చర్యల ఆవశ్యకతను గుర్తించాం. ఫైలు ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల ముందు ఉంచాం. ఆర్థిక పరిస్థితి చూస్తే ఈ ఏడాది బడ్జెట్ కేటాయించేందుకు నిధుల సమస్య ఉంది. అలాంటి పరిస్థితుల్లో కూడా కోనసీమ కొబ్బరి రైతుల సమస్యను ప్రాధాన్యతాంశంగా స్వీకరించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నిధులు మంజూరు చేయించుకోగలిగాం. కోనసీమ కొబ్బరి రైతుల సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

పది మందికి అన్నం పెట్టే రైతుకు కష్టం వస్తే చాలా బాధ కలుగుతుంది. గతంలో ఒక ముక్కోటి ఏకాదశి రోజున నాదెండ్ల మనోహర్ కౌలు రైతుల ఆత్మహత్యల అంశాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు. ఆ రోజున కౌలు రైతుల కుటుంబాలకు ఎంత మేరకు సహాయం చేయగలం, వారి బతుకులకు భరోసా ఇవ్వాలని ఆలోచన నుంచే కౌలు రైతు భరోసా యాత్ర అనే గొప్ప కార్యక్రమం మొదలయ్యింది. అదే రోజు ఓ సినిమా ఒప్పుకొని, అప్పుడు వచ్చిన అడ్వాన్స్ డబ్బు రూ. 5 కోట్లను కౌలు రైతుల కోసం ఇచ్చేసి కౌలు రైతు భరోసా యాత్ర ప్రారంభించాం. మరికొందరు దాతల సహకారంతో ఆనాడు రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది కౌలు రైతులను ఆదుకోగలిగాం. కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో చేస్తుంది. త్వరలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయబోతున్నాం. ఆ దిశలోనే ఇప్పుడు శంకరగుప్తం డ్రెయిన్ కి రూ. 20.77 కోట్లతో ఊపిరిపోయబోతున్నాం. శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణతో వందలాది మంది కొబ్బరి రైతులకు ఉపసమనం కలుగుతుంది. ఇప్పటి వరకు జరిగిన నష్టాన్ని పూడ్చలేకపోయినా.. భవిష్యత్తు నష్టాన్ని నివారించేందుకు ఆధునికీకరణ పనులు ఉపయోగపడతాయి. ఈ కార్యక్రమానికి సహకరించిన జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో డ్రెయిన్లు, పంట కాలువల ఆధునీకరణకు సుమారు రూ. 4 వేల కోట్లు అవసరం అని గత పర్యటనలో అధికారులు చెప్పారు. కోనసీమ ప్రాంతంలో డ్రెయిన్లపై నీటిపారుదలశాఖ నిపుణులు బి.సి. రోశయ్య రిపోర్టుపై అధ్యయనం చేస్తున్నాం. నివేదిక వచ్చిన వెంటనే మంత్రివర్గంలో చర్చించి డ్రెయిన్ల ఆధునీకరణ అంశాన్ని ముందుకు తీసుకువెళ్తాం. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, ముఖ్యంగా కోనసీమ కొబ్బరి రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది. కోనసీమలో కోకోనట్ బోర్డు ఏర్పాటు అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి బకాయిలపై శ్వేతపత్రం విడుదల

**టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి డిమాండ్**

**గోదావరిఖని,** సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలపై ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థకు ఇప్పటివరకు ట్రాన్స్‌కో, జెన్‌కోల నుంచి బొగ్గు అమ్మకాల ద్వారా బకాయిలు రూ. 47 వేల కోట్లకు చేరుకున్నాయని వీటిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే 24 వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోవడంతో సింగరేణి సంస్థ కార్మికులకు జీతాలు చెల్లించడానికి ఓవర్ డ్రాఫ్ట్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనికి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడంతో పాటు కార్మికుల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని..ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తీవ్రమైన రాజకీయ జోక్యంతో తమ ఇష్టం వచ్చిన రీతిలో సింగరేణి సొమ్మును వాడుకుంటూ దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోతున్న.. ఆ విషయంలో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టీయూసీలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. సింగరేణి నిధుల దుర్వినియోగంపై సంస్థకు రావాల్సిన బకాయిలపై సింగరేణి సంస్థ ద్వారా పూర్తి వివరాలతో కూడిన శ్వేత పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు గడిచిన రెండు సంవత్సరాల కాలంలో కార్మికులకు సంబంధించిన ఎలాంటి సమస్యలు పరిష్కారం చేయలేదని సింగరేణి సంస్థ నిర్వీర్యం అవుతున్న పట్టించుకోవడంలేదన్నారు. ఇవి చాలదన్నట్లు టీబీజీకేఎస్ పై నోరు పారేసుకుంటూ విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో టీబీజీకేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, నాయకులు నూనె కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పుతిన్ 'అధికారిక నివాసం'పై ఉక్రెయిన్ దాడి

సవరించబడుతుందని అన్నారు. అయితే పుతిన్ అధ్యక్ష నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడిని వ్యాఖ్యలను అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. సుమారు నాలుగు సంవత్సరాల సుదీర్ఘ యుద్ధానికి ముగింపు పలకడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో తాను చేసిన భాగస్వామ్య ప్రయత్నాలను రష్యా వాదన అణిచివేసిందని ఆరోపించారు. పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ దాడిపై ట్రంప్ ఆగ్రహంగా ఉన్నారని, ఇటువంటి నిర్లక్ష్యపు చర్యను తాను ఊహించలేనని ట్రంప్ పేర్కొన్నట్లు రష్యా విదేశాంగ విధాన సలహాదారు యూరి ఉషకోవ్ తెలిపారు. పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడి చేసిందనే వార్తలపై ప్రధాని మోడీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించడానికి దౌత్యపరమైన ప్రయత్నాలపై దృష్టి పెట్టాలని రెండు దేశాలను కోరారు.

## గ్రూప్ 2 అభ్యర్థులకు హైకోర్టు ఊరట

2023 గ్రూప్ 2 నోటిఫికేషన్ రద్దు చేసి.. కొత్త నోటిఫికేషన్ ఇచ్చేలా న్యాయస్థానం అధికారులను ఆదేశించాలంటూ హైకోర్టులో పిటిషన్లు వేశారు. వీటిపై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు.. అన్ని పిటిషన్లు కొట్టివేస్తూ నిర్ణయం తీసుకుంది.

## జగన్ ఒక ఫెయిల్యూర్ పొలిటీషియన్

తన విలాసవంతమైన నివాసం కోసం రిషికొండలో రూ.400 కోట్ల ప్రజల సొమ్ముతో విలాసవంతమైన భవనాన్ని కట్టుకున్నారని మండిపడ్డారు. దీనికి జగన్ సమాధానం చెప్పాలన్నారు.

ప్రజాధనం దుర్వినియోగం చేసిన అహంభావి అన్నారు. రుషికొండ భవనానికి, యోగాకి లింకు పెడుతున్నాడు అంటే ఇలాంటి వ్యక్తులు ఉండటం దురదృష్టకరమన్నారు. యోగా అనేది మన సనాతనమైన ఆస్తి అని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చొరవతో 2014 నుంచి ప్రతి సంవత్సరం దేశంలో ఒక్కో ప్రాంతంలో నిర్వహిస్తున్నారని అన్నారు. వైజాగ్‌లో నిర్వహించిన యోగా డే ఖర్చు రూ.18 కోట్లు అని.. దానిని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. యోగా వల్ల ప్రజల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఏపీ ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తే, అవగాహన లేని జగన్ దానిని రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ గురించి ఏం మాట్లాడాలో అర్థం కావట్లేదన్నారు. అతనికి ప్రజలే తగిన తీర్పునిచ్చారని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను మరలా రివైజ్ చేస్తున్నామని.... లాభాలలో నడుస్తోందని అన్నారు. అభివృద్ధి చేస్తున్నా ప్రజలను తప్పుదోవ పట్టించే దుర్మార్గమైన మనస్తత్వం కలిగిన వ్యక్తిగా జగన్ ఉన్నారంటూ విరుచుకుపడ్డారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధి చెందటం జగన్మోహన్ రెడ్డికి ఇష్టం లేదన్నారు. జగన్ ఇలాంటి కార్యక్రమాలు చేస్తే వైఎస్ఆర్ పార్టీ సమాధిగా మారి పోతుందంటూ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## పెమ్మసాని గుంటూరును నాశనం చేశారు

ఫ్లైఓవర్ కూల్చివేసిన తర్వాత అనుమతులడిగారని అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ కూల్చివేతతో రాకపోకలకు ప్రజలు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. గుంటూరు సిటికీ జరుగుతున్న అన్యాయాలపై తాను మాటాడితే.. మహిళల చేత తనను తిట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పెమ్మసాని చాలా అహంకారంతో వ్యవహరిస్తున్నారని ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు తానే బాధ్యత వహించాలని అంబటి రాంబాబు పేర్కొన్నారు.



# స్పీడ్ ఆఫ్ డూయింగ్ తో చేయూత..

- పెట్టుబడిదారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు
- అవగాహన ఒప్పందాల మేరకు క్షేత్రస్థాయిలో చొరవ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రభుత్వ దార్శనికతతో పాటు ముఖ్యమంత్రి ఆకాంక్షలు అయిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాలకు అనుగుణంగా జిల్లాలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి చొరవ చూపుతున్నామని.. పెట్టుబడిదారులకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. ఇటీవల విశాఖపట్నం పార్టనర్‌షిప్ సమ్మిట్–2025 సందర్భంగా అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) కుదుర్చుకున్న పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించారు. ఈ ఒప్పందాలకు కార్యరూపమిచ్చి ప్రగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహాయ సహకారాల పై చర్చించి పటిష్ట ప్రణాళిక ప్రకారం కార్యాచరణకు ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూ సంబంధిత అంశాలపైనా సమావేశంలో చర్చించారు. విజయవాడ, నందిగామ, తిరువూరు డివిజన్ల పరిధిలో ల్యాండ్ బ్యాంకు వివరాలతో సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని ఆర్‌డీవోలకు సూచించారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. నిరంతర సమీక్షల ద్వారా లోటుపాట్లను సవరించుకుంటూ ముందుకెళ్లాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. ప్రత్యేక సమావేశాల వల్ల పరిశ్రమల స్థాపనకు భూమి సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు.. అధికారులు-పరిశ్రమల మధ్య సమన్వయం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. పారిశ్రామికంగా ఉపాధి అవకాశాలను విస్తృతం చేయడం, జిల్లా స్థూల ఉత్పత్తి వృద్ధి తదితర లక్ష్యాలకు అనుగుణంగా పారిశ్రామిక రంగ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాంకో సిమెంట్స్, అమరావతి బోటింగ్ క్లబ్, నవతరం సినీ స్టూడియోస్ తదితర సంస్థలకు చెందిన పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అలాగే ఈ సమావేశంలో ఏపీఐఐసీ, జిల్లా పరిశ్రమల కేంద్రం, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతి నావ పయనాన్ని పరుగులు పెట్టిద్దాం..

- విశ్లేషించుకుంటూ వినూత్నంగా ముందడుగు వేద్దాం..
- ప్రతి కీలక ప్రగతి సూచికనూ ఏ+ గ్రేడ్‌కు తీసుకెళ్లాలి
- స్వర్ణాంధ్ర దార్శనిక ప్రణాళికల స్ఫూర్తిని మరవొద్దు
- జీడీడీపీ, తలసరి ఆదాయ వృద్ధి లక్ష్యాలపై దృష్టిసారిద్దాం
- అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ఏడాది కాలంలో సమష్టి కృషితో ఎన్నో విజయాలను సొంతం చేసుకున్నామని.. ఈ ప్రగతి పథం స్ఫూర్తిగా ఇకపైనా సరైన విశ్లేష ణతో వినూత్నంగా జిల్లా సమగ్రాభివృద్ధికి ముందడుగు వేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మంది రంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి కీలక ప్రగతి సూచికల(కేపీఐ)తో పాటు జిల్లా అభివృద్ధికి, ప్రజల క్షేమం, సంక్షేమానికి ఏడాది కాలంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు, సాధించిన విజయాలు, వాటి స్ఫూర్తితో కొత్త ఏడాది కార్యాచరణపై సమీక్షించారు. 12 నెలల కాలంలో మైలురాళ్లను గుర్తుకు తెస్తూ వచ్చే ఏడాదిలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ముందుకెళ్లాల్సిన ఆవశ్యకతను ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యాతలకు అనుగుణంగా, స్వర్ణాంధ్ర లక్ష్యాలను చేరుకునే క్రమంలో సంక్షేమ పథకాల సమర్థ అమలుతో పాటు అన్ని రంగాల్లోనూ అభివృద్ధిని కాంక్షిస్తూ చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించామని.. కేపీఐలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. యోగాంధ్ర సందర్భంగా ప్రపంచ రికార్డుల నమోదు, స్వచ్ఛ సర్వేక్షణ్ జాతీయస్థాయి పురస్కారాలు, ఆకాంక్షిత బ్లాకు అభివృద్ధి సూచికల్లో నీతి ఆయోగ్ బంగారు పతకాలు.. ఇలా చెప్పుకుంటూ వెళ్తే ఎన్నో గుర్తింపులు సాధించామన్నారు. భారీ కార్యక్రమాలతో పాటు దసరా ఉత్సవాలు, విజయవాడ్ ఉత్సవ్‌ను ఘనంగా నిర్వహించి టీమ్ ఎన్‌టీఆర్ గౌరవ సీఎంగారి ప్రశంసలు సైతం అందుకుందన్నారు. వీటిని స్ఫూర్తిగా తీసుకొని కొత్త ఏడాదిలోనూ జీడీడీపీ, జీవీఏ, తలసరి ఆదాయం వంటి ఆర్థిక సూచికల్లోనూ లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేద్దామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**ప్రతి సూచికలోనూ ఏ+ మన లక్ష్యం:**

ప్రతి కీలక ప్రగతి సూచికలో (కేపీఐ)లో ఏ+ గ్రేడ్ మన లక్ష్యమని.. సాధించిన స్కోరు ప్రకారం నవంబర్ వరకు చూస్తే ఎ.కొండూరు మండలం 129 సూచికల్లో 92 స్కోరుతో, నందిగామ 136 సూచికల్లో 90 స్కోరుతో, తిరువూరు 124 సూచికల్లో ఏ ప్లస్ గ్రేడ్ సాధించాయని తెలిపారు. ప్రతి మండలం, ప్రతి సూచికలోనూ ఏ ప్లస్ గ్రేడ్‌ను చేరుకునేందుకు మరింత కృషిచేయాలని సూచించారు. ఈ సూచికలపై ప్రతి శాఖ ప్రత్యేకంగా దృష్టిసారించి సమీక్షించుకుంటూ ప్రగతి దిశగా పయనించాలన్నారు. వ్యవసాయ రుణాలు, ప్రకృతి సాగు విస్తీర్ణం, పంటల బీమా, ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం వంటి అంశాలపై దృష్టిసారించాలన్నారు. పశువుల పెరుగు, పాడి అభివృద్ధి, ఎంఎస్ఎంఈల రిజిస్ట్రేషన్, వసతి గృహాల్లో విద్యార్థుల నమోదు, రహదారుల నిర్మాణం, పునరుద్ధరణ, స్వచ్ఛత పథకాలు, కార్యక్రమాల అమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఆరోగ్య కార్యక్రమాల అమలు తదితరాలకు సంబంధించిన సూచికలపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన తదితర రంగాలలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో సీపీఓ వై.శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రైతుకు పంట నష్టపరిహారం చెక్కును అందజేసిన ఫారెస్ట్ అధికారులు

పెద్ద దోర్నాల ప్రజాభూమి

పెద్ద దోర్నాల మండలం, బోడే నాయక్ తండాకు చెందిన డుమావత్ బాలాజీ నాయక్ పత్తి పంటను అడవి పందులు తీవ్రంగా నాశనం చేశాయి. పత్తి పంట నష్టపరిహారము దోర్నాల అటవీ శాఖ అధికారులు మంజూరు చేశారు.ఈచెక్కు.పంట నష్టపోయిన రైతు డుమావత్ బాలాజీ నాయక్ కు 30 వేల రూపాయల చెక్కును దోర్నాల సెక్షన్ అధికారి యు.ప్రభు కుమార్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జి.గంగాధర్ రావులు సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలోఅటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.



# రంగనాయక స్వామి ఆలయంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

## రంగనాథుని దర్శించుకున్న ప్రముఖులు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, రూరల్ డిసిపి లక్ష్మీనారాయణ, సిఐ పి వెంకటేశ్వర్లు తదితరులు

జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి




ముక్కోటి పర్వదిన సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని చారిత్రక ప్రాశస్త్యం గల శ్రీ రంగనాయక స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథుని పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని రంగనాయక స్వామి వారి ఆలయంలో స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. పూలు మరియు విద్యుత్ దీపాలంకరణలతో రంగనాయక స్వామి వారి ఆలయ ప్రాంగణాన్ని స్వామివారు ఉత్తర ముఖంగా ఆశీనులైనట్టొ యిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీ భూ గోదా సమేత దై కొలువైన శ్రీ రంగనాథుని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, రూరల్ డిసిపి లక్ష్మీనారాయణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్సై జి రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు , యువ నేత శ్రీరామ్ చినబాబు, పలువురు ప్రముఖులు నేతలు పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ రంగనాయకుని దర్శించుకుని దర్శించుకున్నారు.

# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

- ఎస్ఐ వెంకట రమణయ్య

పెద్ద దోర్నాల ప్రజాభూమి




నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ముఖ్యంగా డిసెంబర్ 31 రాత్రి యువత ప్రజల శాంతి భద్రతలుకు విఘాతం కలిగించే విధంగా రోడ్లపై విన్యాసాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకట రమణయ్య తీవ్రస్థాయిలో హెచ్చరించారు.మండలంలోని ప్రజలందరికీ ఎస్ఐ వెంకటరమణయ్య ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు గట్టి పోలీస్ నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వీధుల్లో ఆకతాయి యువకులు డిజె సౌండ్స్, రికార్డింగ్ డాన్స్,అశ్లీల నృత్యాలు,బహిరంగ ప్రదేశాలలో కేకులు కట్ చేయడానికి పాల్పడరాదని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదుకు పోలీసులు వెనకాడారని ఎస్సై వెంకట రమణయ్య తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.డిసెంబర్ 31 రాత్రి బహిరంగ ప్రదేశాల్లోమద్యం సేవిస్తూ ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు విప్పి రోడ్లపై రేసులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.మన సంస్కృతి సాంప్రదాయాలుకు అనుగుణంగా వ్యవహరించాలని హితవు పలికారు.గాంజా, మత్తుపదార్థాల అమ్మకం, సరఫరా,బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.బార్లు,వైన్ షాపులు కేటాయించిన టైం ప్రకారం మాత్రమే తెరిచి ఉంచాలని ప్రతి షాపుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేటట్లు చూడాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలకైనా పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు.సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ళు ఏదేదో ఎత్తులు వేస్తూ తమ బ్యాంకు ఖాతాలోని నగదును ఖాళీ చేస్తున్నారని హెచ్చరించారు.ముఖ్యంగా జనవరి1వ తేదీన సైబర్ నేరగాళ్లు శుభాకాంక్షల పేరుతో కొత్త మోసానికి తెరలేపుతున్నారని తెలిపారు.న్యూఇయర్ విషెష్,డిస్కౌంట్ల పేరిట పంపే లింకులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.వాట్సాప్/టెలిగ్రాం ద్వారా సైబర్ నేరగాళ్ళు పంపే ఫైల్ ను ఎట్టిపరిస్థితుల్లోనూ ఓపెన్ చేయకూడదని అలాచేస్తే మోసానికి గురై డబ్బులు పోగొట్టుకుంటారని తెలిపారు.వివరించారుఆ రోజున ఎవరు విషెష్ తెలిపింది చూసి స్పందించాలన్నారు. భద్రతల విషయంలో ప్రజలందరూ పోలీసులుకు సహకరించాలని ఎస్సై వెంకటరమణయ్య కోరారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

## 1 ఫుల్ బాటిల్,19 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

పెద్ద దోర్నాల ప్రజాభూమి



ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమముగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దోర్నాల ఎస్ఐ నిర్వహిస్తున్నవెంకట రమణయ్య తన సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట రమణయ్య మాట్లాడుతూ దోర్నాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని,వ్యక్తి నుండి ఒక ఫుల్ బాటిల్,29 క్వాటర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రాణదానం స్కీములో లబ్ధిదా రునకు ఉరట

ప్రజాభూమి, కడప సిటీ:



మంగళవారం గంగవరం గ్రా మానికి ఇషాంత్ కు హార్మోన్ల లోపంతో ఎదుగుదల మందగిం చగా స్విమ్స్ హాస్పటలలో వై ద్య పరీక్షలు నిర్వహించిన డాక్ట ర్లు హార్మోన్లు ఇంజక్షన్లు చేయా లి అని డాక్టర్లు చెప్పారు. అత ని పేరు రేషన్ కార్డు నందు న మొదు కానీ కారణంగా ఆరో గ్యశ్రీ పట్టించదు అని అతనితండ్రి కే వెంకటరమణ వైయస్అర్ కడప డిస్టిక్ పీజీర్స్ గ్రీవెన్ నందు జిల్లా కలెక్టర్కి విన్నవిం చుకోగా, కలెక్టర్ జిల్లా వైద్య ఆ రోగ్య శాఖ అధికారి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ సహకారంతో ప్రాణదానం స్కీం కింద చికిత్స జరుగుటకు కలెక్టర్ స్విమ్స్ డై రెక్టర్కి లెటర్ ఇవ్వడం జరిగిన ది.ఇందుకు ఇషాంత్ తండ్రి వె ంకటరమణ స్పందించి జిల్లా కలెక్టర్ గారికు, జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి,జిల్లా ఆ రోగ్యశ్రీ అధికారికి కృతజ్ఞతలు తెలపడం జరిగినది.

# కటాకనిపల్లి రామచంద్రకోట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

పెద్ద దోర్నాల ప్రజాభూమి



పెద్దదోర్నాల మండలం లోని కటకాని పల్లె, రామచంద్ర కోట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈకార్యక్రమం లోమండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో రైతులు సాగుచేసిన మినుము, మొక్కజొన్న,కంది పంటలను సందర్శించి ప్రస్తుతం మినుము పంట బెట్ట పరిస్థితి నుండి కాపాడుకోవడానికి 19.19.19.నీటిలోకరిగే ఎరువునూఎకరానికి1కేజీ పై పాటుగా పిచికారీ చేసినట్లయితే10 రోజుల వరకు పంటను కాపాడు కోవచ్చని అన్నారు.సాగు చేసిన ప్రతి పంటను ఈపంట నమోదు చేసుకోవాలని తెలిపారు. మొక్క జొన్న సీడ్ ప్రొడక్షన్ కొరకు వేసిన రైతులు తప్పనిసరిగా కంపెనీ నుండి అగ్రిమెంట్ తీసుకోవాలని తెలిపారు. రైతులు కంపెనీ వాళ్లు కొనకుండా ఉంటే అప్పుడు రైతులకు ఆధారంగా అగ్రిమెంట్ ఉన్నట్లయితే కంపెనీపైన చట్టపరమైన చెర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. రైతులందరు తప్పనిసరిగా అగ్రిమెంట్స్ తీసుకోవాలని తెలిపారు.పీఎం కిసాన్




అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ది పొందే ప్రతి రైతు విశిష్ట నమోదు సంఖ్యనూ గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ చేపించు కోవాలని తెలిపారు.పొగాకు పంట సాగు చేయరాదాని ప్రభుత్వం నిషేధం చేయడం జరిగింది అన్నారు.పొగాకు పంటకు బదులుగాజొన్న, మినుము,బొబ్బర్లు, మొక్కజొన్న పంటలు సాగు చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమం లోగ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.రాజేంద్ర ప్రసాద్,ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది శ్రీనివాస రెడ్డి,అదేయ్య, వెంకటరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

పెద్ద దోర్నాల ప్రజా భూమి

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోప్రేమ సాయి దివ్య మందిరంలోముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని సత్యనారాయణస్వామి వ్రతాలు ఘనంగా



నిర్వహిం చారు. ఆలయ పురోహితులు మోహిత్ శర్మ సత్యనారాయణ స్వామి మంత్రాలతో ఘనంగా మంగళవారం సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిపించారు.పెద్ద దోర్నాల మండ లం తిమ్మాపురం గ్రామం వాస్తవ్యులుమినిగా. నారాయణ ధర్మపత్ని వీర నారాయణ మ్మ దంపతులు ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా సాయిబాబాకు నూతన వస్త్రాలు సమర్పించారు. తిమ్మాపురం గ్రామ వాస్తవ్యులు కాల్వ వెంకటేశ్వర్లు ధర్మపత్ని లక్ష్మీదేవి దంపతులు సాయిబాబా స్వామి అన్నదాన



కార్యక్రమానికి 50 కేజీల బియ్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరం ప్రెసిడెంట్ మేడా.లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా సాయిబాబా మందిరంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారన్నారు. బాబాకు నూతన వస్త్రాలు, అన్నదాన కార్యక్రమానికి 50 కేజీల బియ్యం ఇచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆలయ కార్యదర్శి ఒంటేరు వెంకటరమణ ట్రెజరర్ పెరుమాళ్ళ రామారావు బొచ్చు వీరారెడ్డి ఎం మల్లికార్జున ఎన్ నారాయణ ఎన్ రవికుమార్ పర్చూరి శ్రీను కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌డీసీ జీఎంగా శ్రీనివాస నాయక్ బాధ్యతల స్వీకరణ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టెలివిజన్, నాటకరంగ అభి వృద్ధి సంస్థ (ఏపీఎస్ఎఫ్‌టీవీటీడీసీ) జనరల్ మేనేజర్‌గా ఎం.శ్రీనివాస నాయక్ మంగళ వారం బాధ్యతలు స్వీకరిం చారు. మేనేజర్‌గా విధులు నిర్వర్తి స్తున్న శ్రీనివాస నాయక్ కు జనరల్ మేనేజర్‌గా పదోన్న తి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో శ్రీనివాస నాయక్ తాజాగా ఆర్‌టీసీ బస్టాండ్ ప్రాంగణంలోని ఎన్‌టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లోగల ఎఫ్‌డీసీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో స్టెనోగ్రాఫర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన నాయక్ అంచెలంచెలుగా ఎదిగి జనరల్ మేనేజర్ స్థాయికి చేరుకున్నారు. జీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ గౌరవ సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు, ఎఫ్‌డీసీ ఎండీల సలహాలు సూచనలు మేరకు విధులు నిర్వర్తించి సంస్థ అభివృద్ధితో పాటు కళాకారుల సంక్షేమానికి అవసరమైన సేవలందిస్తానని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస నాయక్‌కు రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్‌తో పాటు ఫిల్మ్, టెలివిజన్, నాటకరంగ ప్రముఖులు నాయుడు గోపి, రాందాసు నాయుడు, బాలు, సింగర కొండయ్య చౌదరితో పాటు మేనేజర్ చల్లా శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి

పెద్ద దోర్నాల ప్రజాభూమి



మండల కేంద్రమైన పెద్ద దోర్నాల లోని లక్ష్మీ నరసింహ స్వామి, సాయిబాబా,అయిన ముక్కుల రామచంద్రస్వామి,కొండా రెడ్డి కాలనీ రామచంద్ర స్వామి, గణపతిస్వామికి ఆలయ పురోహితుడు కాకర్ల.లక్ష్మీ ప్రసాద్ శర్మ, కొండవీటి సుదర్శన చార్యులు వేదమంత్రాలతోప్రత్యేక పూజలు మంగళవారంనిర్వహించారు.



మంగళవారం రాత్రి మూడు గంటల నుండి వైష్ణవ దేవాలయంవద్ద భక్తులు బారులు తీరారు. ఉత్తర ద్వారం గుండా ప్రవేశించిలక్ష్మీ నరసింహ స్వామిని, రామచంద్రస్వామిని గణపతి పార్వతి చెన్న మల్లేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇనుమూరు గిరిజనులపై అక్రమ పోలీసు కేసులు ఎత్తివేయాలి

- దౌర్జన్యంగా దున్నేసిన పంటకు గిరిజనులకు నష్టపరిహారం చెల్లించాలి.
- రైతు నాయకుడు ఎం.అప్పలరాజు పై పీడీ యాక్ట్ ఉపసంహరించి జైలు నుండి విడుదల చేయాలి.
- ఏలూరు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

బుట్టాయిగూడెం మండలం ఇనుమూరు గిరిజనులపై అక్రమంగా బనాయించిన పోలీసు కేసులు ఎత్తివేయాలని, రెవిన్యూ, పోలీస్ అధికారులు దౌర్జన్యంగా దున్నేసిన గిరిజనుల పంటకు నష్ట పరిహారం చెల్లించాలని, అనకాపల్లి జిల్లా రైతు సంఘం నాయకుడు ఎం.అప్పలరాజు పై బనాయించిన పీడీ యాక్ట్ ఉపసంహరించి జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. గిరిజనులపై పోలీసు నిర్బంధం ఆపాలని, గిరిజన భూ సమస్యలు పరిష్కరించాలని, రైతు నాయకుడు ఎం. అప్పలరాజును విడుదల చేయాలంటూ ఆందోళన కారులు నినాదాలు చేశారు. ఈ ధర్నానుద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.ఎన్.వి.డి ప్రసాద్, నగర కార్యదర్శి పి.రవికుమార్ రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఎస్.కె. భాషా, ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.శ్యామల రాణి మాట్లాడారు. ఏజెన్సీ గిరిజన చట్టాలకు విరుద్ధంగా జంగారెడ్డిగూడెం ఆర్డీవో తప్పుడు ప్రొటెక్షన్ ఆర్డర్ ఇవ్వడం దారుణమని విమర్శించారు.జీవో 1049 ప్రకారం ఏజెన్సీ భూ సమస్యలలో పోలీసులు జోక్యం చేసుకోకూడదన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తూ ఏజెన్సీ ప్రాంతంలో రెవెన్యూ,పోలీస్ అధికారులు గిరిజనేతర భూస్వాముల కొమ్ము కాస్తూ గిరిజనులు, గిరిజనుల నాయకులపై అత్యాయత్నం, దోపిడీ, దొంగతనం వంటి తప్పుడు కేసులు బనాయించడం దుర్మార్గమని విమర్శించారు. గిరిజనులపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, దున్నేసిన గిరిజనుల నష్టపరిహారం చెల్లించాలని, గిరిజన భూ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు పరిశ్రమల పేరుతో రైతుల భూములను కట్టబెట్టే రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యలకు వ్యతిరేకంగా రైతుల పక్షాన పోరాడుతున్న అనకాపల్లి జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఎం.అప్పలరాజుపై పీడీ యాక్ట్ బనాయించి జైలులో నిర్బంధించడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ, నియంతృత్వ చర్యలకు నిదర్శనమన్నారు. అప్పలరాజు పై పీడీ యాక్ట్ ఎత్తివేసి జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర కూటమి ప్రభుత్వం నిర్బంధ చర్యలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.ఇస్సాకు, జె. గోపి, సిపిఎం నాయకులు ఎస్.సత్యనారాయణ, మీసాల సత్యనారాయణ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉద్దేశ్య పూర్వకంగా అనుచిత పనులు చేసే వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.

-పంచాయతీ కార్యదర్శి ఉషారాణి




ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

గాలాయగూడెం గ్రామ ఘటనపై పంచాయతీ అధికారుల స్పందనదెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని సచివాలయం, రైతు భరోసా కేంద్రాల వద్ద ఉన్న బోర్డులలో గల ప్రజాప్రతినిధుల ఫోటోలపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అనుచితంగా ప్రవర్తించ నేపథ్యంలో స్థానిక పంచాయతీ, సచివాలయం సిబ్బంది వాటిని శుభ్రం చేశారు.అయితే ప్రజలకు సేవలు అందించే ప్రజా ప్రతినిధుల ఫోటోలు పట్ల కొందరు అవమానకర రీతిలో ప్రవర్తించటం ఎంతో బాధాకరమని, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసే ప్రభుత్వ అధికారులు , సిబ్బంది మనో స్థైర్యాన్ని ఇబ్బంది పెట్టే విధంగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇలా ప్రయత్నిస్తూ, ఈ విధంగా ప్రభుత్వ కార్యాలయాలు వద్ద , గ్రామాల్లో అనుచితంగా ప్రవర్తించటం , లేని సమస్యలు ఉన్నట్టు సృష్టించటం విచారకరం అని, ఇటువంటి ఘటనలను ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకు వెళ్తాం అని స్థానిక పంచాయితీ కార్యదర్శి ఉషా రాణి తెలిపారు.అయితే కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే గ్రామాల్లో కూటమి నాయకుల ఫ్లెక్సీలను చించటం, అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల బోర్డుల వద్ద అనుచిత పనులకు పాల్పడడం చేస్తున్నారని, ప్రశాంత గ్రామాల్లో మనస్పర్థలు సృష్టించి, విభేదాలు సృష్టించాలని కుట్రలు చేస్తే వారిని ఉపేక్షించబోమని, వారిపై పోలీస్ శాఖ అధికారులు దృష్టి కూడా తీసుకువెళ్తామని స్థానిక కూటమి నాయకులు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు





ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించి వైష్ణవ దేవాలయాలను సందర్శించారు. ఆగిరిపల్లి స్థానిక శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంలో తెల్లవారుఝామునే సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాల్లో భాగంగా నిత్యహోమం, పంచామృత స్నపన, అలంకరణ, తిరుప్పావై సేవ, గోదాదేవి అమ్మవారికి కుంకుమపూజ, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అష్టదిక్పాలక ఆరాధన, దేవతా మూర్తుల ఆరాధన, అష్టోత్తర శతనామావళి పారాయణం నిర్వహించారు. అనంతరం వైభవంగా ఉత్తరద్వార దర్శనం జరిగింది. ఆలయ అర్చకులు వేదాంతం శేషబాబు, గుడిపుడి అనంత కృష్ణలచే నీరాజన, మంత్రపుష్ప, తీర్థప్రసాద వినియోగం గ్రామోత్సవం నిర్వహించారు.అలాగే మండలంలోని విజయవాడ రోడ్డులో గల శ్రీ కోదండరామాలయం, నరసింగపాలెం కోదండ రామాలయం, చిన్నాగిరిపల్లి గొల్లగూడెంలోని శ్రీ కృష్ణ దుర్గ సదర్మ సాధనా నిలయం (రేణుకా క్షేత్రం)లలోనూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈదర అడ్డరోడ్డులో వేదాంత సైన్స్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో కూడా వైభవమైన ఉత్సవాలు జరిగి, ఏర్పాటు చేసిన సప్తద్వారాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దాసాంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల భాగంగా ముక్కోటి ఏకాదశిని ఘనంగా నిర్వహించి సుమారు 5000 మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది. గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో, నెక్కలం గొల్లగూడెం గ్రామంలో చిట్టి తిరుమల కొండపై గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ జరిగింది . ఈ పూజా కార్యక్రమాలకు అన్నప్రసాద స్వీకరణకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ పర్వదినంతో మండలమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

## వైకుంఠ ద్వార రామయ్య దర్శనం.. పులకించిన భక్తి కోటి జనం





ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

వైకుంఠ ద్వారాన రామయ్య దర్శనముతో యావన్మంది భక్తి కోటి జనం పరమశించి పోయారు. కామవరపుకోట గ్రామంలోని సౌత్ నా సెంటర్లో గల శ్రీ కోదండ రామాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం వేళ ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది . ఆలయ ప్రధాన అర్చకులు పెద్దింటి రామాచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక వైకుంఠ ద్వారాలు ఏర్పాటు చేశారు. స్వామివారిని వైకుంఠ వాసిని రూపంలో విశేషంగా అలంకరింప చేశారు. శాస్త్రవేత్తంగా పూజలు నిర్వహించారు. భక్తులతో గోవింద నామ స్మరణతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో వాసా సుబ్రహ్మణ్యం, కొండూరు రామకృష్ణ, వంకదార ఉదయ్ కుమారు, డి సి టి ఓ, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

### క్రీడారంగంలో ప్రతిభ కనబరిచిన

## హోంగార్డు కొడుకును అభినందించిన జిల్లా ఎస్పీ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లా పోలీస్ శాఖకు చెందిన హోమ్ గార్డ్ కె సాయి దీపక్ కుమారుడు క్రీడా రంగంలో అద్భుత ప్రతిభ కనబరిచి ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పట్ల జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, హర్షం వ్యక్తం చేశారు.ఏలూరు జిల్లా పోలీస్ విభాగంలో హోమ్ గార్డ్గా విధులు నిర్వహిస్తున్న కె. సూరిబాబు హెచ్ జి 833 కుమారుడు కె. సాయి దీపక్, అండర్- 14 (అండర్-14 ) ఆంధ్ర ప్రదేశ్ జాతీయ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. ఒక హోం గార్డ్ కుటుంబం నుండి వచ్చిన బాలుడు రాష్ట్ర స్థాయి కి ఎదగడం పట్ల ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సాయి దీపక్ తన తండ్రితో ఎస్పీ కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎస్పీ సాయి దీపక్ ప్రతిభను కొని యాడుతూ క్రికెట్ కిట్ను బహూకరించారు.పోలీస్ కుటుంబాల లోని పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం చాలా సంతోషదాయకం. సాయి దీపక్ భవిష్యత్తులో మరింత కష్టపడి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చు కోవాలని, భారత జట్టులో స్థానం సంపాదించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను అని ఎస్పీ ఈ సందర్భంగా తెలియ చేసినారు.

హోమ్ గార్డ్ సూరిబాబు తన కుమారుడి ప్రతిభ ను గుర్తించి ప్రోత్సహించి నందుకు జిల్లా ఎస్పీ అభినందించారు.



### ఘనంగా స్వామి వారి గ్రామోత్సవము

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణములో వేంచేసి యున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు 30-12-2025 మంగళవారం సాయంత్రం 5 గంటలకు ముక్కోటి ఏకాదశి సందర్భముగా శ్రీ స్వామి నంది వాహనము పై పార్వతి పరమేశ్వరులు మరియు శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మి జనార్ధన స్వామి వారు లను వాహనాములపై గ్రామొ త్సవము నిర్వాహించారు ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వాహణాధికారి ము చ్చర్ల శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ మీసాల రామచంద్రరావు, సూపెరెనెంట్ వాసు, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖగోళ ప్రాముఖ్యత లేని జనవరి 01

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా




డిసెంబర్ 31 రోజున అందరికీ ఎక్కడ లేని హడావుడి.. ఎందుకంటే న్యూ ఇయర్ అట.. అర్ధరాత్రి 12 గంటలకు కొత్త సంవత్సరం మొదలవుతుందని సంబరాలు చేసుకుంటారు.. మీరంతా సంబరాలు చేసుకుంటే ఎలాంటి అభ్యంతరాలు లేవు..కానీ మనం సమగ్రమైన భారత కాలమానాన్ని మరచిపోయి, అర్థంలేని గ్రెగోరియన్ (ఆంగ్ల) క్యాలెండర్ ను అనుసరిస్తున్నాం అని గమనించాలి.భారతీయ కాలమానం ప్రకృతికి చాలా దగ్గరగా ఉంటుంది.. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకృతికి విరుద్ధం.. భారతీయ కాలమానం ప్రకారం సూర్యోదయంతో దినం మొదలవుతుంది.. మనకు ఒక రోజు అంటే ఇవాళ తెల్లవారు ఝూము నుండి మరునాటి తెల్లవారు వరకూ.. కానీ గ్రెగోరియన్ క్యాలండర్ మాత్రం అర్ధరాత్రి పూట దినం మొదలవుతుంది.. అది తిరిగి అర్ధరాత్రి వరకూ కొనసాగుతుంది.సృష్టిలో ఏ ప్రాణి అయినా తెల్లవారు ఝామునే నిద్ర లేస్తుంది.. మనుషులంతా ఉదయాన్నే నిద్ర లేచి దైనందిన కార్యక్రమాలకు సిద్ధమవుతాం.. పక్షుల కిలకిలరావాలు సుమధురంగా వినిపించేది.. తోటల్లో పూవులు వికసిస్తాయి.. ఆవులు దూడలకు పాలను ఇస్తాయి.. మరి ఈ చర్యలన్నీ అర్ధరాత్రి జరగడం మీరెప్పుడైనా చూశారా. ప్రకృతి నియమాల ప్రకారం సాగే ఈ చర్యలు గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అర్ధరాత్రి పూట జరగడం మీరు ఎక్కడైనా చూశారా. మనం ఆలయాల్లో సుప్రభాత ప్రార్ధనలు తెల్లవారునే ఎందుకు చేస్తాం? అర్ధరాత్రి ఎందుకు చేయం.. మన పండుగలు భారతీయ కాలమానం ప్రకారమే జరుపుకుంటున్నాం.. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ఎప్పుడైనా జరుపుకుంటున్నామా? భారతీయ సాంప్రదాయం ప్రకారం ఉగాదితో నూతన సంవత్సరం ఆరంభం అవుతుంది.. సూర్యమానమైనా, చంద్రమానమైనా గ్రహాల గమనం, ప్రకృతి ధర్మాల ప్రకారం మన కాలమానం రూపుదిద్దుకుంది.. జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం అని చెప్పడానికి సరైన ప్రమాణాలు లేవు.. రోమన్లు, గ్రీకులు పాటించే గ్రెగోరియర్ క్యాలెండర్ కాలగమనంలో అనేక మార్పులకు లోనైంది.. యూరోప్ దేశాల వలస పాలన ద్వారా ప్రపంచ దేశాలన్నిటిపైనా బలవంతాన రుద్దబడింది.. ఆంగ్లేయుల ద్వారా మన దేశానికి దాపురించింది.నిజానికి స్పష్టమైన కాలగణన ఉన్నభారతీయ కాలమానమే ప్రపంచానికి ఆదర్శం.. గ్రెగెరియన్ క్యాలండర్లో ఎన్నో లోపాలు కనిపిస్తాయి..మనం నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాల్సింది ఉగాది రోజునే.. జనవరి 1వ తేదీన జరుపుకోవాలని నియమం ఏమీ లేదు.. ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా గ్రెగోరియన్ క్యాలెండర్ ను అనుసరిస్తున్నాయి.. దీన్ని మనం క్యాలెండర్ మార్పుగానే గుర్తించాలి.

### నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలని

# ప్రజలంతా నిండు మనసుతో కూటమిని ఆశీర్వదించాలి

## ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



విజనరీ విధానాలు, పవర్ ఫుల్ ప్లానింగ్లతో కూటమి ప్రభుత్వ పాలన సుస్థిరత దిశగా పరుగులు తీస్తోందని, దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా నిలిచేందుకు ఇవెంతో దోహదపడుతున్నాయని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. దార్శనీకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రణాళికాయుతమైన స్ఫూర్తి, యువనేత నారా లోకేష్ ఆధునిక టెక్నాలజీ ఆలోచనలు తోడై స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన దిశగా రాష్ట్రం గత ఏడాది కాలంలో కొత్తపుంతలు తొక్కుతోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఏలూరులో మంగళవారం ఒక ప్రకటన చేస్తూ 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటి వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యి ఎన్నో వర్గాల ప్రజలకు బహుళ ప్రయోజనాలు కలిగించాయన్నారు. మరీముఖ్యంగా తల్లికి వందనం పేరిట ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన కార్యక్రమం ద్వారా 67లక్షల 27వేల మంది విద్యార్థులకు 10వేల 90 కోట్ల రూపాయలు చెల్లింపులు చేసి ప్రభుత్వం కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం ద్వారా ప్రభుత్వం 11వందల 44 కోట్ల రూపాయలను ఖర్చుచేసిందని చెప్పారు. దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేసే కూటమి ప్రభుత్వం వారికి ఉచిత బస్సు ప్రయాణంతో పాటూ ఏ ప్రాంతంలోనైనా పెన్షన్ తీసుకునే అవకాశం కల్పించిందని చెప్పారు. మరీముఖ్యంగా అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట వేసే కూటమి ప్రభుత్వం 46లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 6వేల 310 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచిన అన్నా క్యాంటిన్లను పునరుద్దరించి రాష్ట్ర వ్యాప్తంగా 204 క్యాంటిన్ల ద్వారా ప్రతినిత్యం ఎంతో మంది కడుపులు నింపుతున్న ఖ్యాతి కూటమికే దక్కుతుందన్నారు. ఇక ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ మొత్తాలను పెంచి ఎన్టీఆర్ భరోసా కింద ఇప్పటివరకు 50వేల కోట్లకు పైగా పెన్షన్ల కోసం కూటమి ప్రభుత్వం ఖర్చుచేసిందని, గత ఏడాదిలోనే ఏకంగా 33వేల కోట్ల రూపాయలు పెన్షన్ల కింద అందజేసినట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటి చెప్పారు. ఇక నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు యువనేత నారా లోకేష్ మెగా డీఎస్సీని ప్రతిష్టాత్మకంగా నిర్వహించి 15, 941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు కల్పించి రికార్డు సృష్టించారని చెప్పారు. అలాగే 5,757 మందికి కానిస్టేబుల్ ఉద్యోగ అవకాశాలు కల్పించి ఎన్నో కుటుంబాల్లో ఆర్థిక భరోసా కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కనీసమాత్రంగా కూడా మరమ్మత్తులకు నోచుకోకుండా ప్రజలకు నిత్యం నరకాన్ని చూపిన రహదారుల విషయంపై కూటమి ప్రభుత్వం ఎంతో ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దీనిలో భాగంగానే వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మత్తులు చేపట్టడంతో పాటూ మరో 3వేల కోట్లతో రహదారుల నిర్మాణం కూడా చేపట్టి ప్రజల ప్రశంసలు అందుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ విశాఖలో నిర్వహించిన సిఐఐ సమ్మిట్ లో 610 ఒప్పందాలు చేసుకుని 13లక్షల 25వేల కోట్ల రూపాయల పెట్టుబడులను సాధించడమే కాకుండా 16లక్షల 13వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించేలా కూటమి ప్రభుత్వం కృషిచేసిందన్నారు. రాష్ట్రానికే జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ పనులను మళ్ళీ గాడిన పెట్టి నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంతో పాటూ డ్యాం నిర్మాణ పనులను కూడా ముందుకు తీసుకువెళ్తున్నామని, 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో జాతికి అంకితం చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందని బడేటి చంటి పేర్కొన్నారు. అలాగే ఎన్నో కార్యక్రమాలు, పథకాల ద్వారా అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తూ, భవిష్యత్తులో మరిన్ని మేళ్ళు కల్పించేందుకు కృషిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఈ నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలని రాష్ట్ర ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ డా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన నాయకత్వానికి నిదర్శనం

- రాష్ట్రం సంక్షేమం అభివృద్ధి ప్రయాణించడమే..
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల

ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు



ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ల సమర్థ వంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షేమం-అభివృద్ధి రెండింట్లోనూ వేగవంతంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకొచ్చాయని అన్నారు అవి ప్రజల్లో విశేష ఆదరణ పొందుతూ సూపర్ హిట్‌గా లాయర్లు అంగన్‌వాడీ ఆశా కార్యకర్తలకు గౌరవ వేతనం గ్రాట్యుటీ అమలు చేశామని పేర్కొన్నారు. 75 లక్షల మంది విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్థికాభివృద్ధి దిశగా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు చేస్తున్నామని విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తూ భారీ పెట్టుబడులు లక్షల ఉద్యోగాలు సృష్టిస్తున్నామని వివరించారు. వ్యవసాయం గ్రామీణాభివృద్ధి రంగాల్లో పోలవరం పనులు వేగవంతం చేయడం రైతులకు 24 గంటల్లో చెల్లింపులు గ్రామీణ రోడ్లు తాగునీటి పనులతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పష్టం చేశారు. రానున్న నూతన సంవత్సరంలో రాష్ట్రములోని ప్రజలతోపాటు తన నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ప్రజలు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలంటూ తన మనసులోని మాట వెల్లడించారు. రానున్న నూతన సంవత్సరంలో ప్రత్తిపాడు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను కూటమి నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తాను విశేషంగా కృషి చేస్తానన్నారు. ప్రత్తిపాడు ఏలేశ్వరం శంకవరం రౌతులపూడి మండలాల్లోని అన్ని గ్రామాలకు నూతన రోడ్డు నిర్మాణం తాగునీరు సాగునీరు విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాల కాకుండా ఫ్యాక్టరీలను ఈ ప్రాంతానికి వచ్చే విధంగా కృషి చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం తోపాటు ఆయకట్టు రైతాంగానికి చివరి ఎకరం వరకు సాగునీరు అందించడం వంటి ముఖ్యమైన అంశాలపై ప్రభుత్వం తో పాటు అధికారులతో సమన్వయంతో నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ప్రతిపాడు నియోజకవర్గంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నాని అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజలు జీవన విధానం నూతన సంవత్సరంలో నుంచి నూతనంగా అభివృద్ధి జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఆఖరి గా ఆమె మాట్లాడుతూ ఈ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా తెలిపారు.

## ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.

ఆత్రేయపురం - ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తర (వైకుంఠ) ద్వార దర్శన కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. తెల్లవారుఝామున ఉదయం 3 గంటల నుంచే స్వామివారికి ప్రాతఃకాలర్చన, విశేష అభిషేకాలు, పంచహారతులు, ధూపసేవ నిర్వహించిన అనంతరం ఉత్తర (వైకుంఠ) ద్వార దర్శనాలను ప్రారంభించారు. వేదమంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. కార్యక్రమాలలో భాగంగా టి.వి. ఫణికుమార్ శర్మ అవధాని వేదపారాయణం నిర్వహించగా, సమయమంతుల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీ వాసవి మహిళా గీతా సమాజం భక్తిగీతాలతో అలరించింది. ర్యాలి గ్రామానికి చెందిన కళాకారుల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిదంగా పసుపులేటి నాగమణి ఆధ్వర్యంలో శ్రీ విష్ణు లలితా మణిద్వీప పారాయణం నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కోలాటం భజన మండలి (అమలాపురం) వారి ఆధ్వర్యంలో కోలాట కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుఝామున నుంచే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి, పాలక మండలి చైర్మన్‌ల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

## 18 నెలల్లో రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం

- 2025లో గణనీయంగా రాష్ట్రాభివృద్ధి, 60 విజయాలతో ముందుకు.
- గత ప్రభుత్వ అరాచక పాలన నుంచి అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని నడిపించాము.
- కొత్తపేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - వైసీపీ అరాచక పాలనలో కుదేలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి, 18 నెలల కూటమి పాలనలో అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు నడిపిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 2025లో కూటమి ప్రభుత్వం సాధించిన 60 కీలక విజయాలను వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. 'సూపర్ సిక్స్' పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, తల్లికి వందనం కింద రూ.10,090 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.6,310 కోట్లు, ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లకు రూ.50 వేల కోట్లకు పైగా వెచ్చించామని తెలిపారు. మహిళలకు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, మత్స్యకార భరోసా, ఆటో డ్రైవర్ల సేవలో పథకం, అన్నా క్యాంటీన్లు వంటి కార్యక్రమాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ పూర్తి చేసినట్లు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో రహదారులు, డివిజనల్ కార్యాలయాలు, వాడపల్లి దేవస్థానం అభివృద్ధి, సాగు-తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని చెప్పారు. రాష్ట్రం, నియోజకవర్గం, గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల బాబ్జి, బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, సాధనల శ్రీను, సరిపెల్ల శ్రీనివాసరాజు, అత్తిలి వెంకటేశ్వరావు, సిద్దిరెడ్డి శ్రీను, పసుపులేటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- ఎమ్మెల్యే బండారు
- వైకుంఠ ఏకాదశి సందర్భంగా వాడపల్లి వెంకన్నను ఎంపీ హరీష్ మాధుర్‌తో కల్సి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.
- కొత్తపేట నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం - వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి దయతో రాష్ట్రం, రాష్ట్రంలోని ప్రజానీకం సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని, సుభిక్షంగా ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆకాంక్ష వ్యక్తం చేశారు. మంగళవారం వైకుంఠ ఏకాదశి మహా పర్వదినం సందర్భంగా అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, జిల్లా తెదేపా అధ్యకులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజులతో కల్సి సకుటుంబ సమేతంగా వాడపల్లిలో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బండారు, ప్రజా ప్రతినిధులందరికీ వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కొత్తపేట నియోజకవర్గ ప్రజలకు, మీడియా మిత్రులకు, అధికారులకు, ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు ముక్కోటి ఏకాదశి, ఆంగ్ల నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరంలో ప్రధాన మంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ మాదిరిగా రాష్ట్రం ముందుకువెళ్ళాలన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ఆసరా

-ఇళ్ళ నిర్మాణానికి సామాగ్రి వితరణ.




ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక

అగ్ని ప్రమాదానికి గురై రెండు ఇల్లు కోల్పోయిన ఆదివాసి కుటుంబాలకు ఆయుర్వేద వైద్యులు జెకేసి చైర్మన్ జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణ సామాగ్రిని మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. మండలంలోని నల్లకుంట లో గత నెల తెల్లం శ్రీను,తెల్లం సత్యరాజు అనే ఆదివాసి గిరిజనులు ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోవడంతో సర్వం కోల్పోయారూ ఈ విషయాన్ని గ్రామస్తులు జే కే సి చైర్మన్ జమాల్ ఖాన్ కు వారి పరిస్థితిని తెలియజేసారు. దానికి స్పందించి ఇళ్లకు నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులను ఇనుప పైపులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, పి సల్మాన్ రాజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను బండారు ను కలిసిన మాసాబత్తుల ఆనందరావు

తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన మాసాబత్తుల ఆనందరావు మంగళవారం ఉదయం కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ను వాడపాలెం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం ఆనందరావు పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. పార్టీ అధికార ప్రతినిధిగా ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువెళ్లడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. అలాగే పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని హితవు పలికారు. మాసాబత్తుల ఆనందరావు తనకు అప్పగించిన బాధ్యతకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు స్పష్టంగా వివరించడంతో పాటు, పార్టీకి ప్రజల మద్దతు మరింత పెంచేలా పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆనందరావును అభినందించారు.

## కోడి ఈతకు వెళ్లి మృతి చెందిన కుటుంబాన్ని సహాయం చేసిన జమాల్ ఖాన్

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం.



మండలంలోని నర్సింగ పేట లో కోడి ఈతకు వెళ్లి తండ్రి కొడుకులు అకాలంగా మృతి చెందిన సంగతి తెలుసుకున్న జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జమాల్ ఖాన్ వారి కుటుంబాన్ని కలిసి ఓదార్చి వారి అంత్యక్రియలకు 6000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి మీ కుటుంబానికి మేము ఎప్పుడు అందుబాటులో ఉంటామని నీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా మా మిత్రులతో కబురు పెట్టండి అని వారికి తెలియజేశారు అలాగే అల్లూరు గ్రామంలో టిడిపి పార్టీ కార్యకర్త దాసరి నాగేశ్వరరావు భార్య అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని ఓదార్చి వారికి కూడా 3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం అలాగే పార్టీ నీకు ఎప్పుడు అండగా ఉంటుందని వారిని ఓదార్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కరరావు ఉపాధ్యక్షుడు చెలికాని ఉమామహేశ్వరరావు ప్రధాన కార్యదర్శి అప్పారావు, ఇంటి భాస్కర్ రావు, బొట్టు భాస్కర్ రావు, బొబా వెంకటేశ్వర్లు, మడకం చిన్ని, మడెం సీతారామయ్య తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంకరగుప్తం మురుగు కాలువ పూడికతీత మరియు పటిష్టతకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి-మలికిపురం

కోనసీమ పరిధిలోని రాజోలు నియోజకవర్గ రైతులకు 5 ఏళ్లుగా దుఖ:దాయనిగా మారిన శంకర్ గుప్తం మేజర్ డ్రైనేజ్ సమస్యను సుబ్రహ్మణ్య షష్టి రోజున గుర్తించి కేవలం 34 రోజుల కాలవ్య వధిలో శాశ్వత పరిష్కారం దిశగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన కీలకమైన ముందడుగు పడిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిధిలోని కేసనపల్లి తుఫాన్ సెంటర్ భవనంలో శంకరగుప్తం ప్రధాన మురుగి కాలువ 8 కిలోమీటర్లు పొడవునా పూడికతీత పనులు మరియు14.5 కిమీ పొడవునా గట్ల పటిష్టత పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో ఉపముఖ్యమంత్రి ప్రసంగిస్తూ రాజోలు నియోజకవర్గంలో ఈ ప్రధాన మురికి కాలువ ఎన్నో సమస్యలకు మూల కారణమై రైతులు వరి పంటలను కొబ్బరి చెట్లను కోల్పోవాల్సి వస్తోందన్నారు.ఈ దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆర్థిక శాఖ అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపి కేవలం 34 రోజులలో పనుల నిర్వహణకు రూ 20.62 కోట్ల మేర కేటాయించి 8 కిలో మీటర్ల మేర పూడిక 14.5 కిలో మీటర్ల మేర గట్టు పటిష్టతకు పరిపాలన ఆమోదం ఇవ్వడం జరిగిందన్నారు. శంకర గుప్తం మేజర్ మురుగు కాలువ ఆక్రమిత భూములపై దృష్టి పెట్టాలన్నారు. నిధులు అంతంత మాత్రమే ఉన్నప్పటికీ సమస్య తీవ్రతను రైతుల ఆవేదనను దృష్టిలో ఉంచుకొని నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. అన్నం పెట్టే రైతులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జల వనరుల శాఖ మంత్రి రామానా యుడు ముందుకు వచ్చి రైతు కన్నీరు పెట్టకూడదని సంకల్పంతో నిధులు కేటాయించడం సంతోషదాయకమన్నారు. ఇకపై కొబ్బరి చెట్లు కూడా చనిపోకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గతంలో కౌలు రైతుల మరణాలపై నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు సుమారు 5 కోట్లు రూపాయలు తాను మానవతా దృక్పథంతో కేటాయించి 3 వేల మంది కౌలురైతులకు అందించి ఆదుకోవడం జరిగిందని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 4వేల కోట్లు పంట కాలువలు మురుగు కాలువలు ఆధునీకరణ కేటా యించాల్సి ఉందని దీనిపై కూడా



ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. కోనసీమ ప్రాంతంలో కోకో బోర్డ్ ఏర్పాటు చేయడానికి కేంద్రంతో సంప్రదిస్తానని తెలిపారు. నిధులు కేటాయింపుకు సహకరించిన అందరికీ మరొక్క మారు ఉప ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ వర్షాకాలంలో వరద నీరు నిల్వ ఉండటంతో రైతులు ఎదుర్కొంటు న్న నష్టాలు, పంటల నాశనం, ప్రజల ఇబ్బం దులను దృష్టిలో ఉంచుకొని ఈ పనులను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో చేపడుతోం దన్నారు. రాజోలు నియోజకవర్గంలో అతి ముఖ్యమైన వ్యవస్థ డ్రైనేజీ వ్యవస్థన్నారు. మం డలంలో పంటలు పూర్తిగా దెబ్బ తినడం తోపా టు లక్షన్నర కొబ్బరి చెట్లు ఈ మురుగు మూలంగా చనిపోవడం జరిగిందన్నారు. అదే విధంగా సరైన సురక్షిత త్రాగునీరు లభించక త్రాగునీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కావడంతో డయాలసిస్ రోగుల సంఖ్య కూడా రోజురోజుకీ పెరుగుతోందన్నారు. ఇదే సమయంలో గోదావరి వాటర్ గ్రిడ్ పథకం మంజూరు చేయడం ఈ ప్రాంత వాసులకు ఒక వరంగా మారనున్నదన్నారు. ఉప ముఖ్యమంత్రి స్వయంగా ఈ ప్రాంత పరిస్థితులను అధ్యయనం చేసి కేవలం అతి తక్కువ సమయంలో నిధులు కేటాయించి ముక్కోటి ఏకాదశి పర్వదినాన మురుగు కాలువ పూడిక తీత గట్లు పటిష్టతకు శంకుస్థాపన చేయడం హర్షనీయమన్నారు. ప్రజా శ్రేయస్సును కోరే ప్రభుత్వం ఉంది అనడానికి ఈ యొక్క శంకుస్థాపన కార్యక్రమం తార్కానంగా నిలుస్తుందన్నారు. ఈ డ్రైనేజ్ పనులు పూర్తయితే వేలాది ఎకరాల పంట భూములు రక్షణ పొందడంతో పాటు, రైతులకు శాశ్వత ఊరట కలగనుందన్నారు. శంకరగుప్తం ప్రధాన మురుగ కాలువను ఆనుకొని ఐదు మీడియం డ్రైనేజీలు ఉన్నాయని వీటి మూలంగా మురుగు తీవ్రత ముప్పు ఇంకా ఎక్కువ అయ్యేదని ప్రస్తుతం చేపట్టిన ఈ పనుల మూలంగా రైతాంగానికి ఎంతో మేలు చేకూరనున్నదన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మంగళవారం కోనసీమ చరిత్రలో ఒక చారిత్రాత్మక దినమని రాజోలు నియోజక వర్గం ఐలాండ్ ప్రాంతమని,రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా, కోనసీమ అభివృద్ధికి ఎటువంటి లోటు లేకుండా అవసరమైన నిధులు మంజూరు చేస్తూ, పనులు వేగవంతంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. తద్వారా కోనసీమ ప్రాంతానికి కొత్త దిశను చూపడంతో రైతుల జీవితాల్లో ప్రభుత్వతీరు పట్ల ఆశావాదం నెలకొందన్నారు.

ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తగ్గి, పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్యక రమైన వాతావ రణం నెలకొంటూ. ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలిచి, ప్రాంత అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందన్నారు. ఈ నియో జకవర్గ పరిధిలో ఈ ప్రధాన మురికి కాలువ పూడిక తీత, గట్లు పటిష్టత మూలంగా చాలా వరకు రైతులకు ఇక్కట్లు తొలగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే. మాధవి, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కే. గోపీ నాథ్, డ్రైనేజీ విభాగం పర్యవేక్షక ఇంజనీర్ ఎన్ వి వి కిషోర్, సర్పంచ్ నాగేంద్ర ప్రసాద్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సాయిబాబు రాజు, రాజోలు నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ గొల్ల పల్లి అమూల్య, గోదావరి మధ్య డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాపాక సత్యనారాయణ ఎంపీపీ శ్రీమతి మేడిచర్ల సత్యవాణి, అడబాల సత్యనారాయణ, గుండు బోగుల నరసింహారావు (పెద్దకాపు), తాటిపాక పి. ఏ. సి. ఎస్. చైర్మన్ గుండాబత్తుల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## "మినుము పంటలో క్షేత్ర దినోత్సవం"

ప్రజాభూమి ,ఎన్ పి కుంట





మండలంలోని వెలిచలముల గ్రామంలో వ్యవసాయ శాఖలోని ఆత్మ ఆధ్వర్యంలో రైతు నీలం చంద్రమోహన్ రెడ్డి సాగుచేసిన మినుము పంటపై క్షేత్ర దినోత్సవం వ్యవసాయ సహాయ సంచాలకులు సనావుల్లా వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడిఏ మాట్లాడుతూ మినుము పంట తక్కువ ఖర్చుతో, తక్కువ కాలంలో తక్కువ నీటి తడులతో,60 నుంచి 70 రోజులు లోపలనే పంట చేతికొస్తుంది. అదేవిధంగా ఎకరాకు ఐదు నుంచి ఏడు క్వింటాళ్లు దిగుబడి తద్వారా క్వింటాలు ధర 7 వేలు నుండి 8 వేలు వరకు పలుకుతుంది. దీనివల్ల రైతుకు ఎకరాకు 30 నుంచి 40 వేల రూపాయలు తక్కువ కాల పరిమితిలో ఆదాయం సమకూర్చడమే గాక నేల సారవంతంగా తయారై తదుపరి పంటకు కూడా నత్రజని ఖర్చులు తగ్గిస్తుంది. వేరుశనగ మొక్కజొన్న మరియు వరి పంటలకు ప్రత్యామ్నాయంగా మినుములు సాగు చేయడం శ్రేయస్కరం. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రబీ వేరుశనగ సాగులో చేపట్టవలసిన ఎరువుల యాజమాన్యం మరియు సస్యరక్షణ యాజమాన్యంపై రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ సిబ్బంది మౌనిక రైతు సేవ కేంద్రం సిబ్బంది రాధా మరియు నారాయణస్వామి అభ్యుదయ రైతులు విజయ్ కుమార్, బసి రెడ్డి, భాస్కర్ రెడ్డి మరియు ఇతర రైతులు పాల్గొనడం జరిగింది.

## టిడీపీ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన తెదేపా నాయకులు

**30 మంది లబ్ధిదారులకు15.78 లక్షలు విలువగల చెక్కులు పంపిణీ**

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం నియోజకవర్గ పరిధిలో గల ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవలో లేని పలు రకాల జబ్బులకు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు పొందిన వారికి పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు తెదేపా నాయకులు అందజేశారు.



నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 30మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ" 15.78 లక్షల విలువైన చెక్కులను ధర్మవరం పట్టణం ఎర్రగుంటలో గల తెదేపా కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వైద్య సేవలో లేని కొన్ని జబ్బులకు సకాలంలో వైద్యం అందక చాలామంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎప్పుడు లేని విధంగా చాలామందికి ఈ సాయం అందిందని తెదేపా నాయకులు తెలిపారు. పార్టీలకు అతీతంగా ఈ సాయం అందిస్తున్నట్లు తెదేపా నాయకులు తెలియజేశారు.

## "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్‌తో పోలీస్ సేవలు మరింత సులభం: జిల్లా ఎస్పీ పి. జగదీష్

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సులభమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన "మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్" కార్యక్రమాన్ని మంగళవారం అనంతపురం జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతంగా అమలు చేస్తోందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ మొబైల్ ఫోన్‌లోని వాట్సాప్ ద్వారా నేరుగా పోలీస్ సేవలను పొందే అవకాశం కల్పించబడిందన్నారు. ఇకపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే అనేక సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పోలీస్ శాఖలో అందుబాటులో ఉన్న ముఖ్య సేవలు ఎఫ్ ఐ ఆర్ కాపీ పొందడం, ఎఫ్ ఐ ఆర్ స్థితిగతులు తెలుసుకోవడం, ఈ-చలాన్ వివరాలు తెలుసుకోవడం, చలానాలు చెల్లించడం ప్రజలు 95523 00009 అనే వాట్సాప్ నంబర్‌కు "హాయ్" అని సందేశం పంపడం ద్వారా మన మిత్ర సేవలను ప్రారంభించి, అవసరమైన పోలీస్ సేవలను సులభంగా పొందవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ డిజిటల్ గవర్నెన్స్ విధానం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువవుతూ, సేవలలో వేగం, పారదర్శకత నమ్మకం పెరుగుతున్నాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎఫ్ ఐ ఆర్ డౌన్‌లోడ్ చేసుకునే విధానం ఫిర్యాదుదారు 95523 00009 నంబర్‌ను తన మొబైల్‌లో సేవ్ చేసి "హాయ్" అని వాట్సాప్ సందేశం పంపాలన్నారు. అనంతరం వాట్సాప్ లో వచ్చిన లింక్ ద్వారా పోలీస్ సర్వీస్ డౌన్లోడ్ ఎఫ్ ఐ ఆర్ ఎంపికను సెలెక్ట్ చేయాలి. అవసరమైన వివరాలు (జిల్లా, పోలీస్ స్టేషన్, ఎఫ్ ఐ ఆర్ నంబర్, సంవత్సరం) నమోదు చేసిన వెంటనే, వాట్సాప్ ద్వారానే ఎఫ్ ఐ ఆర్ కాపీని తక్షణమే డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. ఈ సౌకర్యాన్ని అనంతపురం జిల్లా ప్రజలు విస్తృతంగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో పూజలు



ప్రజా భూమి, ఎన్ పి కుంట

ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు దేవాలయాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

శ్రీ వైకుంఠ నారాయణస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం శ్రీ వైకుంఠ నారాయణస్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయం వద్ద భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భజన కార్యక్రమం నిర్వహించారు మండల పరిధిలోని అన్ని ఆలయాలలో తెల్లవారుజామున భక్తాదులతో కిటకిట లాడాయి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# ఉత్తమ కార్యకర్తలకు ప్రతిభ ప్రశంసా పత్రాలు అందజేసిన తెదేపా నాయకులు

- నియోజకవర్గ వ్యాప్తంగా 135 మందికి చంద్రబాబు,లోకేష్ ఫోటోలతో ఉన్న మెమొంటోళ్లు బహుకరణ
- సుపరిపాలన-తొలి అడుగు,పార్టీ సభ్యత్వ నమోదులో విశేష ప్రతిభ కనబరిచిన కార్యకర్తలకు గుర్తింపుగా మెమెంటోలు
- ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 72 వేల సభ్యత్వ నమోదు చేసి రికార్డ్ సృష్టించిన నాయకులు,కార్యకర్తలు

ప్రజాభూమి, ధర్మవరం

రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆదేశించిన టాస్క్ ను పూర్తి చేయడంలో ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రికార్డ్ సృష్టించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం విశేషంగా కృషిచేసిన కార్యకర్తలను గుర్తించిన అధిష్టానం ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 135 మంది యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్ల కు చంద్రబాబు,నారా లోకేష్ ఫోటోలతో ఉన్న ప్రశంసా పత్రాల మెమొంటోలను తెదేపా నాయకులు ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ధర్మవరం నియోజకవర్గానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని తెదేపాకు కంచుకోట ప్రాంతాలైన



కొన్ని నియోజకవర్గాలలో ధర్మవరం ఒకటని, ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎప్పటికీ కొదవ ఉండదని తెదేపా నాయకులు తెలియజేశారు.ఈ సందర్భంగా పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు అన్నింటిని నిర్దేశిత సమయంలో పార్టీ ఇచ్చిన టాస్కులను పూర్తిస్థాయిలో పార్టీ యాప్ లో అప్లోడ్ చేసిన యూనిట్ ఇన్చార్జిలకు బూత్ కన్వీనర్లకు రాష్ట్ర పార్టీ గుర్తించి ప్రశంసా పత్రాలను పంపిందని వాటిని ఈరోజు



కష్టపడిన కార్యకర్తలకు అందజేయడం జరిగిందని తెదేపా నాయకులు తెలియజేశారు. (ఉత్తమ కార్యకర్త)అవార్డులు అందుకున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ.. ఉత్తమ ప్రతిభా ప్రశంసా పత్రం రావడం ఆనందదాయకంగా ఉందని, కష్టపడ్డ కార్యకర్తలను తెదేపా నాయకత్వం గుర్తించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అవార్డు అందుకున్న నాయకులు,కార్యకర్తలు అన్నారు. నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, యువ నాయకుడు లోకేష్ ప్రోద్భలంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 72 వేల సభ్యత్వాలు నమోదుచేసి రికార్డు సృష్టించామని పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరెంత బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను నియోజకవర్గ వ్యాప్తంగా రెపరెపలాడిస్తామని ఈ సందర్భంగా(ఉత్తమ కార్యకర్త)అవార్డులు అందుకున్న తెదేపా నాయకులు,కార్యకర్తలు తెలియజేశారు.

# రాయదుర్గం టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధి పనులపై జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం రాయదుర్గం పరిధిలోని టెక్స్ టైల్ పార్క్ లో త్వరితగతిన గార్మెంట్ యూనిట్ల నిర్మాణము మరియు ఇతర అభివృద్ధి పనులపై జిల్లా స్థాయి కమిటీ సమావేశంను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాయదుర్గం టెక్స్ టైల్ పార్క్ లో ఇదివరకే ప్లాట్లు పొంది నేటికిని యూనిట్ల నిర్మాణం చేపట్టని (47) మంది యూనిట్ హెూల్డర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని, ఇది చివరి అవకాశంగా తెలియజేసి తమకు కేటాయించబడిన ప్లాట్లలో తక్షణమే యూనిట్లను నిర్మాణం చేసేలాగా జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారిని ఆదేశించారు. అదేవిధముగా ఇదివరకే అహుడా అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న (23) మంది యూనిట్ హెూల్డర్లను జనవరి మాసం చివరికల్లా అహుడా అనుమతులు పొందేలా మరియు టెక్స్ టైల్ పార్క్ లో యూనిట్లను తమకు కేటాయించిన ప్లాట్లలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదేవిదముగా టెక్స్ టైల్ పార్క్ లో ప్లాట్లు కేటాయించబడి యూనిట్ల నిర్మాణానికి ముందుకు రాని వారికి చివరి విడత నోటీసుల ద్వారా తెలియజేసి ప్లాట్లను రద్దు చేయాలని ఆదేశించారు. రద్దు చేసిన ప్లాట్లను ఇదివరకే జిల్లా స్థాయి కమిటీలో ఆమోదం పొందిన ధరకు నూతన ఔత్సాహికులకు కేటాయించవలసినదిగా తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి పి.వరప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి టి.శ్రీనివాస్ యాదవ్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగకుమార్, హ్యాండ్లూమ్స్ అభివృద్ధి అధికారి బసవరాజు, టెక్స్ టైల్ పార్క్ యూనిట్ సభ్యులు డి.ప్రసాద్, చమ్మా ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# బలవంతపు భూసేకరణను ఆపాలి

**-2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి -కరపత్రాలు విడుదల చేసిన నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పరిశ్రమల స్థాపన పేరిట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న బలవంతపు భూసేకరణను వెంటనే ఆపాలని ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంకుమార్, రైతు సంఘం ధనాపురం వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం భూసేకరణ చేస్తున్న గ్రామాలలో రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, బలవంతపు భూసేకరణ ఆపాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు పరచాలని, డిమాండ్ చేస్తూ రైతు ప్రజాసంఘాల నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గంలో పారిశ్రామిక అవసరాల కోసమని ఎన్.డి.ఏ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం మలుగూరు, చలివెందుల, రాచపల్లి, బాలంపల్లి, చెర్లోపల్లి, కొండూరు, లేపాక్షి ప్రాంతాల్లో, బలవంతపు భూసేకరణ చేస్తోందని, వెంటనే నిలుపుదల చేయాలన్నారు.2013 కేంద్ర భూ సేకరణ చట్టం ప్రకారం భూసేకరణ చేస్తున్న గ్రామాలలో సామాజిక ఆర్థిక, సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. భూసేకరణ చేసే గ్రామాలలో గ్రామసభలు జరపాలని, తేదీ, సమయం, ప్రదేశం గురించి ముందుస్తు సమాచారం ప్రజలకు తెలియజేసి గ్రామ సభల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాలలో 70 శాతం రైతుల ఆమోదంతోనే భూసేకరణ చేపట్టాలని కోరారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటుకు నాలుగింతలు నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ జీవో నెంబర్.259 ప్రకారం రెండింతలు, చెల్లించే నష్టపరిహారానికి, అంతే మొత్తానికి(100 శాతం) సొలీషియం కలిపి ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో ఒక ఎకరం రూ.25 లక్షల ధర ఉంటే దానికి రెండింతలు రూ.50 లక్షల అవుతుందని తెలిపారు. దీనికి సొలేషియం మరో రూ.50 లక్షలు కలిపి మొత్తం ఎకరాకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. గ్రామాలలో వ్యవసాయ కూలీలు తదితర వృత్తుల వారికి, నెలకు 2000 చొప్పున సంవత్సరానికి రూ.24 వేల ప్రకారం 20 సంవత్సరాలు చెల్లించాలని లేదా ఐదు నుండి ఏడు లక్షల వరకు నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు. భూసేకరణ చట్టానికి సంబంధించిన ఈ నిబంధనలు ఏవి పాటించకుండా, ఇటీవల అధికారులు ఆయా గ్రామాల్లోని సచివాలయాలలో ప్రభుత్వంనోటీసులు పెట్టడం భూసేకరణ చట్టానికి వ్యతిరేకంగా ఉందన్నారు. భూ సేకరణ చేస్తున్న గ్రామాలలో ప్రభుత్వం సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించాలని, భూసేకరణ చట్టం ప్రకారం గ్రామాల్లో గ్రామ సభలు జరిపి ప్రజాభిప్రాయాన్ని సేకరించాలి, రైతుల అంగీకారం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు ఒక ఎకరాకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, వ్యవసాయ కూలీలకు ఐదు నుంచి ఏడు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, రైతు సంఘం నాయకులు చలపతి, తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం నాయకులు రవి కుమార్, ఓ.పీ.డి.ఆర్ నాయకులు శ్రీనివాసులు, జలసాధన సమితి నాయకులు ప్రసాద్, రమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రాలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

**ఆలయ చైర్మన్ రమానందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**



ప్రజాభూమి, లేపాక్షి : శిల్పకళా రామంగా ప్రసిద్ధి పొందిన లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన రఘునాథ స్వామికి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు రఘునాథ స్వామికి అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు. చైర్మన్ కరణం రమానందన్ నేతృత్వంలో వేదమంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. మహా మంగళహారతి అనంతరం చైర్మన్ రమానందన్ ఉత్తర ద్వార ప్రవేశాన్ని ప్రారంభించారు. అదేవిధంగా పాత లేపాక్షి లో వెలసిన తిరుమల దేవర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని విశేష పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఉత్తర ద్వారా ప్రవేశాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా చోళ సముద్రం చౌడేశ్వరి దేవి ఆలయంలో రమామణి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కరణం రమానందన్ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. మండల పరిధిలోని బిసల మానేపల్లి రామాలయంలో, కల్లూరు చెన్నకేశవ స్వామి ఆలయంలో, పులమతి ఆంజనేయ స్వామి ఆలయంలో, కంచి సముద్రం రామాలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ




ముదిగుబ్బ, డిసెంబర్ 30: ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం టీడీపీ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముదిగుబ్బ మండలానికి చెందిన బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని నేరుగా అందజేశారు.

### లబ్ధిదారులు - మంజూరైన మొత్తం...

సహస్ర రూ.58,000, ఆదినారాయణ రూ.30,786, పుల్లా నాయుడు రూ.30,800, వనగాని రామకృష్ణ రూ.35,800, చెక్కులను కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ధర్మవరం పట్టణ టీడీపీ అధ్యక్షుడు పరిసే సుధాకర్, ముదిగుబ్బ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు, బాధితులకు అండగా నిలవడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రభుత్వ సహాయాన్ని అర్హులైన వారికి సకాలంలో అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## ఉత్తమ బూత్ కన్వీనర్లకు టీడీపీ ఘన సన్మానం





ముదిగుబ్బ, ప్రజాభూమి

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఎంపికైన ఉత్తమ బూత్ కన్వీనర్లకు ధర్మవరం టీడీపీ కార్యాలయంలో ముదిగుబ్బ మండల బూత్ కన్వీనర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, ముదిగుబ్బ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పాల్గొన్నారు. ముదిగుబ్బ మండల వ్యాప్తంగా ఉత్తమంగా పనిచేసిన 23 మంది బూత్ కన్వీనర్లకు రాష్ట్ర టీడీపీ తరఫున జ్ఞాపికలు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ సందేశాన్ని నాయకులు వివరించారు. పార్టీకి కార్యకర్తలే బలం అని, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్తమ బూత్ కన్వీనర్లుగా ఎంపికైన రాధమ్మ, నందకుమార్ నాయుడు, బుర్ర చంద్ర సేన, లింగార్జున, అబ్దుల్ రజాక్, గంగన్న, ధనుంజయ నాయుడు, రామ్మూర్తి, హేమలత భాయ్, ప్రతాప్, భాను ప్రకాష్, రామాంజనేయులు, రమేష్, అమరేశ్వర రెడ్డి, భాస్కర్, శివయ్య గోవర్ధన లక్ష్మీపతి మోహన్ నాయుడు, జెబీవుల, బాలకృష్ణ వీరందరికీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# మాతృ మరణాలపై సమీక్ష - వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.ఏ.ఉమామహేశ్వరరావు

ప్రజా భూమి, కడప సిటీ :

మంగళవారం ఆరోగ్యశాఖకా ర్యాలయంలో డాక్టర్ ఏ.ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన మాతృమరణాలపై సమీక్ష స మావేశం జరిగినది. ఆయన మాట్లాడుతూ ప్రతి హై రిస్క్ గర్భవతులను సకాలంలో గు ర్తించి వారిని తరచూ స్త్రీవాది నిపుణులకు చూపించాలని, ఒకవేళ సమస్య ఉంటే దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు చేర్పించాలని అన్నారు. గర్భవతి అయినది మొదలు మంచి పోషక విలువలు కలిగిన ఆహా రము తీసుకోవాలని, ప్రతిరోజు 8 గంటలు నిద్రపోవాలని, ప్రతి గర్భవతిని సాధారణ కాన్పు కో సం సిద్ధం చేయాలని, మూఢన మ్మకాలతో మూహోర్తలతో కా న్పులు చెయ్యరాదని, సాధ్య మైనంత వరకు సిజేరియన్ ఆ పరేషన్ జరగకుండా చూడాల ని తెలిపారు.స్త్రీ వ్యాధి నిపుణు లు డాక్టర్ నీలిమ మాట్లాడు తూ ప్రతి నెల గర్భవతికి రక్త పరీక్షలు,స్కానింగ్ పృసమా ప్రోగ్రాంలో చేయించాలని సూ చించారు.ఈ సమావేశంలో డా క్టర్. హిమ దేవి, డి.సి.హెచ్.స్, డాక్టర్.కిషోర్ అసోసియేట్ ప్రొ ఫెసర్ మెడిసిన్, డాక్టర్ సునీల్ అనేస్తిసియా,కల్లూరు పీహెచ్సి డాక్టర్ అర్చన,యూపీహెచ్సి డాక్టర్ సౌమ్య,ప్రైవేట్ హాస్పిట ల్ డాక్టర్స్, డి. పి. హెచ్. ఎన్ ఓ ఇంచార్జి, పి. శాంతి లత,డి. రమణమ్మ, హీయో బి సుబ్రమ ణ్యం108,సూపర్వైజర్లు, ఆరో గ్య కార్యకర్తలు,అంగన్వాడి కా ర్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.



# ఘనంగా వైకుంఠ ముక్కోటి ఏకాదశి వేడుకలు

## కన్నుల పండుగగా కళ్యాణోత్సవం

## వెంకటేశ్వరుడిని దర్శించుకుని,బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎంపీ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం ముక్కోటి ఏకాదశి వేడుకల ను ఘనంగా నిర్వహించారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ని ఉలిమెల్ల గ్రామ సమీపంలో కొండమీద వెలసిన వెలసిన శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఉలిమెల్ల గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు ఆలయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి గణపతి పూజ పంచామృతాభిషేకము నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ల కళ్యాణో త్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



**బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎంపీ :** మున్సిపాలిటీ పరిధిలోని ఉలివేండ్ల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ముక్కోట ముక్కోటి ఏకాదశి మహోత్సవం సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ముందుగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హాజరు కావడంతో ఉలిమెళ్ళ గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ నిర్వాహకులు చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కటిక గోపాల్ రెడ్డి, ఏ శ్రీనివాసులురెడ్డి, తులసి రామ్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, గంగన్న లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బండలాగుడు పోటీలను టెంకాయ కొట్టి ఆయన ప్రారంభించారు. ఇతర ప్రాంతాల నుంచి సుమారు 15 జతల ఎద్దు పోటీల్లో పాల్గొన్నాయి. గెలుపొందిన విజేతులకు మొదటి బహుమతి 50000 రూపాయలు,రెండో బహుమ తి 40000రూపాయలు, మూడో బహుమతి 30000 రూపాయలు బహుమతి పదివేలను విజేతలకు అందజేశారు. బండలాగుడు పోటీలను తిలకించేందుకు పులివెందుల ప్రాంతంలోని చుట్టు పక్క గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు భక్తుల కోసం ఆలయ నిర్వాహకు లు ఉలిమెళ్ళ గ్రామస్తులు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు.

## విద్యుత్ అధికారుల చేతివాటంతో గ్రామపంచాయతీ పై భారం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కలసపాడు మండలం తెల్లపాడు గ్రామంలో ఉండే ఆర్వో ప్లాంట్ విషయంలో విద్యుత్ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ గ్రామపంచాయతీ నిధులపై భారం తెస్తున్నారని మాజీ సర్పంచ్ రమణారెడ్డి ఆరోపించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ఆర్వో ప్లాంట్ ను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి గ్రామపంచాయతీ నిధులతో గాని ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయడం లేదని ప్రభుత్వాధికారులు నోటీస్ బోర్డ్ ఏర్పాటు చేసి ప్రైవేట్ వ్యక్తులు స్వాధీనం చేసుకున్నారన్నారు. ప్రైవేట్ వ్యక్తులు ఆర్వో ప్లాంట్ ను నిర్వహిస్తున్నప్పుడు గ్రామపంచాయతీ నుండి విద్యుత్ బిల్లు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించారు. ఈ ప్లాంట్ ను వ్యక్తిగతంగా స్వాధీనం చేసుకున్న వెంటనే గ్రామపంచాయతీ ప్రజల కోసం రెండు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. వీటికి సంబంధించి ఒక్కరోజు విద్యుత్ చెల్లింపు ఆలస్యమైన విద్యుత్ తొలగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. విద్యుత్ అధికారులు ఎందుకు ఈ విధంగా చేస్తున్నారనేది ప్రశ్నార్ధకంగా మారింది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు అందిస్తున్న మంచినీటిపై కూడా రాజకీయాలు చేస్తున్నారని ఆయన అన్నారు.. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేశామన్న ఆర్ఓ ప్లాంట్ కు ప్రత్యేక విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు.. ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నప్పుడు 18 నెలలుగా గ్రామపంచాయతీ ఎందుకు భారం మోయాలన్నారు. సుమారు 18 నెలలుగా అక్రమంగా వినియోగిస్తున్న పంచాయతీ మీటర్ ను తొలగించి సొంతంగా కొత్త డీడీ తీసి విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అలా జరగని పక్షంలో జిల్లా కలెక్టర్ ను ఆశ్రయిస్తామన్నారు.

## ఎస్టీ,ఎస్సీ హక్కులకు భంగం కలిగిస్తే ఉపేక్షించం



ప్రజాభూమి,పులివెందుల

ఎస్టీ ఎస్సీ హక్కులకు భంగం కలిగిస్తే ఉపేక్షించం అని అర్బన్ సీఐ సీతారామిరెడ్డి అన్నారు. మంగళ వారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బొగ్గుడు పల్లెలో సీఐ సీతారామిరెడ్డి డిప్యూటీ తాసిల్దార్ వెంకట్ రెడ్డి,ఆర్ ఐ షేక్షావల్లి, వీఆర్వోల తో కలిసి సివిల్స్ రైడ్స్ డే కు సంబంధం ఎస్టి,ఎస్సి కులాల వర్గానికి సంబంధించిన వారికీ ,వారికి సంబంధించిన హక్కుల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తున్నారని వారిని అడిగి తెలుసుకుని వారికి ఎటువంటి సహాయ,సహకారాలు రెవెన్యూ నుంచి గాని పోలీసు నుంచి అందిస్తూ అండగా ఉంటామని తెలియజేశారు. కులం, మతం, అంటరానితనం పేరుతో ఎవరైనా దుర్భాషాలాడితే కేసులు నమోదు చేసి విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో బాబు,వీఆర్ఏ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### - ఎస్సై.తిరుపాల్ నాయక్



ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై. తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక పట్టణంలోని గండి రోడ్డు, తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సైతిరుపాల్ నాయక్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. మద్యం సేవించి నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన కళాశాలలో ఎస్సీ రైతులకు వ్యవసాయ హార్టి మిల్లెట్, ఇన్పుట్స్ మెంట్స్ పంపిణీ



ప్రజాభూమి,పులివెందుల

స్థానిక ఉద్యానవన కళాశాల ఆధ్వర్యంలో పులి వెందుల, పరిసర గ్రామాలకు చెందిన షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) రైతులకు వ్యవసాయ ఇన్పుట్మెం ట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు బ్యాటరీతో నడిచే స్ప్రేయర్లుతో పాటు సూడోమోనాస్, ట్రైకోడెర్మా, ఫాస్ఫేట్ కరుగజేసే బ్యాక్టీరియా , అజోబోబాక్టర్, వేప కేక్, వేప నూనె తదితర ఇన్పుట్మెంట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డా. రామారావు, అసోసియేట్ డీన్, వ్యవసా య కళాశాల, పులివెందుల హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పోషక భద్రత, వాతావరణ మార్పులకు అనుగుణ మైన వ్యవసాయం, సుస్థిర వ్యవసాయ విధానాల్లో హార్టీ మిల్లెట్ల ప్రాధాన్యతను వివరించారు. అలాగే జీవ ఎరువులు ,జీవ ఆధారిత ఇన్పుట్ల వినియోగం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి, రసాయన ఎరువులపై ఆధారపడటం తగ్గుతుందని తెలిపా రు. అనంతరం ఆయన రైతులకు ఇన్పుట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అసోసియేట్ డిన్ డా. ఆర్. నాగరాజు హార్టీ మిల్లెట్లు పంట భూములు, వర్షాధారిత వ్యవసాయానికి ఎంతో అనుకూలమైన పంటలు అని పేర్కొన్నారు. ఉద్యానవన శాఖాధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆదాయం పెంపు, పోషక భద్రత సాధన, ఎండు భూముల వ్యవసాయంలో సుస్థిర సాగు విధానాల కోసం ఉద్యాన పంటలు, మిల్లెట్ సాగు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని వివరించారు.సహాయ ప్రొఫెసర్ డా. రమేష్ నాయుడు మాట్లాడుతూ జీవ ఎరువుల వాడకంతో నేలలో పోషకాల లభ్యత పెరిగి, సూక్ష్మజీవుల చురుకుదనం మెరుగవుతుందని, దీర్ఘకాలికంగా నేల సారాన్ని నిలుపుకోవచ్చని తెలిపారు. హార్టీ మిల్లెట్ సాగులో సమగ్ర పోషక నిర్వహణ పద్ధతు లు అవలంబించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమాలో డా.శరత్ కుమార్ రెడ్డి, డా. నాగల క్ష్మి, కార్యాలయ సూపరింటెండెంట్, ఏపీకోస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశేష అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి



ప్రజాభూమి, వేంపల్లె

ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని స్థానిక పట్టణంలోని కడప రోడ్డులో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని పత్తితో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించామని ఆలయ ఈఓ హనుమంతరావు తెలిపారు. ఆలయ అర్చకులు తిరుమల వేణు నేతృత్వంలో తెల్లవారుజామున సూర్యోదయానికి ముందే స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, తిరుప్పావై, కైంకర్యాలు, నక్షత్ర హారతులు, విశేష పూజలు నిర్వహించామన్నారు. భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. అనంతరం వైకుంఠ ద్వారాలకు పూజ చేసి భక్తులకు వైకుంఠ ద్వారం ద్వారా కలియుగ దైవం వెంకన్న దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనంతో మోక్షం లభిస్తుందని స్వామివారి దర్శనార్థం వేల సంఖ్యలో క్యూలో భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణంతో మారుమ్రోగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ పి. వెంకటరమణ, సభ్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం

### భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని నగిరిగుట్ట శ్రీశ్రీశ్రీ కోదం డరామస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తుల కు మంగళవారం అన్ని రకాల సౌకర్యాలతో ఏర్పాటు చేశారు . ఉత్తర ద్వార దర్శనంకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తీర్థప్రసాదాలు అందుకు న్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ మా ట్లాడుతూ ప్రతాప్ రెడ్డి, చంద్రమో హన్ రెడ్డి, చెన్నారెడ్డి, లు మాట్లాడుతూ ముక్కో టి ఏకాదశిని పురస్కరించుకొని భక్తులకు ఈ సంవత్సరం దర్శనాన్ని కలిగించడం జరిగిం దన్నారు. ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనాన్ని కలిగిస్తామన్నారు.



## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం కాలువ కట్ట తిరుమలగిరిలో వెలసిన శ్రీ లక్ష్మీదేవి గోదాదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడ మైనది మధ్యాహ్నం అన్నసంతర్పణ కూడా చేయడం జరిగినది భక్తులు సుమారుగా 3,000 మంది పైగా దేవుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు భక్తులు దేవుని దర్శించుకుని పులకించి పోయారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చాటకొండు సత్యనారాయణ టీచర్ ఆలయ ధర్మకర్త తిరుపేలయ్య మరియు ఆలయ అభివృద్ధి కమిటీ వారిచే నిర్వహించడం జరిగినది. పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం రెడ్డి నగర్ శ్రీ కోదండ రామాలయంలో మరియు శ్రీ లక్ష్మీ కాంతం దేవస్థానం నందు వైకుంఠ ద్వార దర్శనం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## ప్రపంచ తెలుగు మహాసభలకు పోరుమామిళ్ల వాసి కవి బొల్లు రామ్మోహన్ కి ఆహ్వానం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

ప్రపంచ తెలుగు మహాసభలకు పోరుమామిళ్ల వాసి పోరుమామిళ్లకు చెందిన బొల్లు రామమోహన్ కవి రచయిత ఉపాధ్యాయుడు కు తెలుగు మహాసభల నుంచి ఆహ్వానం అందినట్లు తెలిపారు వచ్చే ఏడాది జనవరి మూడు నాలుగు ఐదు తేదీల్లో గుంటూరులో తెలుగు మహాసభలు ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరగనున్నాయని చెప్పారు ఈ సందర్భంగా తెలుగు సాహిత్యంలో రాణిస్తూ ఉండడంలో ఈ అవకాశం వచ్చిందన్నారు తెలుగు భాషను ప్రతి ఒక్కరూ రక్షించుకోవాలని సూచించారు. పోరుమామిళ్ల భాషాభిమానులు, ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు

## వజ్ర కవచ గోవిందుడిగా దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి



ప్రజాభూమి, వేంపల్లె

ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని వేంపల్లి పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం (ఎద్దులకొండపై) గల శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి ఆలయంలో వజ్ర కవచ గోవిందుడిగా భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ ఈఓ హనుమంతరావు, చైర్మన్ పివి. రమణ లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో ఉదయాన్నే 4 గంటలకు స్వామి వారికి ఏకాంత అభిషేకం, తిరుప్పావై, కైంకర్యాలు, నక్షత్ర హారతులు, విశేష పూజలు నిర్వహించామన్నారు. అనంతరం వైకుంఠ ద్వారాలకు పూజ చేసి భక్తులకు వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో వృషశైలనాథుని రూపాన్ని ముగ్గు గా వేశారు. అది భక్తులను ఆకట్టుకుంది. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కడప పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన బొజ్జ అరుణ రాణిని సన్మానించిన ఎంపిటిసి కల్వకూరి రమణ



ప్రజాభూతి పోరుమామిళ్ల :

టీడీపీ కడప పార్లమెంటరీ జనరల్ సెక్రటరీగా నియమితులైన బొజ్జా అరుణరాణిని రంగసముద్రం ఎంపీటీసీ కలవకూరి రమణ నాయుడు పోరుమామిళ్లలోని వారి స్వగృహము నందు కలిసి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమం లో కలవకూరి రమేష్, పాపయ్య, చెరుకూరి కేశవ, గణేష్, పోరుమామిళ్ల మైనారిటీ నాయకులు షేక్ అన్వర్ బాష, నాయబ్, రాజేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక, పర్యావరణంపై అవగాహన అవసరం - ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర



ప్రజాభూమి, వేంపల్లె

ప్రతి విద్యార్థికి సామాజిక, పర్యావరణ అంశాలతో పాటు సామాజిక బాధ్య తపై అవగాహన అవసర మని స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. మంగళవారం జాతీయ సమైక్యత శిబిరం ద్వారా శిక్షణ పొంది వచ్చిన విద్యార్థి లక్ష్మి నరసింహ కి ప్రశంస పత్రం అందజేశారు. ఈనెల 22 నుంచి 28 వరకు హైదరాబాద్ లోని ఎంఎల్ఆర్ టెక్నాలజీ విద్యాలయంలో వివిధ సామాజిక అంశాలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపికై శిక్షణ పొందారు. వీటి పట్ల కళాశాల బృందం హర్షం వ్యక్తం చేశారు. అలాగే తాము నేర్చుకున్న ఆ సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ లు విద్యార్థిని తెలియజేశారు.

# రెండు నెలలుగా త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న ఒడ్డి కండ్రిగ గ్రామస్తులు

## అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని మహిళలు ఆవేదన

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం కోగిలి పంచాయతీ వడ్డీ కండ్రిగ గ్రామం ప్రజలు రెండు నెలలుగా త్రాగునీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారు.గ్రామంలో మంచినీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో మహిళలు,వృద్ధులు,చిన్న పిల్లలు ప్రతిరోజూ మైళ్ళ దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది.గ్రామ ప్రజలు పలుమార్లు అధికారులకు తమ సమస్యను తెలియజేసినా స్పందన లేకపోవడం ప్రజలను మరింత నిరాశకు గురిచేస్తోంది.అధికారులు కనీసం సమస్యను పరిశీలించిన దాఖలాలు లేవు అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేస్తూ,ఇకనైనా మాకు నీరు అందించాలి అని విజ్ఞప్తి చేశారు.మహిళలు మాట్లాడుతూ నీరు లేక జీవితం కష్టసాధ్యం అయింది అని అన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి మా గ్రామానికి ఇప్పించవలసిందిగా కోరుతున్నామని తెలియజేశారు అంతేకాకుండా మా బాధను వినకపోతే మేము ఆందోళనకు దిగుతాం అని హెచ్చరించారు.

# ఎస్‌టి కాలనీలో పౌర హక్కుల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం




రాగిపట్టు రాఘవయ్య ఎస్‌టి కాలనీ లో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధీర్ రెడ్డి, డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వార్డ్ మెంబెర్ గ్రామ సంఘం అధ్యక్షులు చెల్లమ్మ అధ్యక్షత వహించారు. కొన్ని శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం.జి.ఓ బసిరెడ్డి, సర్పంచ్ భర్త సుబ్రహ్మణ్యం, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ వార్డెన్ రాజా రమేష్, సీసీ హనుమంతు, పి.ఎస్.సునీల్ కుమార్, వీఆర్వో చలపతి, ఉపాధి హామీ టీ.ఏ పి.బి పురుషోత్తం, ఎఫ్.ఏ బాలరాజు, సంఘమిత్ర శ్రావణి, విఆర్ఏ లు, సమాచార హక్కుల చట్టం నియోజకవర్గం ఇంచార్జి రాగిపట్టు రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు. గిరిజన సీనియర్ సిటిజెన్, వార్డ్ మెంబెర్ గ్రామ సంఘం అధ్యక్షులు చెల్లమ్మను ఘనంగా సత్కరించారు. తహసీల్దార్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..పౌర హక్కుల ప్రాధాన్యతను, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పౌర హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సమస్యల పరిష్కారానికి అధికారులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని వారు సూచించారు. స్థానిక సమస్యలు త్రాగు నీరు, మురికి కాలువలు, శిదిలావస్తకు చేరిన పక్కా ఇళ్ల స్థానంలో మరల ఇళ్లు మంజూరు లాంటి సమస్యలను అధికారుల ద్రుష్టికి ప్రజలు తీసుకెళ్లారు...

# ఆబాక పంచాయతీ విభజనకు అన్ని గ్రామాల్లో తీవ్ర వ్యతిరేకత

ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం లోని ఆబాక పంచాయతీ విభజనకు ఆబాక సచివాలయం నందు గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో అధికారులు, ఆరు గ్రామాల ప్రజలు పాల్గొనగా.. గ్రామ సభలో పెద్ద పడవ కొమ్మినేనిపల్లి గ్రామాలను విడదీసి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటుకు ప్రతిపాదనల పై ప్రజాభిప్రాయం సేకరణ చేపట్టగా పెద్ద పడవ గ్రామానికి చెందిన 71 మంది పాల్గొనగా.. అందులో 8 మంది మాత్రమే ప్రత్యేక పంచాయతీకి మద్దతు తెలపగా మిగిలిన 63 మంది ఆబాక పంచాయతీలోనే కలిసి ఉంటామని విభజనకు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మొత్తం ఆరు గ్రామాలలో ఆబాక, మదరమిట్ట, అమలపాడు, జంగాలపల్లి, పెద్ద పడవ, గ్రామాల ప్రజలు కలిసే ఉంటామని తెలపగా ఒక్క కొమ్మినేనిపల్లి గ్రామం మాత్రమే కొత్త పంచాయతీ ఏర్పాటు మద్దతు తెలిపారు. దీంతో మెజార్టీ అభిప్రాయం ప్రత్యేక పంచాయతీ వద్దని తెలిపారు. పంచాయతీ అధికారులు మెజార్టీ సభ్యుల అభిప్రాయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. కొంత మంది రాజకీయ నాయకులు స్వార్థ బుద్ధితో అన్నదమ్ములాగ కలిసున్న ఆరు గ్రామాలను విడగొట్టాలని చూస్తున్నారు. గ్రామస్తులు తమ అసహనం వ్యక్తం చేశారు. ఆరు గ్రామాలు కలిసి ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని విడిపోతే అనేక సమస్యలు వస్తాయని ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పట్నం.రంగయ్య, ఉచ్చూరు జనార్ధన్, కిలివేటి.రమణయ్య, గ్రామస్తులు అన్నమేటి.సీనయ్య, నక్క.హరిబాబు, దాచేపల్లి కుమార్, మరియు ఆరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు...

## ఉపాధి హామీ బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని పలు గ్రామాలలో గత కొన్ని నెలలుగా గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేసిన పనికి వేతనం రాలేదని వాపోతున్నారు. ఈ సందర్భంగా..మాట్లాడుతూ.. ఎంజీఎన్ఆర్ఇఎస్ ను తాజాగా వి.బి.జి రామ్ జి గా..మార్చినా కూలీల జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలుగా కనీస వేతనం కూడా అందక పోవడంతో ఉపాధి కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పథకం కింద కష్టపడి పని చేసినా వేతనాలు ఖాతాల్లో జమ కావడంలేదని అధికారులు చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేదని కూలీలు వాపోతున్నారు. వేతనాలు ఆలస్యం కావడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని అప్పులు చేసి నిత్యావసరాలు కొనాల్సి వస్తోందని తెలిపారు. నూతన సంవత్సరం అలాగే సంక్రాంతి పండుగలు జరుపుకోవాలంటే తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేసి తమ కష్టాలకు పరిష్కారం చూపాలని కోరారు...

## శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా వైకుంఠ ముక్కోటి ఏకాదశి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం లోని చంద్రబాబు నాయుడు నగర్‌లో వెలసి ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నెలవల.సుబ్రహ్మణ్యం స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారులు స్వామికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల.సుబ్రహ్మణ్యంతో పాటు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కామిరెడ్డి రాజారెడ్డి, టిడిపి నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మైలారి.రాజశేఖర్, జలంధర్, కౌన్సిలర్ పి.చంద్రారెడ్డి, పలువురు నాయకులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వాకాడు మండల ప్రజల మనోభావాలను కించపరిచిన టిడిపి నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

గూడూరు నియోజకవర్గంలో కొన్ని సంవత్సరాల నుండి అన్నదమ్ములుగా ఉన్నటువంటి వాకాడు, చిట్టమూరు మండలాలను వేరు చేసిన ప్రభుత్వాలకు పాలాభిషేకం చేయడం సిగ్గుచేటు. గతంలో వైసీపీ ప్రభుత్వం గూడూరు ప్రజలను మోసం చేస్తూ వేరు చేస్తే ప్రస్తుతం వాకాడు మండలాన్ని విడ దీసి రాజకీయ మోసం చేయడం ప్రజల వ్యతిరేకతకు నిదర్శనం కాదా..గూడూరు నియోజకవర్గంలోనే వాకాడు, చిట్టమూరు మండలాలను ఉంచి అభివృద్ధి పనులను శ్రీకారం చుడితే ప్రభుత్వాలకు వ్యతిరేకత ఎందుకు వస్తుంది.. కొంత మంది రాజకీయ స్వలాభాల కోసం, స్వలాభ వ్యాపారాల కోసం ప్రజల బాగోగులు చూస్తారని నమ్మి ఓట్లేసినందుకు ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం కరెక్టా..? వాకాడు, చిట్టమూరు వేలమంది ప్రజలు నెల్లూరు జిల్లాలో కలపండి అని ర్యాలీలలో ధర్నాలలో పాల్గొనడం నాయకులకు కనపడలేదా.. అన్ని మండల ప్రజా నాయకులు విమర్శిస్తున్నారు...



# అందరూ చదివే విధంగా భగవద్గీత సిద్ధం

## -మల్లెంబాకం మునికృష్ణారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

పిల్లలు పెద్దలు తెలుగు తెలిసిన ప్రతి ఒక్కరు చదివే విధంగా భగవంతుని ముఖ పద్మముల నుండి వెలువడిన దివ్య గ్రంథమైన భగవద్గీత సిద్ధంగా ఉన్నాయని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా వచనములో బొమ్మలతో కూడిన హైందవి వారి సౌజన్యంతో తెలుగులో భగవద్గీతను ముద్రించటం జరిగిందని విద్యార్థి దశ నుంచే భగవద్గీతను చదవాలి. భగవద్గీతను ఆచరించాలనే ఉద్దేశంతో..ఈ ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక గ్రామంలో గీతా పారాయణం ప్రతి ఒక్క ఇంటిలో గీతా గ్రంథము, ప్రతి ఒక్కరికి గీత జ్ఞానము, అనే లక్ష్యంతోనే శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందన్నారు. కొత్త జీవితాన్ని ప్రారంభించాలనే ప్రతి ఒక్కరికి తన భవిష్యత్ గురించి కలలుగానే ప్రతి ఒక్కరికి తను నిర్ణయించుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలనుకునే వారికి నిజమైన సుఖం అంటే ఏమిటో తెలుసుకొని ఆనందించాలనుకునే ప్రతి ఒక్కరికి, మానవుని పుట్టుక మరణానికి కారణం తెలుసుకోవాలి అనే ప్రతి ఒక్కరికి భగవద్గీత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జీవితంలో తారసపడే ప్రతి సమస్యకు, భగవద్గీతచదవడం మొదలుపెడితే కచ్చితంగా సమాధానం దొరుకుతుందని తెలియజేశారు. నేను ప్రారంభించిన గీతా జ్ఞాన ప్రచార యజ్ఞానికి ప్రతి ఒక్కరు ఆశీర్వదించి నన్ను దీవిస్తారని కోరుకుంటూ..ప్రతి ఒక్కరికి పాదాభివందనాలు తెలియజేశారు...

## శ్రీకృష్ణ మందిర ఆలయంలో శ్రీకృష్ణ బాగావాణుడికి వైభవోపేతంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి – వరదయపాలెం



ఆలయాన్ని శోభాయమానంగా పుష్పాలంకణతో తీర్చిదిద్దిన గ్రామ పెద్దలు సుబ్రహ్మణ్యం యాదవ్ జయరామయ్య ధరణి యాదవ్ పాలగుంట రవి ఆధ్వర్యంలో ఉత్సవ వేడుకలు ప్రసాదాల పంపిణీ. భక్తులతో కిక్కిరిసిన ఆలయం క్యూలో స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు. బత్తులవల్లం లోని శ్రీ కృష్ణ ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయాన్ని శోభాయమానంగా పుష్పాలంకణతో తీర్చిదిద్ది స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకం, వేడుకలను శాస్త్రోక్తంగా చేపట్టారు. వేదపండితులు సుధాకర్ శర్మ, ఆధ్వర్యంలో పూజలు చేశారు. పాలగుంట రవి జయరామయ్య ధరణి యాదవ్ సుబ్రహ్మణ్యం యాదవ్ ఆధ్వర్యంలో భక్తులకి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయం భక్త జనం భక్తి శ్రద్దలతో నిండి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది...

# అదుపు తప్పిన భారీ ట్రాలీ లారీ..

## పొలంలోకి దూసుకెళ్లిన వాహనం



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని కాటూరు సమీపంలో మలుపు వద్ద భారీ ప్రమాదం తప్పింది. అదుపు తప్పిన భారీ ట్రాలీ లారీ రహదారిని విడిచి విద్యుత్ స్తంభాన్ని ఆనుకొని పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని భారీ క్రేన్ సహాయంతో లారీని పక్కకు తరలించారు. దీంతో రహదారి పై ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా వాహనాలను రాకపోకలు సగాయి. ఈ ప్రమాదానికి గల కారణాల పై పోలీసులు విచారణ చేపట్టారు...

## సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన సందర్భంగా తిరుమల



నందు వారికి సాదర స్వాగతం పలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం.వెంకట నరసింహులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు...

## వైకుంఠ ఏకాదశి భక్తులకు స్కాట్స్ అండ్ గైడ్స్ సేవలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్




వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీకాళహస్తిలోని శ్రీప్రసన్న వరదరాజుల స్వామి ఆలయం, తొండమనాడులోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి విచ్చేసిన భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సేవలందించారు. స్థానిక బాబుగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాల, ఆర్వీబిఎస్ ఉన్నత పాఠశాల, తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 60 మంది స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు భక్తులను క్రమ పద్ధతిలో క్యూలైన్లలో దర్శనానికి పంపడం, తాగు నీరు అందించడం వంటి సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు మహేంద్ర, మణి, విద్యాసాగర్, జయసింహ, గైడ్ కెప్టెన్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు...

## శ్రీనివాస మంగాపురంలో వైభవముగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు..!

### - వైకుంఠ ద్వారందర్శనముతో తరించిన భక్తులు..

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, వైకుంఠ ద్వార దర్శనం ద్వారా భక్తులు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.వేకువజామున ఉదయం 1:35 గంటలకు వైకుంఠ ద్వారంవద్దఅర్చకులుప్రత్యేక పూజలు చేసిభక్తులకుఉత్తర ద్వారంతెరిచి దర్శన



భాగ్యం కల్పించారు.దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు.ఆలయం చుట్టుపక్కల అన్ని వైపులా భక్తులతోకిటకిటలాడిన క్యూలైన్లు. రద్దీని దృష్టిలో ఉంచుకొని పోలీసులు, ఆలయ



అధికారులు ప్రత్యేక భద్రతా చర్యలుచేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణకు అదనపు బందోబస్తు ఏర్పాటుచేశారు.''గోవిందా.. గోవిందా..'' నామస్మరణలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, వైద్య సదుపాయాలు, శానిటేష న్ వంటి అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసిన టీటీడీ అధికారులు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు నేతి దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకొన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం భక్తుల భక్తి శ్రద్ధలతో కళకళలాడింది.

## లక్ష్మక్కకండ్రిగా గ్రామంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం లక్ష్మక్కకండ్రిగా గ్రామంలో శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, హరినామ స్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో పరవశించాయి. భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామి వారి కృపను పొందారు. మంగళవారం సాయంత్రం వేద పండితులచే సంకల్పం, కలశ పూజ, పుణ్యాహ వచనం, వేద పారాయణం నిర్వహించగా.. ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం విష్ణు సహస్రనామ జపం, గణపతి, నవగ్రహ, సుదర్శన హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో లక్ష్మక్కకండ్రిగా గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి పూజా



కార్యక్రమాలలో పరిసర గ్రామాల ప్రజలు చురుగ్గా.. పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. ఆలయాన్ని తరచూ సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులందరికీ తీర్థ, అన్న ప్రసాదాలు అందించారు...

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
బుధవారం 31 డిసెంబర్ 2025

# అభివృద్దే కూటమి ప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యం

- తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి
- కూటమి ప్రభుత్వం స్త్రీ పక్షపాత ప్రభుత్వం
- తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి





ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మితో కలిసి స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ఆంధ్ర రాష్ట్రం 20 సంవత్సరాల వెనక్కి వెళ్లిందన్నారు. పెట్టుబడుల రప్పించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ నిర్విరామంగా కృషి చేస్తున్నారని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాగ్నిజెంట్ వంటి కంపెనీల శంకుస్థాపన ద్వారా పెట్టుబడుల ఆంధ్ర రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి రాష్ట్రమంతట నూతన పట్టదారుల పాసు పుస్తకాలను అందిస్తున్న ఘనత సీఎం నారా చంద్రబాబు అని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలలోనే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించడం జరిగిందన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదు అని చేతల ప్రభుత్వం అని రుజువైందన్నారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకున్న దాఖలాలు లేవని కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి దాదాపు 4000 కి.మీ రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. టీచర్స్ పేరెంట్ మీటింగ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఉపాధ్యాలకు విద్యార్థుల చదువుల గురించి తెలియపరుస్తూ..ఈ కార్యక్రమాన్ని దేశంలోనే మొట్ట మొదటి సారిగా నారా లోకేష్ చేపట్టడం శుభ పరిణామం అని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా పరిశృతం కానీ శెట్టిపల్లి భూములను తాను తుడా చైర్మన్ అయిన 100 రోజుల్లో నారా చంద్రబాబు నాయుడు పరిష్కారం చూపించారని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా కడప లో మహానాడు నిర్వహించి చూపించిన ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ అని కొనియాడారు. తిరుపతి పార్లమెంట్ అధ్యాకురాలు పనబాక లక్ష్మి మాట్లాడుతూ.. తమది స్త్రీ పక్షపాత ప్రభుత్వం అని అన్నారు. మహిళలకు ఉచిత బస్, దీపం పథకం ద్వారా సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అమలు చేయడం ద్వారా అటు విద్యార్థులకు చదువునందిచడం. ఇటు రైతులకు మేలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్.సి మునికృష్ణ, తిరుపతి పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎ.యశ్వంత్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు...

# ఎన్నికల హామీ నిలబెట్టిన చంద్రబాబు ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేసిన కూటమి ప్రభుత్వం

- నెల్లూరు, తిరుపతి జిల్లాలకు సమన్యాయం
- చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు
- చిల్లకూరు, గూడూరు, కోట నెల్లూరులో వాకాడు, చిట్టమూరు తిరుపతిలో కొనసాగింపు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

తిరుపతి జిల్లాలో చిట్టమూరు మండలాన్ని కొనసాగించాలన్న ప్రజల ఆకాంక్షకు కూటమి ప్రభుత్వం ప్రతిస్పందించింది. ఈ నిర్ణయం వెలువడిన వెంటనే మండల అధ్యక్షులు, నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఎన్నికల హామీలను నిలబెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల మనసు గెలుచుకున్నారని అభినందనలు వెల్లువెత్తాయి.మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు తీసుకున్న ఈ నిర్ణయం కూటమి ప్రభుత్వానికి ప్రజల రుణపడి ఉండేలా చేసింది అని అన్నారు.ఆయనతో పాటు స్థానిక నాయకులు కూడా ఏకస్వరం వ్యక్తం చేస్తూ,ప్రజల వినతులను గౌరవించిన ప్రభుత్వం గొప్పది అని పేర్కొన్నారు.నెల్లూరు,తిరుపతి జిల్లాల మధ్య సమన్యాయం సాధించిన ఈ నిర్ణయం ప్రజా మన్ననలు పొందింది.గూడూరు నియోజకవర్గంలోని చిల్లకూరు,గూడూరు,కోట మండలాలు నెల్లూరులో కొనసాగుతుండగా,వాకాడు, చిట్టమూరు మండలాలు తిరుపతిలో కొనసాగించడం ప్రజల వినతులకు ప్రతిస్పందనగా భావించారు.భౌగోళిక దూరం, ప్రజల అనుబంధం పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల సౌలభ్యం, అభివృద్ధి దృష్ట్యా సరైనదని అభిప్రాయపడ్డారు.2024 ఎన్నికల సందర్భంగా గూడూరు ప్రజలకు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఇచ్చిన హామీలను సమన్వయంతో అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ప్రజలు ప్రశంసించారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల హృదయాలను గెలుచుకుంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల ఆకాంక్షలకు స్పందించిన నాయకుడిగా నిలిచారు. మంత్రి నారా లోకేష్ యువ నాయకుడిగా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు.కొండేపాటి గంగ ప్రసాద్ ప్రజల దైవ సమానుడిగ ప్రశంసలు అందుకున్నారు.గూడూరు శాసన సభ్యులు పాశి%శీ% సునీల్ కుమార్ ప్రజల కృతజ్ఞతలు పొందారు.చిట్టమూరు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ధన్యవాదాలు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్,గంగ ప్రసాద్,సునీల్ కుమార్ అని ఏకస్వరం వ్యక్తం చేశారు.ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేసిన కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందిన నిర్ణయం.ఈ కార్యక్రమంలో నెలమల్లి ముత్తురాజా, జనార్దన్ రెడ్డి, రాజేష్ రెడ్డి,చెంచురామయ్య, గుండు బోయిన కస్తూరయ్యా, ఆరూరి గిరి నాయుడు, మెరిగా మధు,మండల నాయకులు, మహిళలు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పా రామంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## జనవరి 1న సాంస్కృతిక కార్యక్రమాల సందడి




ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి శిల్పారామం తిరుపతి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే నూతన సంవత్సర వేడుకలు 2026ను ఈ ఏడాది జనవరి 1వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ వేడుకల్లో భాగంగా కోటి ఈవెంట్స్ ఐకాన్స్, డ్యాన్స్ షో సీజన్ – 2 వారి ఆధ్వర్యంలో పలు వినోద కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించనున్నాయి. ప్రముఖ జబర్దస్త్ కమెడియన్ రాజమౌళి కామెడీ స్కిట్స్, జూనియర్ బాలకృష్ణ, జూనియర్ కృష్ణ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. లైవ్ మ్యూజిక్ కాన్సెప్ట్, ప్రత్యేక క్లాసికల్ నృత్యాలు, మ్యాజిక్ షో, కె.వి ఈవెంట్స్ ప్రదర్శనలు, హరిత మేడం ప్రత్యేక ప్రదర్శనతో పాటు కోటి ఈవెంట్స్ టీమ్ వారి ఆకట్టుకునే కార్యక్రమాలు వేదిక పై సందడి చేయనున్నాయి. ఈ కార్యక్రమంలో బి.సుధాకర్, ఎ.వో, కె.ఖాదర్ వల్లి, తదితరులు పాల్గొన్నారు...

# నామాల కాలువ శ్రీవారికి విశేష పూజలు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని రామచంద్ర పురం మండలంలోని నామాల కాలువ గట్టుపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం నడవలూరు గ్రామానికి సమీపాన నామాల కాల్వ గట్టుపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం



పురస్కరించుకుని పాలు పెరుగు వెన్న నెయ్యి తేనె వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పలువురు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామ స్మరణతో మారుమ్రోగింది.

# శ్రీవరసిద్ధి వినాయక టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలు వితరణ



ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట

తిరుపతి జిల్లా రేణిగుంట రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్ కూడలి వద్ద శ్రీవరసిద్ధి వినాయక టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీవెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందంగా అలంకరించి యూనియన్ సభ్యులు మరియు భక్తులు కలసి ప్రత్యేక



పూజలు నిర్వహించారు. గత 12 సంవత్సరాలుగా ప్రత్యేక వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమలకు వెళ్లే భక్తులకు సేవ చేయడం వస్తుందని టాక్సీ యూనియన్ నాయకులు తెలిపారు ఉదయం నుంచే భక్తులకు అల్పాహారం మరియు మంచి నీళ్లను పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్నం భారీ ఎత్తున భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు సేవ చేయడం అదృష్టమని పేర్కొన్నారు. మీసేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు. చివరిలో అందరూ కలిసి గోవిందా గోవిందా అంటూ చేసిన నామస్మరణతో ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో మునిగిపోయింది...

# బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా.ఆనంద సమక్షంలో.. పవన్ రాయల్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా.ఆనంద్ ఆశీస్సులతో..శ్రీకాళహస్తి పట్టణంలోని బేరువారి మండపం వద్ద పవన్ రాయల్ జన్మదిన వేడుకలు అటహాసంగా కొనసాగాయి. యువతకు ఆదర్శంగా స్ఫూర్తిదాయకంగా పోలా ఆనంద్ కు నమ్మిన బంటు. పవన్ రాయల్, తన చుట్టూ ఉన్నటువంటి యువతకు ఎటువంటి ఆపద కలిగిన క్షణాలలో స్పందించే వ్యక్తిత్వం కలిగినటువంటి వ్యక్తి పవన్ రాయల్. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా.ఆనంద్ పాల్గొన్నారు. ఆయన



ముక్కోటి ఏకాదశి సందర్భంగా అత్యంత బిజీగా ఉన్నప్పటికీ పవన్ రాయల్ జన్మదిన వేడుకల్లో పాల్గొని యువతకు ఇలాగే అండగా ఉండాలని పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని ఆయన సూచించారు తదుపరి దుశ్యాలతో సత్కరించి ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రవి రాయల్, బిజెపి పట్టణ అధ్యక్షులు. భరత్ నాయుడు, వినోద్ రాయల్, చందు రాయల్, బాబి యాదవ్, నాని, కుమార్, తులసి, శీను, వినయ్ కుమార్, సదన్ కుమార్, రాజ్ మన రెడ్డి, యుగంధర్, కుటుంబ సభ్యులు తోటి స్నేహితులు తదితరులు పాల్గొన్నారు...

# ఇద్దరు వ్యాపారవేత్తల కోసం గూడూరు బలి?

## బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ ప్రధాన కార్యదర్శి, మిజూరు మాధవ్



ప్రజాభూమి ప్రతినిధి – కోట

గత ప్రభుత్వం చేసిన తప్పులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం సరిదిద్దుతుందని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోందని గూడూరును జిల్లాగా ప్రకటించాలని లేదా నెల్లూరులోనే కొనసాగించాలని గత 23 రోజులుగా ప్రజలు శాంతియుతంగా పోరాటం చేస్తున్నా.. పాలకుల్లో మాత్రం చలనం రావడం లేదు అని బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ ప్రధాన కార్యదర్శి, మిజూరు మాధవ్ అన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ గతంలో ఇచ్చిన హామీలు ఏమీ అయ్యాయి అని కేవలం ఇద్దరు వ్యాపారవేత్తల ప్రయోజనాల కోసం ఒకే కుటుంబంలా ఉన్న గూడూరును రెండు ముక్కలు చేయడం ఎంత వరకు సమంజసమని కోట, వాకాడు, చిట్టమూరు మండలాలను విడదీసి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడటం దారుణమని ఏ ఒక్క రాజకీయ నాయకుడు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయలేదని ప్రజలే స్వచ్ఛందంగా రోడ్ల పైకి వచ్చి ఉద్యమిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ఈ తరుణంలో విజయోత్సవ ర్యాలీలు, పాలాభిషేకాలు దేనికి సంకేతమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ఐదు మండలాలు ఒకటిగానే ఉండాలి..ఒక వేళ గూడూరును విడదీయాలని చూస్తే రాబోయే రోజుల్లో ఈ ఉద్యమం మరింత ఉగ్రరూపం దాల్చుతుందని మీజురు మాధవ్ హెచ్చరించారు...

# వైకుంఠ ఏకాదశి మహోత్సవం నందు కోలా ఆనంద్ దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ స్వగ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవైకుంఠనాథ స్వామీ వారి ముక్కోటి ఏకాదశి రోజున అంగరంగ వైభవంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



కోలా.ఆనంద్ శ్రీకాళహస్తీశ్వరా స్వామీ దేవస్థానం పాలక మండలి సభ్యురాలు కోలా. విశాలి నేతృత్వంలో తన స్వగ్రామైన కాట్రపల్లిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా..



అంగరంగ వైభవంగా పూజలు, కోలాటాల నడుమ పుర వీధుల్లో ఊరేగింపులు నిర్వహించి వచ్చిన భక్తులకు ప్రసాదాలు మరియు ప్రత్యేకించి భోజన వసతి కల్పించడం జరిగినది. భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకొని స్వామీ వారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నంద కుమార్, గవర్ల కృష్ణయ్య, కోలా గోవర్ధన్, గ్రామస్తులు మరియు బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు...

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్

వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా తొండమనాడులో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. ముందుగా మాజీ ఎమ్మెల్యే సతీమణి బియ్యపు.శ్రీవాణి రెడ్డి, కుమార్తె పవిత్ర రెడ్డి మనవడు దేవస్కంద రెడ్డి స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్రి సుదర్శన్ రెడ్డి, జై చంద్రారెడ్డి, నారాయణ, భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహేష్, సుబ్బానాయుడు కంద్రిగ వేణు, జయ కృష్ణ రెడ్డి, బలరాం, చంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు...

# యుటిఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

సిఐటియు కార్యాలయంలో మంగళవారం యుటిఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ 2026 క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. జిల్లా కోశాధికారి మోహన్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు. సంవత్సర కాలంలో ప్రభుత్వం ఇచ్చే జీవోలను పుస్తక రూపంలో అందించడం జరుగుతుందన్నారు. శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ వెంకట కృష్ణయ్య, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, సూర్య ప్రకాష్, జిల్లా కార్యదర్శులు హేమాంబరధరరావు, విజయశ్రీ, ఆడిట్ కమిటీ సభ్యులు శివకుమార్, దీపిక, గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు...



## భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో అటల్, మోడీ సుపరిపాలన



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

శత దినోత్సవ వేడుకలలో భాగంగా గూడూరు టూ టౌన్ లో ఉన్న శ్రీస్వర్ణాంధ్ర భారతి జూనియర్ కళాశాల నందు నిర్వహించిన సెమినార్, ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, గూడూరు టౌన్ బిజెపి మాజీ అధ్యక్షుడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, జిల్లా మాజీ కార్యదర్శి బిందు రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ నిరంజన్ రెడ్డి, రాష్ట్ర యువ మోర్చ అధికార ప్రతినిధి మనోజ్ కుమార్, గూడూరు మాజీ కో – కన్వీనర్ కుంట నరేంద్ర, బిజెపి కిసాన్ మోర్చ నాయకుడు ప్రకాష్ నాయుడు, టౌన్ కార్యదర్శులు నీలి ధనుంజయ, భార్గవ్, టౌన్ యువ మోర్చ శంకర్ మరియు శివ, చిట్టమూరు బిజెపి నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు అటల్ జీ గొప్పతనాన్ని భారతదేశానికి అతను చేసిన కృషిని, దూర దృష్టితో అటల్ జీ తీసుకున్న ఎన్నో నిర్ణయాలను గురించి తెలపడం జరిగింది...

## తలకోన నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### -ఈ ఓ రవీంద్రరాజు



ప్రజాభూమి ప్రతినిధి: యర్రావారిపాలెం.

2026 నూతనసంవత్సరవేడుకలకు తలకోనలో ఏర్పాట్లుపూర్తి చేసినట్లు ఈ ఓ రవీంద్రరాజు తెలిపారు. ఆలయం నిర్మాణం లో ఉన్నందున, బాలాలయం లో ఉన్న సిద్దేశ్వర స్వామి ని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకోవాలని తెలిపారు. నూతన సంవత్సరం రోజు తలకోన కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఈ ఓ రవీంద్రరాజు తెలిపారు. భక్తులకు తలకోన కు విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఈ ఓ తెలిపారు. యర్రావారిపాలెం ఎస్ ఐ విశ్వనాథ్ లోకేష్ మాట్లాడుతూ తలకోనకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తలకోన కు వచ్చే యువకులు ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ జాగ్రత్త చేయాలన్నారు. లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని జాగ్రత్త గా ఉండాలని తెలిపారు.

## మల్లం, పల్లంపర్తి, పేరంటాల మిట్టలో రీసర్వే నిర్వహించిన తహసిల్దార్ మళ్లీ నరేష్




ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మల్లం, పల్లంపర్తి, పేరంటాల మిట్ట గ్రామాల్లో జనవరి 2వ తేదీ నుండి భూముల రీసర్వే కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేశారు. గ్రామస్థులు అడిగిన ప్రతి సందేహానికి అధికారులు సమాధానాలు ఇచ్చి,భూములపై ఉన్న ధ్రువపత్రాలను రీసర్వే రోజున సర్వే టీంకి అందజేయాలని సూచించారు. ప్రజల హక్కులు పారదర్శకంగా రికార్డుల్లో ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హామీ ఇచ్చారు. ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ప్రత్యేక ర్యాలీ నిర్వహించబడింది. గ్రామ వీధుల్లో నినాదాలతో ఊరంతా ఉత్సాహభరితంగా మారింది. రైతులు,గ్రామస్థులు తమ భూములపై స్పష్టత పొందబోతున్నారన్న ఆనందంతో సభలో పాల్గొన్నారు. ఈ రీసర్వే ద్వారా భూముల వివాదాలకు తెరపడనుందని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల హక్కులు కాపాడే దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. పారదర్శక రికార్డులు ప్రజల న్యాయం అనే నినాదంతో ముగిసిన ర్యాలీ,గ్రామస్థులలో నూతన ఆశలు నింపింది. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ మళ్లీ నరేష్, సర్వేయర్ వెంకటేశ్వర్లు, రఘు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు అరికట్టాలి




ప్రజాభూమిప్రతినిధి – నగరి

బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టాలని ఆర్డీవో అనుపమ అన్నారు. మంగళవారం మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా వెలుగు సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టడానికి అన్ని విభాగాలు సంయుక్తంగా పనిచేయాలన్నారు. గ్రామస్థాయిలోను, పట్టణ ఎక్కడ బాల్యవివాహం జరుగుతున్నట్లు తెలిసినా అది ఏదో ఒక విభాగానికి సంబందించిన అంశమని మిగిలినవారు వదలి పెట్టకూడదన్నారు. అందరూ కలిసి ఆ వివామాలను అడ్డుకోవవాలన్నారు. పురోహితులు, ఫాదర్లు, మతపెద్దలు ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే వారిపై చర్యలు తప్పదన్నారు. వారు వివాహాలు చేసే సమయంలో వయస్సు పరిగణలోకి తీసుకొని నిర్వహించాలన్నారు. అలాగే విద్యార్థులకు చాక్లెట్లు, మిఠాయిల రూపంలో విక్రయించే డ్రగ్స్‌ను గుర్తించి వాటిని వాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ కోఆర్డినేటర్ నిర్మల, జిల్లా శిశుసంక్షేమ అదికారి సుబ్రమణ్యం, వన్‌స్టాప్ అడ్మిన్ చందూరాణి, పోనిక్ శివశంకర్, సీడీపీవో ఇందిరా ప్రియదర్శిని, నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## డక్కిలి మండలంలో విద్యుత్ అంతరాయం

ప్రజాభూమి ప్రతినిధి డక్కిలి

తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో 33/11కె వి డక్కిలి సబ్ సస్టేషన్ నందు విద్యుత్ అంతరాయం ఉందని ఎ,ఈ అశోక్ తెలియజేశారు. 33/11కె వి డక్కిలి సబ్ సస్టేషన్ నందు కొత్త బ్రేకర్ నిర్మాణ పనుల కారణంగా ఉదయం 7: 30 గంటల నుండి 10:30 వరకు తాత్కాలిక విద్యుత్ అంతరాయం ఉంటుందని డక్కిలి మండలం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్ అశోక్ తెలియజేశారు. కాబట్టి డక్కిలి మండల ప్రజలందరూ వారి గృహ అవసరాల నిమిత్తం నీటిని నిల్వ చేసుకోవాల్సిందిగా తెలియుజేశారు. డక్కిలి మండల ప్రజలు అందరూ కూడా సహకరించవలసినదిగా తెలియచేశారు.



## పాశం సునీల్ కుమార్ కు గూడూరు ప్రజలు రుణపడి ఉంటారు - అడ్డగోలు విభజనకు ఫుల్ స్టాప్

ప్రజాభూమి ప్రతినిధి – కోట



గూడూరు నియోజకవర్గ ప్రజలు శాసన సభ్యులు పాశిం.సునీల్ కు రుణపడి ఉంటారని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా..గూడూరు నియోజకవర్గంను నెల్లూరులో కలపాలంటూ..ప్రజల నుంచి వచ్చిన ఆందోళన, నిరసన నేపథ్యంలో ప్రభుత్వము గూడూరు నియోజకవర్గంలోని గూడూరు, కోట, చిల్లకూరు, మండలాలను నెల్లూరు జిల్లాలో కలుపుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్ణయాన్ని హర్షిస్తూ కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పలగాటి.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కోట గాంధీ బొమ్మ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, గూడూరు శాసనసభ్యులు పాసిం సునీల్ కు పాలాభిషేకం నిర్వహించారు.



ఈ సందర్భంగా టిడిపి నాయకులు పలగాటి భాస్కర్ రెడ్డి, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, జలీల్ అహ్మద్ తదితరులు మాట్లాడుతూ.. 2022లో నాటి వైసిపి ప్రభుత్వం జిల్లాలను అశాస్త్రీయంగా విభజించి ప్రజలను ఇబ్బందుల పాలు చేసిందన్నారు. ఈ క్రమంలో గూడూరును తిరుపతి జిల్లాలో కలపడంతో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారన్నారు. 2024 ఎన్నికల ప్రచారంలో యువగలం పాదయాత్రలో భాగంగా నాడు నారా లోకేష్ కోట గాంధీ బొమ్మ వద్ద గాంధీజీ సాక్షిగా గూడూరును నెల్లూరులో కలుపుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గూడూరు శాసన సభ్యులు పాసిం.సునీల్ కుమర్ అసెంబ్లీలో అనేక మార్లు గూడూరు ను తిరుపతి నెల్లూరు జిల్లాలో కలపాలని ముఖ్యమంత్రిని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ఆ మేరకు 28వ తేదీ జరిగిన మంత్రివర్గ సమావేశంలో గూడూరు, కోట, చిల్లకూరు మండలాలను నెల్లూరు జిల్లాలో కలపాలని మంత్రివర్గం నిర్ణంచిందన్నారు. ఇది ఎమ్మెల్యే పోరాట ప్రతిమకు నిదర్శనం అన్నారు. ప్రజాభిప్రాయానికి కట్టుబడి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పలగాటి.భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు జలీల్ అహ్మద్, ఎంపీటీసీ షేక్ షంశుద్దీన్, మొబీన్ భాష, ఉప సర్పంచ్ ఉగాది భాస్కర్, సిద్ధపరెడ్డి పోలమ్మ, పల్లె ముల్లు.వెంకటకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు మురళి, సుహాసిని, కందల.బాలకృష్ణ యాదవ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## వైకుంఠవాసా.. గోవిందా నమోనమామి

### వైకుంఠద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

ప్రజాభూమిప్రతినిధి – నగరి

మండలంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. పట్టణ పరిధిలో టీటీడీ ఆధీనంలోని కరియమాణిక్యస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం ఐదు గంటల నుంచే భక్తులు క్యూలైన్లో బారులు తీరారు. వైకుంఠ ద్వారం నుంచి వచ్చే శ్రీదేవి, భూదేవి సమేత కరిమాణిక్యసామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వైకుంఠ ద్వారంలో ప్రవేశించి తరించారు. ఈ సందర్భంగా ఆలయంలో చేపట్టిన పూల అలంకరణలు, స్వామి అలంకరణలు భక్తులను అమితంగా ఆకట్టుకున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరడంతో స్వామి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేశారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు వెంకటరమణ, గుణశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. పలువురు భక్తులు ఆలయం వెలుపల అన్నదానం చేశారు. స్వచ్ఛంద సేవాసంస్థలు, స్కౌట్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, మున్సిపల్ శాఖ అధికారులు, ఆలయ సేవా సభ్యులు, పోలీసులు భక్తుల నియంత్రణ చర్యలు చేపట్టారు. 30 వేలకు పైగా భక్తులు కరియమాణిక్య స్వామిని దర్శించుకున్నట్లు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. రాజీవ్ నగర్ కొండపై ఉన్న షిర్డీ సాయి దివ్యదామంలోను వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయంలో వైకుంఠద్వార దర్శనం కల్పించారు. కీళపట్టు వెంకటేశ్వర స్వామి ఆలయం పుష్పశోభితమైంది. ఆలయమంతా పుష్పాలతో అలంకరించారు. వెంకటేశ్వరస్వామికి దేవేరులకు ప్రత్యేక అలంకరణలు చేయగా వేకువజామునుంచి భజనలు చేస్తూ భక్తులు దర్శించుకున్నారు. తెరణి గ్రామంలో అతిప్రాచీన దేవాలయమైన వైకుంఠనాథస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించి గరుడ వాహన సేవ నిర్వహించారు. టీటీడీ ఆధీనంలోని బుగ్గ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలోని ప్రయాగ మాదవస్వామిని, సత్రవాడలో కరివరదరాజ ఆలయంలోని కరివరద రాజ స్వామిని భక్తులు భారీ సంఖ్యలో దర్శించుకున్నారు. కరియమాణిక్య స్వామి ఆలయం వద్ద పట్టణ పరిధికి చెందిన భక్తులు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయం వెలుపల వారు ప్రసాదాలను పంపిణీ చేశారు. పట్టణ పరిధిలోని ప్రసన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో ఏకాదశిని పురస్కరించుకొని చేసిన అలంకరణలు భక్తులను అబ్బురపరిచాయి. మూలవిరాట్ ఆంజనేయ స్వామికి చేసిన అలంకరణ, సీతారామ లక్ష్మణులకు చేసిన అలంకరణ పలువురిని అబ్బురపరచింది. పాతభజన గుడి వీధిలోని శ్రీరామాలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## చిట్టమూరు మండలం తిరుపతిలో చిట్టమూరును కొనసాగించడం పై హర్షం

### ఎన్నికల హామీలు అమలు చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదములు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



తిరుపతి మరియు నెల్లూరు జిల్లా లకు సమన్యాయం చేసేందుకు ప్రయత్నించిన మా నాయకులు దైవ సమానులు కొండేపటి.గంగా ప్రసాద్ కి మరియు గూడూరు శాసన సభ్యులు పాశం.సునీల్ కుమార్ కి చిట్టమూరు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వానికి చిట్టమూరు ప్రజలు రుణపడి వుంటారు అని గణపర్తి.కిషోర్ నాయుడు అన్నారు. ప్రజాభీష్టం మేరకు రాష్ట్రంలో జిల్లాల మార్పులు చేర్పుల్లో భాగంగా కూటమి ప్రభుత్వం చిట్టమూరును తిరుపతిలో కొనసాగించడం సరైందేనని తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు. భౌగోళికంగా దూరం కావడం నెల్లూరుతో విడదీయరాని అనుబంధమున్న గూడూరు నియోజకవర్గంలోని చిల్లకూరు, గూడూరు, కోట మండలాలను నెల్లూరులో కొనసాగిస్తూ.. వాకాడు, చిట్టమూరు మండలాలను తిరుపతిలో కొనసాగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రజల నుండి వచ్చిన వినతులను పరిశీలించి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజా మన్ననలు అందుకుందన్నారు. 2024 ఎన్నికల సందర్భంగా గూడూరు ప్రజలకు చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబులు ఇచ్చిన హామీలను సమన్వయంతో సమన్యాయం చేసి అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. గూడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు సౌకర్యాలు, ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి, నారా లోకేష్ బాబు, కొండేపాటి గంగ ప్రసాద్, గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ కు మరియు కూటమి ప్రభుత్వంనికి ధన్యవాదాలు తెలియజేశారు...

## టిప్పర్ ఢీ కొని యువకుడు మృత

### వృత్తికి టిప్పర్ అతివేగమే అని స్థానికులు ఆరోపణ



ప్రజాభూమిప్రతినిధి – నగరి

మండలంలోని ఏడుగట్లు గ్రామంలో కేశవ రాజకుప్పం మలుపు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరువళ్లూరు జిల్లా, పళ్లిపట్టు తాలుకా గొల్లాల కుప్పంకు చెందిన తండ్రి రవి .తల్లి చిన్న పాప, కుమా రుడు చెంచుగాన్ (29) మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చెంచు గాన్ తమిళ నాడు పొన్‌పాడిలోని టీ ఐ ప్రైవేటు కంపెనీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఇతని భార్య చాముండేశ్వరి తిరుపతిలోని ఒక ప్రైవేటు కంపెనీల్లో పనిచేస్తూ అమ్మగారి ఇంట్లో ఉంటోంది. నూతన సంవత్సర వేడుకలను తిరుపతికి వెళ్లి భార్యతో కలిసి జరుపుకునేందుకు ఇంటి వద్ద పండించిన కూరగాయలను తీసుకొని మంగళవారం యదావిధిగా కంపెనీకి ద్విచక్రవాహనంలో బయలుదేరాడు. పని ముగించుకొని తిరుపతికి వెళుతున్నట్లు తల్లికి చెప్పి వచ్చాడు. కంపెనీకి వెళ్తూ మార్గమధ్యంలో కేశవరాజకుప్పం మలుపు వద్ద టిప్పర్ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. టిప్పర్ వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టడంతో చెంచుగాన్ అక్కడికక్కడే మృతిచెందాడు. టిప్పర్ డ్రైవర్ పరారయ్యాడు. కాగా చెంచుగాన్‌కు పిల్లలు లేరు. తల్లిదండ్రులకు చెంచుగాన్ ఒక్కగానొక్క కుమారుడు, కుటుంబానికి అతనే ఆధారం. కొడుకు మరణవార్తవిని సంఘటనా స్థలానికి చేరుకున్న తల్లితండ్రులు మృతదేహాన్ని చూసి కుమిలిపోయారు. వారితో పాటు వచ్చిన బంధువులు కంపెనీలో పనిచేస్తున్న తన మిత్రులు ప్రమాదానికి కారణం తెలుసుకొని ఆగ్రహానికి లోనయ్యారు. డ్రైవర్ పరారి కావడంతో ఎవరూ సమాధానం చెప్పకపోవడంతో తమకు న్యాయం జరిగేంతవరకు అక్కడ నుంచి కదిలేది లేదంటూ భీష్మించుకు కూర్చున్నారు. టిప్పర్ యజమానులు వచ్చి కుటుంబ సభ్యులతో మాట్లాడడంతో పోస్టుమార్టం నిమిత్తం నగరి ఏరియా ఆసుపత్రికి తరలించారు

## దివ్యాంగులకు అన్నదానం



ప్రజాభూమిప్రతినిధి – నగరి

పట్టణ పరిధిలోని శిరీడ్స్ దివ్యాంగుల పాఠశాల లో కన్స్యూమర్స్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ మేఘవర్ణం అన్నదానం చేశారు. మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలకు చేరుకున్న ఆయన విద్యార్థులు అందరికీ అన్నదానం చేసి వారి మధ్య ఏకాదశి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, శిరీడ్స్ నిర్వాహకులు పాల్గొన్నారు. కరియమాణిక్య స్వామి ఆలయం వద్ద పట్టణ పరిధికి చెందిన భక్తులు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయం వెలుపల వారు ప్రసాదాలను పంపిణీ చేశారు.

## జిల్లా కోర్టు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ కొరకు భూముల పరిశీలన

### ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ఆర్ డి ఓ రామ్మోహన్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



జిల్లా కోర్టు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ కొరకు దామినేడు వద్ద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూములను ఇంచార్జ జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ఆర్ డి ఓ రామ్మోహన్, రెవెన్యూ, నీటిపారుదల, ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. జిల్లా కోర్టు కాంప్లెక్స్ మరియు స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధితో పాటు చుట్టూ పక్కల గల ప్రాంతాల అభివృద్ధి కొరకు చేయాల్సిన ప్రణాళికలపై అధి కారులతో చర్చించారు. ఈ ప్రతిపాదిత రహదారికి సమీపంలో ఉన్న ఇతర భూములన్నింటికీ అవకాశం కల్పించడం కోసం 30 మీటర్ల రహదారి నిర్మాణానికి సంబంధించిన దామినేడు మాస్టర్ ప్లాన్ రోడ్డు అలైన్‌మెంట్‌ను పరిశీలించి త్వర్గా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషనర్ వెంట తుడా సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ.రవీంద్ర,.పి.ఓ. దేవి కుమారి,ఈ.ఈ. శివారెడ్డి,రూరల్‌తహసీల్దార్ జనార్దన్‌రాజు ఉన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేదు:



ప్రజా సమస్యలను పరిష్కరించడానికె కూటమి ప్రభుత్వం ధ్యేయమని ప్రజా దర్బార్ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. మంగళవారం సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ మరియు తహసిల్దార్ రాజశేఖర్ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై మొత్తం 139 మంది అర్జీలు సమర్పించారు. ఇందులో ఇంటి స్థలాలు మరియు భూ సమస్యలపై 110 మంది అజ్జిదారులు అర్జీ సమర్పించగా కొత్త పెన్షన్ల కొరకు 26 మరియు బోర్లు మురుగునీటి కాలువలకు సంబంధించి మూడు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించి సుస్థిర పాలనను అందజేయాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వినుతలు అందించిన ప్రతి ఒక్కరి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన నాయకులు సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మండలంలో ఐదుగు బలహీన వర్గాలకు చెందిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, అనుభవంలో ఉన్న సాగు భూములకు పట్టాలు అందించే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని తెలిపారు. అలాగే గ్రామాలలోని భూ సమస్యలు, స్మశానానికి దారి, నీటి బోర్లు, సీసీ రోడ్లు నిర్మించాలని తెలిపారు. ఇదివరకే పలు గ్రామాలలో కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా సిసి మరియు లింక్ రోడ్లు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను మండలంలో చేపట్టిందన్నారు. ఇప్పటికే వి ఆర్ కండ్రిగ నాగలాపురం రోడ్డు మరియు జడేరి రోడ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభమైందన్నారు. మరికొన్ని రోజుల్లో చిన్నపాండూరు టు నాగలాపురం రోడ్డు భూమి పూజ చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే కొత్త పెన్షన్స్, నిరుపేదలకు ఇంటి తరాలు కేటాయించి పక్కా గృహాల నిర్మాణం ఉంటే పలు సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి అర్జీ దారి నుండి వినతులు స్వీకరించి సత్వరమే పరిష్కరించవలసిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు మండల ఎంఈఓ రవి, ఎంఈఓ టు మరియు పలు శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఆరు లక్షల వ్యయంతో కూడిన సత్యవేడు మండలంలోని వి ఆర్ కండ్రిగ సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ క్రమంలో సత్యవేడు లోని నరసరాజు అగ్రహారం వద్దనున్న విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. తదనంతరం సత్యవేడు-మదనపల్లి ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించారు. గత కొద్దిరోజులుగా ఈ బస్సు సర్వీసు ఆగి ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవ తీసుకొని బస్సు సర్వీసును మరల ప్రారంభించడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# దళిత, గిరిజనులకు ఇంటి పట్టాలు ఇప్పించండి -ఎమ్మెల్యేకు సిపిఎం విజ్ఞప్తి

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



సత్యవేడు మండలంలోని అంబాకం, పేరడం, వా నెల్లూరు గ్రామాలలోని దళితులకు, గిరిజనులకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు సత్యవేడు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు %c%సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శిదాసరి జనార్దన్, సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్, అరుణాచలం ఆధ్వర్యంలో దళిత గిరిజనుల చేత ఎమ్మెల్యేకి అర్జీ ఇప్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి దళితులు గిరిజనులు ఇంటి స్థలాల కోసం ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇస్తున్నట్లు ప్రకటించింది గాని ఆచరణలో ఇంతవరకు ఎక్కడ ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇంటి స్థలం కుటుంబానికి మూడు సెంట్లు, మంజూరు చేసి ఐదు లక్షల రూపాయలతో పక్కా ఇల్లు కూడా మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యే ఆదిమూలం కు విజ్ఞప్తి చేశారు. పేరడం దళిత గిరిజనులకు సాగులో ఉన్నప్పటికీ అనుభవంలో ఉన్నప్పటికీ సాగుభూమి, ఇంటి పట్టాలు ఇవ్వలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దళితులు ఇంటి స్థలాలు కొరకు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా కూడా అధికారులు స్పందించడం లేదని తెలిపారు. తక్షణమే ఈ గ్రామాల్లో ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆదిమూలం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకుల కృష్ణయ్య భాస్కర్ అమూల్ రోస్లిన్ కొల్లాపూర్ లక్ష్మి సుశీల అరుల్ మహేంద్ర బాబు డి దేవాన్, మిన్నల తదితరులు పాల్గొన్నారు.

# సత్యవేడు రెవెన్యూ డివిజన్ కేటాయించకపోవడం దారుణం

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శుల సభ్యులు దాసరి జనార్దన్



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలలో మండలాల చేరిక మరియు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు వంటి మార్పులతో కూడిన జాబితాకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో తిరుపతి జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గానికి అన్యాయం జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శుల సభ్యులు దాసరి జనార్దన్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో కొన్ని మండలాలు చేరినప్పటికీ రెవెన్యూ డివిజన్ సంఖ్య పెంచకపోవడం వల్ల రెవెన్యూ డివిజన్ లపై భారం పెరగడం తప్ప ప్రజలకు సకాలంలో పనులు జరగవని తెలిపారు. ప్రభుత్వం నిన్నటిది కొత్త జిల్లాలు ప్రకటించిన నేపథ్యంలో 28 మండలాలు ఉన్న చిత్తూరు జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్లో 30 మండలాలు ఉన్న నంద్యాల జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్లను కేటాయించి 36 మండలాలున్న తిరుపతి జిల్లాలో కేవలం 3 రెవెన్యూ డివిజన్లే కొనసాగించటం బాధాకరమన్నారు. జిల్లాలో అధికార పార్టీ నాయకుల ఉదా సేన వైఖరి వల్ల మరో రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటును కోల్పోవలసి వచ్చిందన్నారు. కోడూరు నియోజకవర్గం పూర్తిగా గూడూరు నియోజకవర్గంలోని రెండు మండలాలు తిరుపతి జిల్లాలో కలిసినప్పటికీ రాష్ట్రంలో అతిపెద్ద జిల్లాగా తిరుపతి అవతరించినప్పటికీ కేవలం 3 రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించడం దారుణమన్నారు. ప్రజలకు రాజకీయ నాయకులకు అధికారులకు పరిపాలన సౌకర్యం కొరకు సత్యవేడు కేంద్రంగా మరో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# చేనేత వస్త్ర ప్రదర్శన

## -చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



తిరుపతిలోని డి వి ఆర్ కళ్యాణ మండపంలో జరుగుతున్న చేనేత వస్త్ర ప్రదర్శనను మంగళవారం చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా చేనేత జోలి శాఖ సహాయ సంచాలకులు ఆర్ రమేష్ మాట్లాడుతూ చేనేత వస్త్ర ప్రదర్శన డిసెంబర్ 25 నుండి జనవరి 7 వరకు హాత్ కార్ఫ్ మేళ జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ చేనేత ఉత్పత్తులతో పాటు మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ మొదలైన రాష్ట్రాల విశిష్ట చేనేత ఉత్పత్తులు ఈ ఎగ్జిబిషన్లో ప్రదర్శిస్తున్నారన్నారు. వెంకటగిరి, అంగర, ఉప్పాడ, మాధవరం, పొందూరు, చీరాల, మంగళగిరి, సిల్క్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ తో పాటు చందేరి సిల్క్స్, బెనారస్ కాటన్, పోచంపల్లి టై అండ్ డై, ఒంగోలు సెట్టింగ్, వరంగల్ కార్పొరేట్, భాగల్పూర్ చీరలు, కాశ్మీర్ చేనేత ఉత్పత్తులు కలంకారి, కొండపల్లి, మొదలైన హస్త కళలు ప్రత్యేక ఆకర్షణ నిలవనున్నాయన్నారు. వస్త్ర ప్రదర్శనలోని స్టాల్స్ లో ఉండను వస్త్రాల నాణ్యత చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖ రాణి ప్రశంసించడం జరిగిందన్నారు. ఈ ఎగ్జిబిషన్ను సందర్శకులు విరివిరిగా దర్శిస్తున్నారన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి...

## - ఆలయాలన్నీ భక్తులతో కిటకిట

ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పిచ్చాటూరు మండలం లో తెల్లవారుజామున నుంచే ఆలయాల వద్ద భక్తులతో కిటకిటలాడింది వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కృపకు నోచుకున్నారు. సిద్ది రాజు కండ్రిగ లో శ్రీ లక్ష్మి గణపతి హనుమంతేశ్వర ఆలయంలో ఉదయం నుంచే





వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. స్వామివారికి విశేష పూజలు, భజనలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. రాత్రి జాగరణ కార్యక్రమం భక్తి పరవశంతో సాగింది. ఈ ఏర్పాట్లను ఆలయ ధర్మజ్యోతి రాజు పర్యవేక్షించగా, ఉభయదారులుగా దొరత్ వర్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అదేవిధంగా గోవర్ధనగిరిలోని శ్రీకృష్ణ భజన మందిరం ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాధా రుక్మిణి సమేత శ్రీకృష్ణునికి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారి సేవలో భక్తులు తరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. గోవర్ధనగిరిలోని వెంకయ్య స్వామి ఆలయంలో కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓబుల్ రాజు కండ్రిగలో కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. భక్తులు పాల్గొని స్వామివారి దర్శనంతో పుణ్యఫలాన్ని పొందారు. గ్రామ ప్రజలకు ప్రసాద వితరణ చేశారు. స్వామివారి కృపతో ప్రజలందరికీ శాంతి, శుభం కలగాలని భక్తులు ప్రార్థించారు.

# ముక్కోటి ఏకాదశి పర్వదినాన శ్రీవెంకటేశ్వర స్వామి ఊరేగింపు



ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం నందు ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని సాలి కాలనీలో వెలసియున్న శ్రీశ్రీ సీతారామ దేవస్థానంలో ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గత 8 సంవత్సరాలుగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని దొంతు వెంకట మునిరత్నం, సుకన్య దంపతులు శ్రీశ్రీ కలియుగ వైకుంఠ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీరామదాసు గంగాధర్ పాల్గొన్నారు. అభిషేక కార్యక్రమంతో పాటు గ్రామ ఉత్సవాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా వెంకటేశ్వర స్వామికి ఉదయం 6 గంటలకు శ్రీసీతారాములకు అభిషేక పూజా కార్యక్రమం, భక్తులకు ప్రసాద వినియోగం, సాయంత్రం 6 గంటలకు కలియుగ దైవమైన శ్రీవెంకటేశ్వర స్వామి ఉత్సవం మేళతాళాలతో అంగరంగ వైభవంగా స్వామి ఊరేగింపు కార్యక్రమం రాత్రి 8 గంటలకు స్వామి సంకీర్తనలతో కూడిన భజన కార్యక్రమం నిర్వహించి 9 గంటలకు భక్తులకు ప్రసాదాలను అందజేశారు. పట్టణ పరిసర ప్రాంత భక్తులు పాల్గొని స్వామి కృప కటాక్షాలు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు మంకు.ఆనంద్, గొల్లగుంట.రాము, మధు, శేషగిరి, పబ్బు.చెంచురామయ్య, దొంతు వెంకట ముని, మేరువా వెంకటరమణ, జింక.నరేష్, తదితరులు పాల్గొన్నారు...

# నూతన సంవత్సరం - 2026 సందర్భంగా..
## జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు-తిరుపతి జిల్లా ఎస్పీ

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



నూతన సంవత్సరం 2026ను జిల్లా ప్రజలందరూ బాధ్యతాయుతంగా.. శాంతియుతంగా జరుపుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ.ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్, పిలుపునిచ్చారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కొన్ని ఆంక్షలు మరియు భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్ణీత సమయానికి హోటళ్లు, మద్యం దుకాణాలు, బార్లు, ఇతర వాణిజ్య సంస్థలు మూసివేయబడతాయి. జిల్లా వ్యాప్తంగా ముఖ్య పట్టణాలు, ప్రధాన రహదారులు పై ప్రత్యేక పోలీస్ బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహించబడతాయి. డిసెంబర్ 31 రాత్రి మరియు జనవరి 1 తేదీల్లో జిల్లా అంతటా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయబడింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. యువత తొందరపాటు చర్యలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కొని తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి పండుగలా ఉండాలి కానీ విషాదానికి దారి తీయకూడదు అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి నూతన సంవత్సరం - 2026ను శాంతియుతంగా..సురక్షితంగా.. ఆనందంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ.ఎల్.సుబ్బరాయుడు ఐపీఎస్ ఆకాంక్షించారు...

# ఇచ్చిన హామీని నెరవేర్చండి



ప్రజాభూమి ప్రతినిధి - కోట

మా మనోభావాలతో ఆడుకోకండి అని బహుజన ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, జేఏసీ కార్యవర్గ సభ్యులు పసలాక హేమంత్ అన్నారు. ప్రజా స్వామ్యంలో నాయకులు వస్తుంటారు. పోతుంటారు. వ్యాపారవేత్తలు మారుతుంటారు. పదవులు, లాభాలు ఏవీ శాశ్వతం కాదు అని కానీ ఇక్కడ తరతరాలుగా జీవిస్తున్న ప్రజలు, వారి మధ్య ఉన్న అనుబంధాలు మాత్రం శాశ్వతం. రాజకీయ ప్రయోజనాల కోసం లేదా వ్యాపార లాభాల కోసం ఈ ప్రాంత ప్రజల సెంటిమెంట్ను విస్మరిస్తే ఊరుకునేది లేదని పసలాక హేమంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పూసలాక జనార్దన్, మీజూరు మాధవ్, పసలాక హేమంత్, జమ్మి ప్రసాద్, భూపతి మోహన్ సాయి, ముమ్మడి వెంకటసుబ్బయ్య, కుదురు కోటేశ్వరరావు, కసుపూరు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు...

# శ్రీశ్రీనివాస స్వామి ఆలయం, వైకుంఠ ఏకాదశి ఘనంగా నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు

దక్షిణ భారతంలోని ప్రముఖ తీర్థస్థలపురం తిరుచానూరులోని టిటిడి అనుబంధ శ్రీశ్రీనివాస స్వామి ఆలయంలో ఈ ఏడాదిగానూ వైకుంఠ ఏకాదశి పర్వదినం అంగరంగ వైభవంగా జరుపుకుంది. ప్రత్యేక అవకాశంగా పవిత్ర రోజున ఆలయం విద్యుత్ లైట్లు, పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించబడింది మరియు దేవాలయ ప్రాంగణం మొత్తం ఒక స్వర్ణధామంలా కనిపించింది. గద్దిమాలలు, రకరకాల పూలతో కూడిన డెకరేషన్లు మరియు రంగు రంగుల విద్యుత్ దీపాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత విశిష్టంగా మార్చాయి. ఇదే సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తమ ఆప్యాయ భక్తి శ్రద్ధతో ఆలయానికి వచ్చి స్వామివారికి దర్శనం ఇచ్చుకున్నారు...

# ఆకతాయిలకు అడ్డుకట్ట వేస్తున్న కోట ఎస్సై పవన్ కుమార్

## వాహన చట్టాలపై అవగాహన కల్పిస్తున్న కోట ఎస్సై

ప్రజాభూమి ప్రతినిధి - కోట



అడ్డూ అదుపు లేకుండా మితి మీరిన వేగంతో కోట రోడ్ల పై చక్కర్లు కొడుతున్న ఆకతాయి యువకులకు సింహస్వప్నంలా అడ్డుకట్ట వేస్తున్నారు. కోట ఎస్సై పవన్ కుమార్, తిరుపతి జిల్లా కోట మండలం కోట ఆర్టీసీ బస్టాండ్ వద్ద మంగళవారం సాయంత్రం కోట ఎస్సై పవన్ కుమార్



పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఉద యం సాయంత్రం వేళల్లో కోటలోని ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలు తనిఖీ చేసి కేసులు నమోదు చేస్తున్నారు. సరైన పత్రాలు లేని వాహనాలు గుర్తించి జరిమానాలు విధించారు. అనంతరం వాహనదారులకు వాహన చట్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ.. మైనర్ లకు వాహనాలు ఇచ్చి రోడ్ల మీదకు పంపితే తల్లితండ్రులు వాహన యజమాని బాధ్యులు అవుతారని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారి పై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఆటో డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్లు మధు, పవన్ ఉన్నారు...

# రాష్ట్ర స్థాయి సిలంబం పోటీల్లో సత్తా చాటిన నారాయణ విద్యార్థి



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండ లం వాకాడు సెయింట్ ఫల్స్ పాఠశాల అధినేత వై.ఎం.సు మంత్ సహకారరం ని కుమారు డు ఎన్.కె.టి స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సిలంబం పోటీల్లో నారాయణ స్కూల్ బాలాజీ నగర్ 9వ తరగతి విద్యార్థి పాముల రిషి రాష్ట్ర 3వ స్థానం సాధించారు. నగరంలోని సోమిశెట్టి కళ్యాణ మండపంలో సిలంబం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి సిలంబం కర్రసాము పోటీలు 2025లో ఎన్.కె.టి స్పోర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు మరియు ప్రధాన కోచ్ మాస్టర్ ఆంజనేయులు మార్గదర్శకత్వంలో పాల్గొన్న క్రీడాకారులు పతకాల పంట పండించారు. ఈ పోటీల్లో ప్రత్యేకంగా మెరిసిన వారిలో నారాయణ స్కూల్, బాలాజీ నగర్కు చెందిన 9వ తరగతి విద్యార్థి పాముల.రిషి సిలంబం డబుల్ స్టిక్ కర్రసాము విభాగంలో రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం సాధించి అందరి ప్రశంసలు అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ వందన రెడ్డి, అకడమిక్ డీన్ సురేంద్ర, పాముల.రిషిని అభినందిస్తూ.. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు...

# వైకుంఠ ఏకాదశి మహోత్సవం నందు కోలా.ఆనంద్ దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ స్వగ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవైకుంఠనాథ స్వామి ముక్కోటి ఏకాదశి రోజున అంగరంగ వైభవంగా భారతీయ జనతా పార్టీ



రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా.ఆనంద్ మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యురాలు కోలా విశాలి నేతృత్వంలో తన స్వగ్రామమైన కాట్రపల్లిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంగరంగ వైభవంగా పూజలు, కోలాటాల నడుమ పుర వీధుల్లో ఊరేగింపులు నిర్వహించి వచ్చిన భక్తులకు ప్రసాదాలు మరియు ప్రత్యేకించి భోజన వసతి కల్పించడం జరిగినది. భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకొని స్వామి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నంద కుమార్, గవర్ల.కృష్ణయ్య, కోలా గోవర్ధన్, గ్రామస్తులు మరియు బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

జనరల్

బుధవారం, డిసెంబరు 31, 2025



## గ్రామంలో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

### డీఎస్పీ మురళి నాయక్





ప్రజాభూమి పులివెందుల (లింగాల) గ్రామంలో ఎవరైనా సరే అల్లర్లకు పాల్పడకూడదని పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ మురళి నాయక్ హెచ్చరించారు.మంగళవారం మండలంలోని ఫ్యాక్షన్ గ్రామం అంబక పల్లెలో డి. ఎస్. పి మురళి నాయక్, సిఐ వి రమణ లు గ్రామ సభ నిర్వహించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే దండన తప్పదు అని హెచ్చరించారు. అలాగే జూదం, అక్రమ మద్యం, నాటు సారా అలాంటివి గ్రామాలలో ఉండకూడదన్నారు పోలీస్ పికెట్ ద్వారా గ్రామంలో ఉండే ప్రజల కదలికలు కనిపెడుతూ ఉంటామని, ఏవైనా సమస్యలు ఉంటే ఘర్షణలకు పాల్పడకుండా తమ దృష్టికి తీసుకు రావాలని వారు ప్రజలకు సూచించారు. ఫ్యాక్షన్ రూపుమాపేందుకు గట్టి చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం పోలీస్ పికెట్ ను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు చదువుతోపాటు సేవా దృక్పథం అలవాటు చేసుకోవాలి

### బహుమతులు అందజేసిన చైర్మన్ డా.వరప్రసాద్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని వైయస్ వెంకటరెడ్డి మెమోరియల్ డిగ్రీ జూనియర్ కళాశాల విద్యార్థినిలు గత వారం రోజులుగా పట్టణములో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ను నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో నిర్వహించిన ప్రోత్సాహ బహుమతుల అందరికీ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ హాజరై విద్యార్థినిలకు మెమెంటోలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు సేవా కార్యక్రమాలు అలవాటు చేసుకోవడం మంచి పద్ధతి అన్నారు. మీరు చేసే సేవా కార్యక్రమాల వల్ల కొన్ని గ్రామాల లో ఉన్న పాఠశాలలు రోడ్లు బాగుంటాయన్నారు. ఇదే అలవాటును ప్రతి ఒక్క విద్యార్థిని , విద్యార్థులు కొనసాగిస్తే గ్రామాలు శుభ్రంగా ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల అపురూప కలయిక

### గుర్తుకొస్తున్నాయి.... చిన్ననాటి జ్ఞాపకాలు



ప్రజాభూమి,పులివెందుల

చిన్ననాటి చెలిమి, స్నేహమే జీవితంలో ఘనమైన జ్ఞాపకాలని పూర్వ విద్యార్థుల ముందస్తు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పూర్వ విద్యార్థి మిత్రులు పేర్కొన్నారు. పులివెందులలో 1991-92 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించినటువంటి విద్యార్థులు ముందస్తు నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఒక వేదికను ఏర్పాటు చేసుకొని పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ఆనందభరిత క్షణాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి కాలంలో గురువులు విలువలతో కూడిన విద్యను బోధించడం ద్వారానే నేడు మన జీవితాల్లో అనేక విజయాలు చోటు చేసుకోవడం గర్వకారణమని, వారన్నారు.మిత్రులలో ఎవరికైనా ఆపద వచ్చినా పరస్పరం ఆదుకోవాలని, సమాజా నికి మరింత సేవ చేయాలని, గురువులను స్మరించుకుంటూ మిత్రులు ఎప్పటికప్పుడు భేటీ అవుతూ చిన్ననాటి చెలిమి స్నేహాన్ని ఆస్వాదించా లని, ప్రస్తుత విద్యార్థి తరానికి మార్గదర్శకులుగా నిలచాలన్నారు. తమ వంతు సహకారం అందించే ప్రయత్నం తప్పక చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 1991 - 92 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన మిత్రబృందం పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి మండల ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసి సంబరాలు



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగుదేశం పార్టీ వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బూత్ ఇంఛార్జీ రాజుల పవన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం టీడీపి మండల కన్వీనర్ రామముని రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని కోరారు. పార్టీ బలోపేతంతో పాటు అభివృద్ధికి వీరభద్ర ఎనలేని కృషి చేస్తున్నారని, అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ పటిష్టతకు మరింత బాధ్యత కలిగి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ వెంకటస్వామి, టిడిపి పట్టణ అధ్యక్షుడు వేమాకుమార్, క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు యాసిన్, నాయకులు డక్కా రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, బాలకృష్ణా రెడ్డి, సివి రమణ, రాహుల్, బాబాఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేయాలి

### -పార్టీ బలోపేతంపై మిథున్ రెడ్డి దిశా నిర్దేశం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ముఖ్య నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి మంగళవారం తిరుపతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డి హిందూపురం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాలాజీ మనోహర్, నక్కలపల్లి శ్రీరామరెడ్డి, అమనుల్లా, కట్ల భాష, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు పెదిరెడ్డి రామచంద్రారెడ్డిని కూడా కలిశారు.

## ఘనంగా వైకుంఠము ముక్కోటి ఏకాదశి వేడుకలు

### భక్తులతో కిటకిట లాడిన వైష్ణవ ఆలయాలు







ప్రజాభూమి,పులివెందుల

వైకుంఠ ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు కిలోమీటర్ చొప్పున బారులు తీరారు. ఉత్తర ద్వారం ద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.ధనుర్మాసంలో వచ్చే వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక విశిష్టత వుందనీ, వైకుంఠ ఏకాదశి రోజున విష్ణుమూర్తి వైకుంఠ ద్వారాలు తెరుస్తారనీ, ఆయనను దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే డిఎస్పి మురళి నాయక్ ఆదేశాలతో అర్బన్ సీఐ సీతారామిరెడ్డి, రూరల్ సీఐ వి రమణలు సిబ్బందితో కలిసి గట్టి బందోబస్తు నిర్వహించారు.

**శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు**

పులివెందులలో వెలిసిన పురాతన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భం గా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం నాలుగు గంటల నుంచి స్వామివారి దర్శన కార్యం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో కె.వి.రమణ, ముక్కోటి ఏకాదశి తారకమైన వివాహ కమిటీ కన్వీనర్ మేడం దినేష్ కుమార్ చైతన్య కళాశాల కరస్పాండెంట్ నారాయణ రెడ్డి, చల్ల వంశీయులు నారాయణ స్వామి చంద్రశేఖర్ , శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్నరంగ నాయకులు పర్యవేక్షణలో భక్తులకు అన్ని వసతి సౌకర్యాలు కల్పించడం జరిగింది. పులివెందుల జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. మాజీ ఎంపీ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎం తులసి రెడ్డి ,పులివెందుల ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి, బ్రాహ్మణపల్లి వెంకట రామిరెడ్డి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి, తుగుట్ల రాఘవరెడ్డి, వీరభద్రా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేలూరి శ్రీనివాసులు దంపతులు,బిజెపి నాయకులు వంగల శశి భూషణ్ రెడ్డి, వైసిపి నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, అంబక పల్లె బాబు రెడ్డి, కౌన్సిల ర్లు, కిషోర్, ఆల్ గంగాధర్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ పబ్బతి నారాయణ, ఒనిడా సుబ్బారెడ్డి, ఏరువా సుబ్బయ్య, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి వెంకట నాగేంద్ర ప్రసాద్, మేడం వంశీయులు మేడం దినేష్ కుమార్ తదితరులతో పాటు సిఐ సీతారామరెడ్డి ,కమిషనర్ రాముడు పలువురు అధికారులు అనధికారులు స్వామివారిని దర్శించుకున్నారు.

**భక్తుల సేవలో చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు**

శ్రీ రంగనాథ స్వామి ముక్కోటి ఏకాదశి వేడుకల సందర్భంగా పులివెందుల పట్నంకు చెందిన చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు సేవలు అందించారు. కళాశాల కరెస్పాండెంట్ నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి , మేడం వంశీయులు, శ్రీ రంగనాథ ట్రస్ట్ సభ్యులు భక్తులకు సేవలు నిర్వహించారు.

## విశేష అలంకరణలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి

### - అర్చకుడు తిరుమల వేణు నైతృత్వంలో పూజలు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని కడప రోడ్డులోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి పత్తితో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి సంద ర్భంగా అర్చకుడు తిరుమల వేణు నైతృత్వంలో సుప్రభాతం, ఆరాధన, నక్షత్ర హారతులతో విశేష పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు వైకుంఠ ద్వారంతో దర్శన భాగ్యం కల్పించారు. ఉత్తరద్వార దర్శనంతో మోక్షం లభిస్తుందని పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మారుమ్రో గింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. అంతే కాకుండా సీఐ టి. నరసింహులు ఆధ్వర్యంలో పోలీస్ లు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే భక్తులకు సౌకర్యార్థం తగిన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ హనుమంతరావు, ఆలయ చైర్మన్ పివి. రమణ, పాలక మండలి సభ్యులు, సిబ్బంది, ఎస్సై తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు

### పూజలలో పాల్గొన్న బి.వి ఎస్ .ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి.సుబ్బారెడ్డి





ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపం లో కొలువైన వెంకటేశ్వర స్వామిఆలయం లో మంగళవారం ముక్కోటి ఏకాదశి పూజలు వైభ వంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు వేకువ జామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వార దర్శనంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర ద్వారా దాత బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఉత్తరద్వారాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు.

## ఓం నమో వెంకటేశాయ నమః

-గోవింద నామస్మరణతో మారుమోగిన దేవాలయాలు

-బారులు తీరిన భక్తులు







ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు తెల్లవారుజాము నుండి బారులు తీరారు. పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పేట వెంకటరమణ స్వామి దేవాలయంతో పాటు లక్ష్మీపురం బాలాజీ దేవాలయం, విద్యానగర్ విద్యానగర్ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం, షిరిడి సాయిబాబా, శ్రీనివాస మందిరం, గుడ్డం రంగనాథ స్వామి దేవాలయం తదితర దేవాలయాల్లో ఉదయం నుండి ప్రత్యేక పూజాది కార్యక్రమాలను ప్రారంభించారు. దేవాలయాల్లో వెలసిన మూలవిరాట్లను వివిధ రకాల ఆభరణాలు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ఉత్తరద్వారంపై ఆశీనింప చేశారు. భక్తులు ఉత్సవ విగ్రహాలు ఉంచిన ఉత్తర ద్వారం గుండా వెంకట వెంకటేశ్వరుడి చేసుకొని తన్మయత్వం పొందారు. గోవిందా గోవిందా అంటూ భక్తులు చేసిన నినాదాలు, భక్తి పాటలు మారుమోగాయి. పలువురు రాజకీయ పార్టీల నాయకులు ఆయా దేవాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి రాత్రి వరకు దేవాలయాల వద్ద భక్తులు బారులు తీరారు. ముందస్తుగా ఆయా దేవాలయాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవాలయాల్లో మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు.





## సాగుకు నీరు ఇవ్వలేని కూటమి ప్రభుత్వం

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంజిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున

ప్రజాభూమి, పుట్లూరు

అనంతపురం జిల్లాలో సాగుకు నీరు అందివ్వలేని కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. పుట్లూరు మండలంలోని చింతకుంట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ . కరువుకు నిదర్శనమైన అనంతపురం జిల్లాలో ప్రాజెక్టులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం జాప్యం చేయడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతోందని ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్లనూరు, పుట్లూరు మండలాలకు నీరు అందించే సుబ్బరాయ సాగర్ కు నీరు సమృద్ధిగా చేరుకునేలా చూడాలని కోరారు. కార్యక్రమం సందర్భంగా గ్రామ కమిటీని ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో గ్రామ శాఖ ఏర్పాటు చేయాలని సూచించారు రైతులకు అన్ని సమస్యల్లోనూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముందుండి పోరాటం చేస్తుందని,తెలిపారు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. నారాయణస్వామి మాట్లాడుతూ పుట్లూరు మండలంలోని సుబ్బరాయ సాగర్ తో పాటు అన్ని చెరువులకు సాగునీరు అందించి చివర ఆయికట్టువరకు రైతులకు నీరు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు కౌలు రైతు సంఘం జిల్లా అద్యక్షుడు వి. టి. రామాంజనేయులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో మండలంలో నీళ్లుట గ్రామంలో రైతు నాగలింగం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన విషయం ఇలాంటి ఆత్మహత్యలు నివారించడానికి రైతాంగాన్ని ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపా రు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, పుట్లూరు మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ, మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్, మండల గౌరవ అధ్యక్షులు టి.బాలగురయ్య, ఉపాధ్యక్షుడు బూసగాని చిన్ని కృష్ణ యాదవ్, చిన్న కులాయప్ప, పూలరంగడు, వీరయ్య, ఓబుల్ రెడ్డి, నాగయ్య, చిన్న ఓబులయ్య, పెద్దఓబులయ్య, నరసింహుడు వెంకట రాముడు, అజయ్, కుల్లాయప్ప, రామకృష్ణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఉచిత న్యాయ సహాయం

### -జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అర్హత కలిగిన వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. మంగళవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా కారాగారంలోని రిమాండ్ ఖైదీలకు ఆహార పదార్థాలను తయారు చేసేందుకు దిగుమతి చేసుకున్న నిత్యవసరాల నాణ్యతను పరిశీలించారు. దీనికి తోడు ఫిర్యాదులు పెట్టె, నీటి నాణ్యత, తయారుచేసిన ఆహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రిమాండ్ ఖైదులతో నేరుగా ఏఏ నేరాలు చేసి జైలుకు వచ్చారు, ఎంతకాలం నుండి జైలులో ఉంటున్నారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఉండి న్యాయ వాదులను ఏర్పాటు చేసుకోలేని ఖైదీలకు ఉచితంగా న్యాయ సహాయం చేయడం జరుగుతుందన్నారు. అలాంటి ఖైదీలు తెల్లకాగితంపై దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే జైలులో ఉన్న సదుపాయాల గురించి, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం న్యాయ సహాయం కోసం ఉన్నత న్యాయస్థానం విడుదల చేసిన టోల్ ఫ్రీ నెంబర్ల గోడపత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో ఉపకారాగర అధికారి హనుమన్న, న్యాయవాది నవేరా, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే పార్టీలో గుర్తింపు

### –ఉత్తమ టిడిపి కార్యకర్తలకు సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తెలుగుదేశం పార్టీలో అ ంకిత భావ ంతో పనిచేసే కార్యకర్తలకు తప్ప కుండా గుర్తింపు ఉంటుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ పేర్కొ న్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని వివిధ బూతులకు చెందిన ఉత్తమ కార్యకర్తలను సన్మానించారు. తెలుగు దేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా అవార్డు పొందిన 33 బూత్ ఇంచార్జి బుడ్డప్ప, 34 బూత్ ఇంచార్జి బాబు, 35 బూత్ ఇంచార్జి శ్రీధర్, 36 బూత్ ఇంచార్జి షేక్ ఫజ్లురాహమాన్ (బాషా), 37 బూత్ ఇంచార్జ్ సమీవుల్లా, 38 బూత్ ఇంచార్జి రమే ష్, 39 బూత్ ఇంచార్జి బాబు రెడ్డి,41 బూత్ ఇంచార్జి మహబూబ్ బాషా, 42 బూత్ ఇంచార్జి ఈశ్వరయ్య ఐటిడిపి నవీన్ లను ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ కమిషన్ డైరెక్టర్ ఆర్ఎంఎస్ షఫీవుల్లా, హజ్ కమిటీ డైరెక్టర్ డైమండ్ బాబా, మైనారిటీ పట్టణ అధ్యక్షులు అన్వర్, బిసి సెల్ పట్టణ అధ్యక్షులు రాజు, 34 వార్డు ఇంచార్జ్ అమీన్, ఐటీడీపీ అసెంబ్లీ ఇంచార్జి నజీర్, 4 వ క్లస్టర్ ఇన్ఛార్జ్ అమర్నాథ్, 32 యూనిట్ ఇన్ఛార్జ్ వెంకట రమణ, 4 వ వార్డ్ ఇంచార్జి అశోక్, 4వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షరీఫ్, పట్టణ కార్యదర్శి శ్రీధర్, బీసీ సెల్ అసెంబ్లీ కార్యదర్శి బిఎన్ మూర్తి, తెలుగుదేశం పార్టీ టౌన్ మైనారిటీ కార్యనిర్వహణ కార్యదర్శి ఖలీం, ఐటిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



## ధర్మవరంలోని 21, 22వార్డు యూనిటీ ఇంచార్జ్ ఎం హరికృష్ణ నియామకం

### ఉత్తమ కార్యకర్తగా ఎం.హరికృష్ణ ప్రశంస పత్రాలను అందజేసిన టిడిపి నాయకులు

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని 21వ వార్డు సిద్దయ్యగుట్టకు చెందిన టిడిపి నాయకుడు ఎం. హరికృష్ణ ను ఉత్తమ కార్యకర్తగా నియమించి ప్రశంస పత్రాలను తెదే పా నాయకుడు అందజేశారు. ఈ సందర్భంగా హ రి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ సుపరి పరిపా లన తొలి అడుగులో కార్యక్రమంలో భాగంగా పార్టీ కి కొరకు కృషి చేసినందుకు ఉత్తమ కార్యకర్తగా నన్ను నియమించినందుకు ధర్మవరం నియోజకవ ర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కు, సీఎం చంద్రబాబుకు, యువ నాయకుడు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశించిన టాస్కులు పూర్తి చేయడంలో ధర్మవరం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రికార్డు సృష్టిం చిం దన్నారు. ముఖ్యంగా నాపై నమ్మకంతో పట్టణం లోని 21, 22వ వార్డు యూనిట్ ఇన్చార్జిగా నియమించినందుకు ఈ అవార్డు రావడానికి నాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ధర్మవరం టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, 21వ వార్డు టిడిపి ఇంచార్జ్ బీరే శ్రీనివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉంటూ, ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేలా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాతోపాటు యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లుగా చంద్రబాబు, లోకేష్ ఫోటోలతో ఉన్న మెమొంటోళ్లతో ప్రశంస పత్రాలు మంగళవారం నాడు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను నియోజకవర్గ వ్యాప్తంగా రెపరెపలాడిస్తామని అన్నారు.



Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

## కాకినాడ జిల్లాకి అన్ని రకాల పంటలకు 35576 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం..

### జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ**

కాకినాడ జిల్లాలో వచ్చే దాళ్వా 2025 కు అన్ని రకముల పంటలకు గాను 35576 మెట్రిక్ టన్నులు యూరియా అవసరం ఉన్నదని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ వెల్లడించారు. అలాగే డిసెంబర్ 2025 వరకు 14,861 మెట్రిక్ టన్నులు యూరియా అవసరం ఉండగా ఇప్పటివరకు 12,725 మెట్రిక్ టన్నులు సరఫరా చేయడం జరిగినది. కాగా గత 29 వ తేది నాటికి 5029 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉంచడం జరిగినది. ప్రస్తుతం ప్రైవేటు రిటైల్ డీలర్లు వద్ద 2853 మెట్రిక్ టన్నులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల వద్ద 584 మెట్రిక్ టన్నులు రైతు సేవ కేంద్రమములలో 1137 మెట్రిక్ టన్నులు ప్రైవేటు హెూల్ సేలు డీలర్లు వద్ద 66 మెట్రిక్ టన్నులు ఎపి మార్కఫెడ్ వద్ద 389 మెట్రిక్ టన్నులు వెరసి 5029 మెట్రిక్ టన్నులు యురియా జిల్లా లో అందుబాటులో ఉంచడం జరిగినది. అలాగే గత 28వ తేదీ న ఐ ఎఫ్ ఎఫ్ సి ఓ రేక్ ద్వారా 653 మెట్రిక్ టన్నులు సి ఐ ఎల్ రేక్ ద్వారా 1200 మెట్రిక్ టన్నులు వెరసి 1853 మెట్రిక్ టన్నులు యూరియా జిల్లా కు వచ్చినది. 1853 మెట్రిక్ టన్నులు యూరియాను అవసరమైన మండలాలలోని డీలర్లకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతు సేవ కేంద్రమములకు సరఫరా చేయడం జరిగింది. జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి ఎరువుల కొరత లేదు. అవసరమైన యురియా సరఫరా సంతృప్తికరంగా ఉన్నది. కనుక రాబోయే పంట కాలం లో కుడా యురియాకు ఎటువంటి కొరత రాదని తెలియపరచడమైనది. కావున రైతు సోదరులకు తెలియచేయడం ఏమనగా ఎరువులను కొనుగోలు చేయునప్పుడు బస్తాపై ముద్రించిన ఎం. ఆర్. పి ధరలను చూసుకుని దాని ప్రకారము పైకము చెల్లించి తప్పని సరిగా డీలరు నుండి రసీదు పొందవలెను.

నూతనంగా రూపొందించిబడిన సాంకేతికంగా అభివృధి పరచిన నానో యూరియా నానో డి.ఎ.పి ఎరువులను అందుబాటులోకి తీసుకురావడం జరిగినది. ప్రస్తుతం 722 లీటర్ల నానో యూరియా రైతు సేవ కేంద్రమములలో అందుబాటులో ఉంచడం జరిగినది. ఇవి సాంప్రదాయ ఎరువులకు నూరు శాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సాహిస్తున్నాయి. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా ఎరువులను మళ్లింపు చేసిన ఎంఆర్ పి ధరల కంటే ఎరువులను అధిక ధరలకు విక్రయించిన ఎడల వారి యొక్క లైసెన్స్ లు రద్దు చేసి ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకొనబడుతుందాన్నారు.

## వైజాగ్ సీ ఐ టి యు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న 18వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు కోరారు. 2026 జనవరి 4వ తారీఖు విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18 వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని డీలిమిల్లి మండలంలోని స్కీం వర్కర్లందరూ పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని సిఐటియు మండల కన్వీనర్ చిట్టి బొమ్మ కొండలరావు కోరారు. సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్లో జరగటం మన రాష్ట్రానికే గర్వకారణం స్వాతంత్ర ఉద్యమ వారసత్వంలో పుట్టి కార్మిక వర్గ ఆశయానికి అంకితమైన సంస్థ సిఐటియు ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామిక ప్రధాన కేంద్రమైన విశాఖ మహాసభలకు వేదిక కానున్నది. దేశం లో నలుమూలల నుంచి కాకల తీరిన కార్మిక నాయకులు కొలువు తీర ను ఉన్నారు. దేశవ్యాప్తంగా యావత్ కార్మిక వర్గాన్ని ఐక్యపరచటం సిఐటియు ఆశయం కార్మిక, కర్షక ఐక్యతే సిఐటియు లక్ష్యం అని అన్నారు. సీఐటీయూ అధ్యక్షురాలు ఉర్ల నాగమణి మాట్లాడుతూ అనేక సమస్యల మీద రాజీలేని పోరాటం చేసిన సిఐటియు అఖిలభారత మహాసభలకు మండలంలోని అంగన్వాడీలు ఆశా వర్కర్లు, వివోఏలు, మిడ్ డే మిల్ వర్కర్స్ పెద్ద ఎత్తున తరలి వెళ్లి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, అరుణ, భూలక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం

- నూతన సంవత్సర వేడుకలలో హద్దు మీరితే కఠిన చర్యలే....
- జిల్లా ఎస్పీ బిందు మాధవ్



**ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ**

కాకినాడ జిల్లాలో శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కాకినాడ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జి. బిందు మాధవ్ చెప్పారు. 2025లో కొంత శాతం నేరాలు తగ్గడానికి వివిధ రూపాల్లో పోలీసులు చేసిన కృషి ఫలించిందని ఎస్పీమంగళవారం వెల్లడించారు. 2026 నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నెరవేర్చుకోవాలని ఎస్పీ బిందు మాధవ్ సూచించారు. డిసెంబర్ 31వ తేదీ బుధవారం రాత్రి మద్యం తాగి వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం నిర్వహించి రోడ్లపై తిరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బిందు మాధవ్ హెచ్చరించారు. మంగళవారం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో 2025 సంవత్సరానికి సంబంధించి వార్షిక నివేదికను విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా 2025లో నేరాల సంఖ్య తక్కువగా ఉందన్నారు. ఆస్తి నేరాలు 738 జరగా ప్రస్తుతం వేయి నమోదుతో 35.50 శాతం పెరిగాయన్నారు. వీటి రికవరీలో ముందంజలో ఉన్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు రౌడీషీటర్లు దొంగతనాలు చేసే వారిపై దృష్టి సారించి 229 మందిపై కేసులు నమోదు చేసామన్నారు. గత సంవత్సరం 105 మందిపై కేసు నమోదు చేయగా ప్రస్తుత సంవత్సరం వారి పట్ల అప్రమత్తంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు దృష్టి సారించారని తెలిపారు. అపహరణకు గురైన బంగారం వెండి ఇతర వస్తువుల రికవరీలో పురోగతి సాధించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం 5.215 గ్రాములు బంగారం. 92. 401 గ్రాముల సిల్వర్ రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు చెప్పారు. అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు గత సంవత్సర 65 నమోదు కాగా ప్రస్తుతం 46 కేసులు మాత్రమే నమోదు అయ్యాయన్నారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్లో సుమారు14 కోట్ల రూపాయల వరకు కోల్పోగా తక్షణం ఫిర్యాదు చేయడంలో బాధితుల ముందుకు రాకపోవడంతో రికవరీ చేయడం కష్టమైందని తెలిపారు . సైబర్ క్రైమ్లో భాగంగా జాతీయ బ్యాంకులు అయితే రికవరీకి ఎక్కువ అవకాశమని అదే విదేశీ బ్యాంక్ అయితే రికవరీ కష్టమవుతుందన్నారు. నిజానికి సైబర్ నేరాల నియంత్రణలో మెరుగు కనబరిచిన సిబ్బందిని ఆయన అభినందించారు. గతంలో 2715 నేరాలు జరగా ప్రస్తుత సంవత్సరం 1739 నేరాలు మాత్రమే జరిగాయన్నారు. బాధితులకు 95.24 లక్షల రూపాయలు రికవరీ చేసినట్లు తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టమన్నారు. గుడ్ టచ్ బి బ్యాడ్ టచ్ పైన 1676 అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. గత సంవత్సరం అత్యాచార కేసులు 19 నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 10 మాత్రమే నమోదయ్యాన్నారు. అలాగే వరకట్నం వేధింపులు తగ్గాయని వివరించారు. ఆస్తి సంబంధిత నేరాల్లో గత సంవత్సర 57 శాతం నమోదు కాగా రికవరీ 62 శాతానికి పెరిగిందని వాటి విలువ ఐదు కోట్ల 60 లక్షల 20వేల 79 రూపాయలుగా ఉందన్నారు. రోడ్డు ప్రమాద భద్రత గతం కన్నా 22 శాతం తగ్గిందని తెలిపారు. ముఖ్యంగా టెక్నాలజీతో నేర నియంత్రణ గణనీయంగా పర్యవేక్షించడం జరుగుతుందని ప్రతి నిత్యం 18 డ్రోన్లతో నిఘా 4418 పైగా సీసీ కెమెరాలు బాడీ బార్న్ కెమెరాలతో పరివేక్షణ స్మార్ట్ పార్కింగ్ అలర్ట్ సిస్టం అమలు తదితర అంశాల్లో కాకినాడ జిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా నేర అసాంఘిక చర్యలు జరగకుండా పర్యవేక్షించడంలో ముందంజలో ఉన్నారని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ డిఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరి రావు ఏఎస్పి ఎస్ శ్రీనివాసరావులతో బాటు జిల్లాలోని సిఐలు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి ఆరోగ్యం భూసార పరీక్షల ఆవశ్యకత పై విద్యార్థులకు అవగాహన సదస్సు




**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**

మండలం నుండి నందు గిరిజన బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు భూమి ఆరోగ్యం భూసార పరీక్షల ఆవశ్యకత పై రంపచోడవరం ఏ డి ఏ, జె.వి రామ్మోహన్ రావు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు భూమిలో ఉండే పోషకాలు వాటి ప్రాముఖ్యత అదేవిధంగా మట్టి నమూనా సేకరణ అలాగే భూమి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది, ఈ భూసార పరీక్షలో ఆధారంగా భూమిలోని పోషకాలు వాటి లభ్యత తెలుస్తుందని తద్వారా వాటి ఆధారంగా ఎరువులు వినియోగించినట్లయితే రైతుకి పెట్టుబడి వ్యయం తగ్గుతుందని భూమికి ఎరువులు తక్కువ వాడుతూ క్రిమి సంహారణ మందులు తక్కువ మోతాదులో వాడి భూసారాన్ని పెంచాలి అని వారు వివరించడం జరిగింది... ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ దేవి స్కూల్ టీచర్స్ హార్టికల్చర్ అసిస్టెంట్ ఉదయ్ , లక్ష్మణ్ పాల్గొనడం జరిగింది.

## హిందూ సమ్మేళన కరపత్రం విడుదల



**ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్( ఆర్ఎస్ఎస్ ) ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వంద సంవత్సరాల నిరంతర కృషి, సఫల కార్యాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తు సాధన మార్గాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడమైందని, ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటాలని, చింతూరులో జనవరి మూడో తేదీన జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహణ సమితి లో కరపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆ సమితి కరపత్రాన్ని స్థానిక విగ్నేశ్వర ఆలయంలో విడుదల చేశారు. శనివారం క్రికెట్ గ్రౌండ్లో ఈ కార్యక్రమం జరుగుతుందని విశిష్ట అతిథిగా పూర్వ జనానంద సరస్వతి హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే ముఖ్య అతిథిగా గడ్డం రాంబాబు, మహిళా వక్తగా బొమ్మా రెడ్డి రమణి పాల్గొంటారని హిందు సమ్మేళన నిర్వాహణ కమిటీ తెలిపారు.

## న్యూ ఇయర్ మత్తులో డ్రైవింగ్ చేస్తే జైలే దారి

### సిఐ గోపాల కృష్ణ.



**ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు**

నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని, కానీ ఆ ఆనందం ఇతరుల ప్రాణాలకు ప్రమాదంగా మారకూడదని జిల్లా యస్ పి అమిత్ బర్గర్ చింతూరు ఎ యస్ పి హేమంత్ వారి ఆదేశాల మేరకు చింతూరు సిఐ గోపాల కృష్ణ ప్రజలకు కఠిన హెచ్చరిక జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎలాంటి సానుభూతి చూపకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనం పై ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తే కేసులు పెడతామన్నారు. అలాగే మితిమీరన వేగం తో ప్రయాణించరాదని, అలా ప్రయాణిస్తే కేసులు పెడతామన్నారు. ప్రతి సంవత్సరం న్యూ ఇయర్ వేడుకల సమయంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి ముందస్తుగా చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ శాఖ తెలిపింది. "సెలబ్రేషన్ కుటుంబంతో, సురక్షితంగా జరుపుకోవాలి. మత్తులో వాహనం నడిపితే నేరమే, శిక్ష తప్పదు" న్యూ ఇయర్ రాత్రి నుంచి జనవరి 1 వరకు మండల వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపడతామని పోలీసులు వెల్లడించారు. డి జె లకు అనుమతి లేదని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే తక్షణమే అరెస్టు చేసి, కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు.. మహిళలు, యువత, వృద్ధుల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా ముగియాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచిస్తున్నారు. మత్తు వద్దు -భద్రత ముద్దు అన్న సందేశాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని, పోలీస్ శాఖకు సహకరించాలని చింతూరు సి ఐ గోపాల కృష్ణ పేర్కొన్నారు.

## కొమరం 13వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి

### -వారి ఆశయ సాధనే లక్ష్యం కావాలి..



**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**

మండలంలోని అభిచర్ల గ్రామంలోని కొమరం లక్ష్మినారాయణ 13 వ వర్ధంతిని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కొమరం పెంటయ్య అధ్యక్షతన రవ్వ ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ కొమరం లక్ష్మినారాయణ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా చేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి ఎనలేని కృషి చేశారని అన్నారు. అలాగే రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గా పని చేసారని గుర్తు చేసారు. సీపీఎం పార్టీ లో మచ్చ లేని నాయకుడుగా పేరు పొందారని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి సీపీఎం కార్యకర్త గా సభ్యుడు గా అనతి కాలంలోనే అనేక పోరాటాలకు రూప కల్పన చేసి సమస్యలు పరిష్కారానికి బాటలు వేసిన లక్ష్మినారాయణ బాటలోనే నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, సర్పంచ్ సోడె శంకర్, కుటుంభ సభ్యులు లక్ష్మి,కొమరం ప్రభాకర్,భీస్మా రావు, రామకృష్ణ, శాంతి,కిషోర్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ అగ్నికుల క్షత్రియ సంఘం

### ముమ్మిడివరం నియోజకవర్గం అధ్యక్షులుగా అవనిగడ్డ శ్రీరాములు



**ప్రజాభూమి ప్రతినిధి-ముమ్మిడివరం**

కోనసీమ అగ్నికుల క్షత్రియ పెద్దలు నాగిడి నాగేశ్వరరావు సమ క్షంలో కోనసీమ అగ్నికుల క్షత్రియ ముమ్మిడివరం నియోజకవర్గం అధ్యక్షులుగా అవనిగడ్డ శ్రీరాములు ని నియమించారు. కోనసీమ అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు తారాడి శివ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో కోనసీమ అగ్నికుల క్షత్రియ కార్యవర్గ సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గంలో నూతన కార్యవర్గంలో నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కోనసీమ అగ్నికుల క్షత్రియ సంఘాని ముమ్మిడివరం నియోజకవర్గంలో బలోపేతానికి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని సంఘాన్ని ముందుకు నడిపించడంలో తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గం నూతన కార్యవర్గ సభ్యులందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తారాడి శివ, గౌరవ సలహాదారులు నాత్రా వీర్రాజు , దండుప్రోలు సత్యం , బొమ్మిడి లింగేశ్వర రావు అంగాన్ని నరసింహ మూర్తి జిల్లా కోకన్వెనర్ సంగాని శివకుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేరు ప్రసాద్ జిల్లా కార్యదర్శి అవనిగడ్డ నారాయణ అల్లవరం మండలం అధ్యక్షులు చిలకలపూడి గాంధీ కాత్రేనికోన మండల అధ్యక్షులు పెమ్మాడి శ్రీను పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కమీటీ నియమకం అనౌన్స్మెంట్ కార్యక్రమం విజయ వంతం చేశారని తెలిపారు.

## కూచిపూడి కోసిరెడ్డి రమ్య దంపతులకు దేవస్థానం మాజీ చైర్పర్సన్ విరితా దేవి పదివేలు బహుకరణ



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

అమలాపురం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిపాల వీధిలో పెళ్లిళ్ల వెం కన్నగా ప్రసిద్ధిగాంచిన శ్రీ భూసమేత వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సాంస్కృతిక కార్య క్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ లక్ష్మి శ్రీనివాస కూచి పూడి నృత్యాలయం నాట్యాచార్య కోసిరెడ్డి రమేష్ నాయుడు రమ్య దంపతులను ప్రోత్సహిస్తూ మాజి చైర్పర్సన్ దూడల విరీతదేవి వారికి (10000)పదివేల రూపాయుల చెక్ ను దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు మరియు ఈఓ సత్యకుమార్ చేతులమీదుగా వారికి అందజేశారు.

## సిరిపురంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**

ఏలేశ్వరం మండలం లోని సిరిపురం గ్రామంలో స్వయంగా భూ గా వేంచేసి ఉన్న శ్రీపర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏకాహ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా అనపర్తి దుర్గాప్రసాద్ దంపతులచే గ్రామం పౌరహితులు కాల్నాద పట్ల పార్వతీశ్వర రవికుమార్ కాలనాథ పట్ల సుబ్రమణ్య శర్మ శిష్ట శివ శర్మ ఆలయ అర్చకులు యామిజాల శివ రామకృష్ణచే స్వామివారికి అభిషేకాలు సీతారాములకు శాంతి కళ్యాణం ప్రభాత సేవ కార్యక్రమం తెల్లవారు జాము నుంచి 24 గంటలపాటు స్వామి వారికి భజన కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సుమారు 70 సంవత్సరాల చరిత్ర వున్నా ఈ ఆలయం లో నిత్యం పూజలు జరుగుతాయాని ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి భీస్మా ఏకాదశి శివరాత్రి పర్వదినాలలో చుట్టుపక్కల గ్రామాలనుంచి భక్తులు వేల సంఖ్యలో పాల్గుని స్వామి వారిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి కోరిన కోర్కెలు తీర్చే పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి అని పూజిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దనేకుల వీరభద్రం సంఘన ప్రభోజి వెలుగురి హరే రామ్ జనసేన నాయకులు సాయి వెంకటరమణ అనపర్తి సూర్యనారాయణ మూర్తి భాను పంచాయతీ గుమస్తా అనపర్తి దుర్గాప్రసాద్ అల్లం రాజు గ్రామస్తులు భారీ గా భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోం.... కఠిన చర్యలు తప్పవు

**-ఏలేశ్వరం ఎస్. ఐ రామలింగేశ్వరరావు**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



డిసెంబర్ 31 రాత్రి జరుగు నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు ఏలేశ్వరం ఎస్ ఐ ఎన్.రామలింగేశ్వర రావు మంగళవారం తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా యువత అత్యంత జాగ్రత్తగా ప్రవర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పర్మిషన్ క్రింద బుధవారం రాత్రి 12 గంటల అనంతం కొంచెం సమయం అటు ఇటు లో ఒంటిగంట తర్వాత ఎవరు కూడా రోడ్లపై తిరగరాదని ఆయన హెచ్చరించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్ చేసుకునే ముందు పక్క వారికి ఇటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. నూతన సంవత్సరం లో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా యువత రోడ్లపై తమ బండ్లకు సైన్ లైన్స్ లను తొలగించి విపరీతమైన శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే వెంటనే తగు చర్యకు ఉపక్రమిస్తామని ఇందుకుగాను ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలపై డోన్ తో పరిశీలన జరుగుతుందన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు లేదా సదా సీదా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే వారి నుండి ఎటువంటి వర్తమానం అందిన వారి తాట తీసే కార్యక్రమం చేపడతామన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు యువత మత్తు పదార్థాలను సేవించి వెకిలి శ్రేష్ట లకు ఉపక్రమిస్తే ఉక్కు పాదం మోపుతామని ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వరరావు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## యువతకి డిసెంబర్ 31 హద్దు మీరితే జైలు పాలే ఎస్ఐ రామకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం



మండలంలోని యువతకు మందుబాబులకు ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ డిసెంబర్ 31 రోజున రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ బైక్ రైడ్స్ చేసేవారిని అలాగే రోడ్లపై మందుబాబులు హల్చల్ చేసే వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని అలాగే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి వాహనాలను సీట్ చేయడం జరుగుతుందని ఎవరైనా సుమారు రాత్రి 10 గంటల లోపు ఇంటికి చేరిపోవాలని అలాగే ఇద్దరూ లేక ముగ్గురు మించి ఎవరూ ఉండకూడదని అలా కాకుండా ఎవరైనా రోడ్లపై కేక్ కటింగ్ లు ఇంకా ఇతర ఇతర కార్యక్రమాలు ఏమైనా చేస్తూ మా పోలీసులకు కంట పడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అందరూ ఆనందంతో సంతోషంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని అలాగే రానున్న కొత్త సంవత్సరం ఎటువంటి ఇబ్బందులు లేకుండా మీరందరూ చల్లగా ఉండాలని కోరుకుంటూ ముందుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు వారు తెలియజేశారు.

## ఆర్థిక సాయం కోసం ఎదురు చూపు

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం



మండలంలోని రామవరం పంచాయతీ పరిధిలోని సోములు గూడెం గ్రామానికి చెందిన కొమ్మ న్న వెంకన్న చిన్న కుమారుడు ఇటీవల కూనవరం మండలం లోని చినార్కూరు గ్రామం వద్ద ఆర్ అండ్ బి రోడ్డు దాటే క్రమంలో టు వీలర్ బుల్లెట్ బండి తగిలి ప్రమాదానికి గురయ్యాడు, అప్పటినుండి ఇప్పటిదాకా ఖమ్మం వాత్సల్య చిల్డ్రన్స్ హాస్పిటల్ లో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స అందిస్తున్నారు. తలకి బాగా దెబ్బ తగలడం వలన అపస్మారక స్థితిలో బాబు ఉన్నాడు, ఇప్పటికే వారం రోజులు గడుస్తున్న ఇంకా కోలుకోలేదు వాళ్ళ నాన్న తనకున్న దాంట్లో నుంచి చాలా డబ్బు ఖర్చు పెట్టి బాగు చేయించాలని తాపత్రయ పడుతున్నాడు, ఇప్పటివరకు మూడు లక్షల దాకా ఖర్చయింది. ఇప్పుడు మళ్ళీ హైదరాబాద్ నీలోఫర్ హాస్పిటల్ కి రిఫర్ చేశారు, ఈరోజు అక్కడికి వెళ్లారు. రోజుకి 30 నుంచి 40 వేలు దాకా ఖర్చవుతుంది చాలా భారంగా ఉంది, కాబట్టి ఎవరైనా దాతలు సహాయం చేసేవారు ఆర్థికంగా ఆదుకోవాలని మీ వంతు సహాయం చేయగలరని కోరి ప్రార్థిస్తున్నారు. కొమ్మెనా వెంకన్న ఫోన్ నంబర్ కు 9177954340 ఫోన్ పే చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

## సీనియర్ పాత్రికేయులు రెడ్డి బాబు ను పరామర్శించిన ఏఐసిసి సభ్యులు గిడుగు రుద్దరాజు



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రాష్ట్ర ఒబిసి పార్మర్ కో ఆర్డినేటర్ బి ఎ జె డబ్ల్యు రెడ్డి బాబు గుండె పోటుకు గురై చికిత్స పొంది గృహం వద్ద మందులు వాడుతూ హౌస్ రెస్ట్ లో వున్నారు. వారి ని మంగళవారం ఎ ఐ సి సి సభ్యులు గిడుగు రుద్ర రాజు , ఎ పి కాంగ్రెస్ అధికార ప్రతి నిధి జంగా గౌతమ్ , రాష్ట్ర కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొత్తూరు శ్రీనివాసరావు, వాకపల్లి రాంబాబు , పరామర్షించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం కల్పించారు. వారితో పాటు నిమ్మకాయల నాగేంద్ర ప్రసాద్ దామిశెట్టి జయ సలాది సతీష్ నల్లా విజయ్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ

ప్రజాభుమి ప్రతినిధి-ఏటపాక




మండలంలోని గన్నవరం పంచాయతీలో ఎంపీటీసీ కంటె రాజు అధ్యక్షతన ఉపాధి హామీ పనులు పై గ్రామ సభ నిర్వహించారు. 2026-2027 ఆర్థిక సంవత్సరం సంబంధించి కొత్తపనులు గుర్తింపుకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ గ్రామంలో రైతులకు ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని కోరారు. గ్రామంలో రైతులకు సంబంధించిన పొలాలకు సంబంధించిన పండ్ల తోటల్లో, అలాగే గ్రామంలోని రహదారులు చుట్టూ ఉన్న కంప చెట్లు, ఉన్న కంపచెట్లను తొలగించాలని కోరారు. పంట కాలువలు, డ్రైనేజ్ కాలువలు పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు, సెక్రటరీ విజయ, పిల్డ్ అసిస్టెంట్ సీతారామ్, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్. పద్మ, మహిళా పోలీస్ లక్ష్మీ, వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ, వెటర్నరీ అసిస్టెంట్ వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు

## ఏజెన్సీలో ఆదివాసీలకు 100% రిజర్వేషన్ ను కల్పిస్తూ ప్రభుత్వం చట్టం చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చే కుట్రలు మానుకుని ఆదివాసీలకు ఇవ్వాల్సిన 100% రిజర్వేషన్ ను కల్పించి చట్టం చేయడం కొరకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టాలని, లేదంటే ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలతో మరో పెద్ద ఉద్యమం చేయక తప్పదని ఆదివాసీ నిరుద్యోగ సంఘం మండల నాయకులు బీరబోయిన. గౌతమ్, సోంది.విశ్వనాథ్ లు పేర్కొన్నారు. మంగళవారం జరిగిన నిరుద్యోగుల ముఖ్యమైన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసీలు పోరాడి సాధించుకున్న జీవో నెంబర్ 3 ను సుప్రీంకోర్టు కొట్టి వేస్తే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించిందని, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం అధికారానికి వచ్చే ముందు జీవో నెంబర్ 3 స్థానంలో మరో జీవో ను తీసుకువచ్చి ఆదివాసీలకు న్యాయం చేస్తామని చెప్పి నేడు కాలయాపన చేయడం దుర్మార్గమని వారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ని అమలు చేయాలని, ఇప్పటికే ఆదివాసీ నిరుద్యోగులు, ప్రజలు అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించి ఉన్నారని, ఆదివాసి సమాజమంతా గొంతెత్తి ఏజెన్సీలో మా రిజర్వేషన్ మాకు కల్పించాలని కోరుతూ ఉంటే కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఆదివాసీల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే ఎంపీలు రిజర్వేషన్ లేక ఆదివాసి నిరుద్యోగులు ఉద్యోగాలకు దూరం అవుతున్నా చూసి చూడనట్టు ఉండడం ఆదివాసీలకు తీరని అన్యాయమని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆదివాసీలకు 100% రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేయాలని లేదంటే ఏజెన్సీ మొత్తం పెద్ద ఎత్తున ఆదివాసీలతో ఉద్యమం చేస్తామని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో నిరుద్యోగులు సారా పాండురాజు, పూసం.రవి వర్మ, గొర్రె. నితిన్ కుమార్, పాయం కన్నారావు, సోడే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర ద్వారం గుండా దర్శనమిచ్చిన స్వామివారు



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



మండలంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీరామగిరి గ్రామం వద్ద వెలసియున్న శ్రీసుందర సీతారామ చంద్ర స్వామీ వారు, మంగళవారం ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. రెండోవ భద్రాద్రిగా పెరుగంచిన శ్రీరామగిరి రాములవారు, వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ను తిలకించేందుకు, మండల ప్రజలతో పాటు, చుట్టు ప్రక్కల మండలాలైన కూనవరం, వేలేరుపాడు, చింతూరు మండలాల నుంచి కూడా భక్తులు భారీగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో శ్రీరామనామ స్మరణతో మారుమ్రోగింది. భక్తులు భారీ సంఖ్యలో వచ్చి పవిత్ర గోదావరి శబరి జీవనదుల సంఘమ తీరమున స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఈసందర్భంగా వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం పురస్కరించుకొని, ఆలయ చైర్మన్ పెందుర్తి సుదర్శనరావు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి వెల్లలు వేయించి, రంగు రంగు విద్యుత్ దీపాలంకరణలతో ఆలయాని ఆధారంగా తీర్చిదిద్దారు. ఆలయ ప్రధానార్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు, ఆయన అనుచర పూజారులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి, అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు అందించారు.

## బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం



బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగిస్తున్నది కూటమి ప్రభుత్వం అని టీడీపీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ అన్నారు. మంగళవారం మండల కోటమ్మ నాయకులు స్థానిక రేకపల్లి మామిడి రాజు నివాసం వద్ద అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మాట ఇచ్చిన వెంటనే కార్యరూపం దాల్చే దృఢ సంకల్పం గల నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆయన ఘనంగా కొనియాడారు. రేఖపల్లి పర్యటనలో పోలవరం జిల్లాగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని యథాతథంగా అమలు చేసి చూపించడం ఆయన నాయకత్వానికి నిదర్శనమని తెలిపారు. పోలవరం జిల్లా ఏర్పాటుకు శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి చేసిన నిరంతర కృషి ప్రశంస నీయం, అనిర్వచనీయమని అన్నారు.ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వ నిర్ణయాలుగా మలచడంలో ఆమె పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. ఈ జిల్లా ఏర్పాటు నిర్ణయం ప్రాంతానికి కొత్త దిశ చూపి, అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ల వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయి కృష్ణ, టీడీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దు, బీరపు సూర్య ప్రకాశరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అచ్చిరాజు, ముత్యాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామం భీమేశ్వర స్వామి సప్తగోదావరి సమీపంలో శివలింగ ధ్వంసం.

- ముక్కోటి ఏకాదశి పర్వదినాన దురదృష్టకర సంఘటన.
- ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ముమ్మరం .
- కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



రామచంద్రపురం,డా. బి.ఆర్.అంబేద్కర్ కొనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయం వద్దగల సప్త గోదావరి సమీపంలో గల శివలింగాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంస చేసిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. అలాగే దురదృష్టకర సంఘటన ముక్కోటి ఏకాదశి పర్వదినాన జరగడం మరింతగా హిందువుల మనోభావాలను దెబ్బతీసింది.ఈమేరకు మంగళవారం ఆలయానికి సమీపంలోని అతి పురాతన కపిలేశ్వర ఘట్టం వద్ద ఉన్న శివలింగాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం పట్ల భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే సత్యం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వైయస్సార్సీపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ సంఘటన స్థలానికి చేరుకుని ధ్వంసం చేసిన శివలింగాన్ని పరిశీలించారు. విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ ఊమీనా హుటాహుటిన ద్రాక్షారామం చేరుకుని దుండగులను పట్టుకునేందుకు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ను రప్పించారు.దుండగులు పట్టుబడే వరకు ఈ ప్రాంతం నుంచి ఎవరూ వెళ్లకుండా దగ్గరుండి పర్యవేక్షించమని మంత్రి సుభాష్ చెప్పినట్టుగా ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం వివరించారు. ఘటన తీవ్రతను దృష్టిలో పెట్టుకుని డీఎస్పీ, ఆర్డీఓలు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేపట్టారు. శివలింగ ధ్వంసానికి సంబంధించిన విషయంలో అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని దుండగులు ఎవరైనా సరే దొరికిన వెంటనే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఘటనకు ఎలాంటి సడలింపులు ఉండవని, బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని అధికారులు తెలియజేశారు. ముక్కోటి ఏకాదశి వంటి పవిత్ర దినాన ఈ తరహా దాడి జరగడం హిందూ సమాజ భావోద్వేగాలను దెబ్బతీసిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ద్రాక్షారామ పరిసర ప్రాంతాల్లో భద్రతను పోలీసులు మరింత పెంచగా, పరిస్థితిని పూర్తిగా అదుపులో ఉంచుతూ నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యదర్శి,ఈవో అల్లు దుర్గా గంగాభవాని, రామచంద్రపురం శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గణేష్ శర్మ జనసేన నాయకులు సత్యవాడ శ్రీహరి పంతులు తెలుగుదేశం నాయకులు కంచి మూర్తి బాబురావు , కాజులూరు మండల జనసేన పార్టీ యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ,దేవస్థానం అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దుండగులను కఠినంగా శిక్షించాలని కోరాతూ డిమాండ్ చేశారు..

## కుట్టుమిషన్లు, దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలులోని గాస్పల్ ఫెలోషిప్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు, మరియు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ మహిళలకు చేయూతను ఇచ్చేలా కుట్టుమిషన్లు, అలాగే పిల్లలకు దుస్తులు పంపిణీ చేసిన గాస్పల్ ఫెలోషిప్ ఆఫ్ ఇండియా సంస్థను అభినందించారు. భవిష్యత్తులో ఈ సంస్థ మరింత మందికి ఇలాంటి సహాయం అందించేందుకు కృషి చేయాలని హరీష్ బాలయోగి కోరారు.

## గంజాయి వల్ల కలిగే దుష్ప్రభావాలు పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

గంజాయి వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు వాటి నివారణ మీద విద్యార్థులు యొక్క ప్రాముఖ్యతపై వీఆర్పురం జూనియర్ కాలేజ్ నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మంగళవారం స్తానిక పోలీసులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఏఎస్ఐ రాధాకృష్ణ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్ బాల్యాన్ని బలి తీసుకుంటున్నయని, మత్తులో పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, అందుకే యువత భవిషత్తు దృష్టిలో ఉంచుకొని ఇటువంటి వాటి దరి దాపులకు వెళ్ళవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద రహితంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుందాం

### పోలీసులకు సహకరించాలని : గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు



ప్రమాద రహితంగా రానున్న నూతన సంవత్సర వేడుకలు జరుపుకుందామని ఈవిషయంలో ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలని గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్ కోరారు.ఈమేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ముందుగా కాజులూరు మండల ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన నూతన సంవత్సర వేడుకల కోసం పలు సూచనలు చేశారు. 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా మీ భద్రతను దృష్టిలో ఉంచుకుని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్ చేయడం, అతివేగంగా వాహనాలు నడపడం బైక్ రేసింగ్‌లకు పాల్పడటం చట్టరీత్యా నేరమని, అద్దుమీరితే మీ వేగం మీ కుటుంబానికి తీరని లోటును మిగిల్చవచ్చునని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, 31వ తేదీ రాత్రి మండల పరిధిలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.. నిబంధనలు అతిక్రమిస్తే వాహనాల జప్తు తోపాటు కఠినమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. 31వ తేదీ రాత్రి అనవసరంగా రోడ్లపై తిరగడం మానుకోవాలని వీలైనంత వరకు వేడుకలను మీ ఇళ్లలోనే జరుపుకోవాలని సూచించారు.నూతన సంవత్సర వేడుకలు, ఈవెంట్స్ లేదా పార్టీలు నిర్వహించాలంటే పోలీస్ స్టేషన్ నుండి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరని పేర్కొన్నారు. అలా కాకుండా బహిరంగ ప్రదేశాల్లో లేదా కాలనీల్లో డీజేలు ఏర్పాటు చేయడం నిషిద్ధమని,ధ్వని కాలుష్య నియమాలను ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్స్ సీజ్ చేస్తామని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి డ్రగ్స్ , ఇతర మత్తు పదార్థాలు వాడినా, సరఫరా చేసినా కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతోందన్నారు. మీ సంతోషం మీకు, మీ కుటుంబానికి, ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదనే దృడ సంకల్పంతో ఇవన్నీ చెప్పడం జరిగిందని ఎస్ఐ మోహన్ కుమార్ పేర్కొన్నారు.



## సిమెంటు బెంచీల వితరణ

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకొల్లులో ని బద్ధవానిపేట, డాంపేట, రైల్వే గేట్ సెంటర్, టిట్కో ఇళ్ల సముదాయం మరియు పూలపల్లిలో పాదచారులు మరియు ప్రయాణికుల విశ్రాంతికి తీసుకునేందుకు ఎనిమిది సిమెంటు బెంచీలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ చవాకుల సూర్య నరేష్ బాబు, వంగ నరసింహారావు గారు, బందెల ఈశ్వరరావు , నారిన ప్రతాప్ రామానాయుడు , రాయి సూరిబాబు, మండల పెద్ద సత్యనారాయణ, చేగుండి రంగారావు, ముద్దాల ముత్తాజి, దాసరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాజు రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు. స్థానిక ఆర్ఆర్ పేట ఐసిఐసిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న జూజు కేఫ్ మరియు క్రోనో జైల్ మంది రెస్టారెంట్ ను మంగళవారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాజూ కేఫ్ మరియు క్రోనో జైల్ మంది రెస్టారెంట్ టీం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో రుచికరమైన బిర్యాని



అందజేయాలనే ఉద్దేశం తో అధునాతనమైన హంగులు, సౌకర్యాలతో ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఏలూరు ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని జాజు రెస్టారెంట్ టీమ్ తెలియజేశారు.

## వేడుకలు ఆమోదయోగ్యం- ఆహ్లాదకరంగా- ఆరోగ్యంగా - హానిరహితంగా ఉండాలి

జీలుగుమిల్లి ఎస్సై క్రాంతి కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



వేడుకలు ఆమోదయోగ్యంగా ఉండాలి ఆహ్లాదకరంగా జరుపుకోవాలి అహనిరహితంగా ఉండాలని జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ కోరారు. జీలుగుమిల్లి మండల ప్రజలకు, అధికారులు సిబ్బందికి2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు సూచన చేశారు. జీలుగుమిల్లి ఎస్సై వాసం క్రాంతి కుమార్ ప్రకటనలో డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రజా భద్రత దృష్ట్యా ఆంక్షలు అమల్లో ఉంటాయి. ప్రజలు పోలీసులకు సహకరించి చట్టాన్ని గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.

**ముఖ్య సూచనలు:** అర్ధరాత్రి రోడ్లపై వేడుకలకు అనుమతి లేదు, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, ట్రిపుల్ రైడింగ్, అతి వేగం, అజాగ్రత్త డ్రైవింగ్ నిషేధం, గుంపులు గుంపులుగా చేరి అల్లర్లు చేయరాదు, కేకలు వేస్తూ వాహనాలపై తిరగరాదు

**ప్రత్యేక హెచ్చరిక:**మద్యం సేవించి అల్లర్లు చేస్తే కఠిన చర్యలు తప్పవు,అధిక శబ్దాలు, సైలెన్సర్ తొలగింపు, విన్యాసాలు, బాణాసంచా నిషేధం, రోడ్డు ప్రమాదాలు, ఇబ్బందులు లేకుండా ం బాధ్యతాయుతంగా, భద్రంగా నూతన సంవత్సరాన్ని ఆహ్లాదకరంగా జరుపుకుందాం. అన్నివేళల పోలీసులకు సహకరించాలని కోరారు.

## సంక్రాంతి సంబరాలు- మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో మెగా పోటీలు

ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి



నూజివీడు నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాల్ని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో జనవరి 9, 10, 11 తేదీల్లో మీర్జాపురం గ్రామంలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి జరిగే ఈ సంబరాల్లో కబడ్డీ, ముగ్గులు, పాలు-పశువుల అందాల పోటీలు జరుగుతాయి. కబడ్డీ విజేతలకు రూ.30 వేల, రూ.20 వేల, రూ.10 వేల మెగా నగదు బహుమతులు అందజేయగా, ముగ్గులు మరియు పాడి పశువుల అందాల పోటీల్లో తొలి మూడు స్థానాలకు వరుసగా రూ.25 వేల, రూ.15 వేల, రూ.10 వేల బహుమతులు ప్రకటించారు. గంగిరెద్ల విన్యాసాలు, ఆటల పోటీలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు జనవరి 4లోపు నమోదు చేసుకోవాలని వారధి సంక్రాంతి సంబరాలు కమిటీ విజ్ఞప్తి చేసింది. వివరాల కోసం సంప్రదించవలసిన నెంబర్లు: 8919936009, 9398981487, 9618783336, 9393689689.

## విద్యుదాఘాతానికి గురై పాడి ఆవు మృతి.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



మండలంలోని పైదావారి గూడెంలో విద్యుదాఘాతానికి గురై పాడి ఆవు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రైతు తానేటి రాఘవులు మంగళవారం తన పశువులను పచ్చిక బీడులో మేపుతుండగా కొన్ని పశువుల కొమ్ములు కేబుల్ వైర్లకు చిక్కుకోవడంతో, విడిపించుకోవడం కోసం కొమ్ములతో కేబుల్ వైర్లను బలంగా లాగాయి. ఈ పెనుగులాటలో కేబుల్ వైర్లకు పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు కిందకు వంగి ఆవుకు తగలడంతో, విద్యుత్ షాక్ గురైన ఆవు అక్కడికక్కడే మరణించింది. రైతు తానేటి రాఘవులు మాట్లాడుతూ సుమారు 50 వేల రూపాయలు విలువ చేసే పాడి ఆవు మృతి చెందిందని, ప్రభుత్వం తలను ఆదుకోవాలని వాపోతున్నాడు.

## ప్రజా నాయకుడు కరాటం రాంబాబుకి జన్మదిన శుభాకాంక్షలు

పోలవరం శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో నివసిస్తున్న మాజీ డిసిసిబి చైర్మన్, సీనియర్ రాజకీయవేత్త శ్రీ కరాటం రాంబాబు పుట్టినరోజు వేడుకల్లో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తన సతీమణితో కలిసి పాల్గొని, రాంబాబు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా



కరాటం రాంబాబు రాజకీయ జీవితంలో ఎన్నో విలువైన సేవలు అందించారని, వారి అనుభవం నేటి తరం నాయకులకు ఆదర్శప్రాయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయుష్షు, ఆరోగ్యం, మరింత ప్రజాసేవ చేసే శక్తి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ మేక ఈశ్వరయ్య, కోయిలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిన శ్రీనివాస్, మన్నిడి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాల్లో నితిన్ కృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లి గ్రామంలో బుధవారం ఉదయం 7 గంటలకు జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తనయుడు కొలుసు నితిన్ కృష్ణ పాల్గొంటారు. అనంతరం అదే రోజు ఉదయం 8 గంటలకు అమ్మవారిగూడెం గ్రామంలో కూడా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొననున్నారని ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నక్కనబోయిన వేణు తెలిపారు. ఈ కార్యక్రమాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కూటమి నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## "కోట" సహకార సంఘం పైన ఎట్టకేలకు కదిలిన సహకార సంఘ అధికారులు!



**ఉరుకులు పరుగులు పైన విచారణ!**
**కోట్లాది రూపాయల నిధుల దుర్వినియోగంపై నిమ్మకెత్తిన అధికారి గణం!**
**జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తేనే తప్ప పట్టించుకోని పరిస్థితి!**

ప్రజాభూమి ప్రతినిధి, కామవరపుకోట

కామవరపు కోట విశాల సహకార సంఘంలో కోట్లాది రూపాయలు నిధులు

ప్రజా భూమి వార్తకు స్పందన ప్రజా భూమి వార్తకు


ప్రజాభూమి
జనరల్ 14
గురువారం 11, డిసెంబర్ 2025
కామవరపు కోట సహకార సంఘంపై
అధికారులు దృష్టి పెట్టాలని ఫిర్యాదు

దుర్వినియోగం పైన జిల్లా కలెక్టర్కు ప్రజాపిర్యాలలో ఈనెల 10వ తేదీని ఫిర్యాదు చేయగా జిల్లాకా సహకార సంఘం అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. విచేరణ అధికారి వి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి రాత్రి పొద్దుపోయే వరకు విచారణ చేస్తూనే ఉన్నారు. ఫిర్యాదుదారుని సమక్షంలో విచారణ చేపట్టారు. తాను చేసిన ఫిర్యాదుకు ప్రతి ఒక్క దానికి సీఈవో సమాధానం చెప్తారని దాటవేత ద్వారానే చేశారు. ఏ ఒక్క దానికి సమాధానం చెప్పకుండా మేము చేపట్టిన విచారణ మొత్తము పై స్థాయి అధికారులకు నివేదిస్తామని చేతులు దులుపుకుంటున్నారు. విచారణ అధికారులు వచ్చారని తెలిసేటప్పటికీ సహకార సంఘం లోని సభ్యులు ఒక్క ప్రళంగా ఆఫీస్ వద్దకు వచ్చారు. అటు తరువాత పెట్రోల్ బంకు వద్దకు కూడా వందలాదిమంది సొసైటీ సభ్యులు బంకు వద్దకు చేరుకొని విచ్చేయరాణా అధికారులను చుట్టుముట్టారు. సంఘం సభ్యులు అడిగిన ప్రశ్నలకు విచారణ అధికారులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అధికారుల అలసత్వం, రాజకీయ నాయకుల పైరవీరులు, సిబ్బంది దోపిడీతో కామవరపుకోట సొసైటీ దివాలాస్థితికి చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ సిబ్బంది నిర్వాకం వల్ల పెట్రోల్ బంకుల పరిసర ప్రాంతాలలో ప్రాణాలు కూడా గ్యారెంటీ లేకుండా పోయింది. పరిసర ప్రాంతాల్లోనిని ప్రజలు, వ్యాపార సంస్థలు, ప్రాణాలు చేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. పెట్రోల్ పోయించుకోవడానికి వచ్చే వాహనదారులు కూడా ప్రాణ భయంతో ఉరుపుకుళ్ళు పరుగులు పెడుతున్నారు. ఏది ఏమైనా విచారణ అధికారులు ఏ చర్యలు తీసుకుంటారు అని ఫిర్యాదుదారులు, స్థానిక సొసైటీ సభ్యులు ఎదురుచూస్తున్నారు. అప్పటివరకు వేచి చూడవలసిందేనని ఈ ప్రాంతపు వాసుల భావన ఎవరికి వారే వేణు తిరిగి వెళ్ళిపోతున్నారు. విచారణ అధికారులు ఇచ్చే సమాధానం తోనే దీని పరిస్థితి ఏంటి అర్థం అయిపోయినట్లు ప్రజలు విని తిరుగుతున్నారు.

## పరిమితికి మించి వేగంగా వెళితే చర్యలు తప్పవు

**హెల్మెట్ లేకపోతే చర్యలు తీసుకుంటాం**

**జీలుగుమిల్లి ఎస్ఐ- క్రాంతి కుమార్**

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



ప్రతి వాహనం పరిమితికి మించి వేగంగా వెళితే చర్యలు తప్పవని జీలుగుమిల్లి ఎస్సై వి క్రాంతి కుమార్ హెచ్చరించారు . మంగళవారం జీలుగుమిల్లిలో పోలీస్ స్టేషన్ ఎదుట జాతీయ రహదారి 516 డి పై వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లారీలలో ఓవర్ లోడు వేస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. జాతీయ రహదారిపై వేగ నియంత్రణ బోర్డులు చూసుకొని జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. రవాణా చేస్తున్న సరుకు పత్రాలు సక్రమంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి హెల్మెట్లు ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. రహదారి నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పలు వాహనాలను తనిఖీ నిర్వహించారు. నియమ నిబంధనలు తప్పితే చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కరాటం జన్మదిన వేడుకలలో వేలేరుపాడు జనసేన నాయకులు

ప్రజాభూమి ,వేలేరుపాడు



జంగారెడ్డిగూడెం మండలం లోని గురువాయి గూడెంలో మానసా సరోవర్ లోశ్రీ కరాటం రాంబాబు పుట్టినరోజు సందర్భంగా మంగళ వారం నాడు ఆ వేడుకలలో వేలేరుపాడు జనసేన మండల ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ ఆధ్వర్యంలో రాంబాబుని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శివరాం, చంటి, భాను, వీరాస్వామి, అన్వేష్, శివ, వెంకటేశ్వరరావు, మురళి, రిషి శంకర్, గణేష్, సూరి, ధోని మొదలైన వారు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు నూతన డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట

కామవరపుకోట మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎంఈఓ 1 డి .సుబ్బారావు మరియు ఎం ఈ ఓ 2 ప్రశాంత్ కుమార్ చేత పి ఆర్ టి యు కామవరపుకోట మండల శాఖ నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరింపజేశారు . ఈ సందర్భంగా ఎంఈఓ 1 డి . సుబ్బారావు మాట్లాడుతూ



రాబోయే సంవత్సరం ఉపాధ్యాయులకు మంచి జరగాలని విద్యార్థులకు మంచి ఫలితాలు సాధించుట కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు జీ వి కె ఎస్ హెచ్ ఆర్ శర్మ ప్రధాన కార్యదర్శి పి సుందర్ మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వార రామయ్య దర్శనం.. పులకించిన భక్తి కోటి జనం


ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని స్వర్ణ వారి గూడెం పంచాయతీలోని పాములు వారి గూడెంలో గల కోదండ రామాలయంలో వైకుంఠ ద్వారాన రామయ్య దర్శనముతో యావన్మంది భక్తి కోటి జనం పరమశించి పోయారు. శ్రీ కోదండ రామాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం వేళ ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. స్థానిక భక్త బృందం ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక వైకుంఠ ద్వారాలు ఏర్పాటు చేశారు. స్వామివారిని వైకుంఠ వాసిని రూపంలో విశేషంగా అలంకరింప చేశారు. శాస్త్రవేత్తంగా పూజలు నిర్వహించారు. తథానంతరం గీతా పారాయణం, విష్ణు సహస్రనామం, లలిత పారాయణం నిర్వహించారు. భక్తులతో గోవింద నామ స్మరణతో మారు మ్రోగింది. తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు



పాలకొల్లు ఏరియా ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనది. అధ్యక్షులుగా శీలం ధర్మారావు, ప్రధాన కార్యదర్శిగా వర్ధినిడి దుర్గా రామ ప్రసాద్ , కోశాధికారిగా చెల్లుబోయిన యుగంధర్ శ్రీనివాస్ మరియు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరందరూ అసోసియేషన్ భవనంలో ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గం ప్రతినిధులను బిజెపి నేత వీరాజీ, తదితరులు అభినందించారు.

## ద్రాక్షారామం భీమేశ్వర స్వామి సప్తగోదావరి సమీపంలో శివలింగ ధ్వంసం.



**ముక్కోటి ఏకాదశి పర్వదినాన దురదృష్టకర సంఘటన.**
**ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ముమ్మరం .**
**కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా.**

రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.

డా. బి.ఆర్.అంబేద్కర్ కొనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయం వద్దగల సప్త గోదావరి సమీపంలో గల



శివలింగాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంస చేసిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. అలాగే దురదృష్టకర సంఘటన ముక్కోటి ఏకాదశి పర్వదినాన జరగడం మరింతగా హిందువుల మనోభావాలను దెబ్బతీసింది. ఈమేరకు మంగళవారం ఆలయానికి సమీపంలోని అతి



పురాతన కపిలేశ్వర ఘట్టం వద్ద ఉన్న శివలింగాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం పట్ల భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే సత్యం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం,జన సేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వైయస్సార్సీపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ సంఘటన స్థలానికి చేరుకుని ధ్వంసం చేసిన శివలింగాన్ని పరిశీలించారు. విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ ఊమీనా హుటాహుటిన ద్రాక్షారామం చేరుకుని దుండగులను పట్టుకునేందుకు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ను రప్పించారు. దుండగులు పట్టుబడే వరకు ఈ ప్రాంతం నుంచి ఎవరూ వెళ్లకుండా దగ్గరుండి పర్యవేక్షించమని మంత్రి సుభాష్ చెప్పినట్టుగా ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం వివరించారు. ఘటన తీవ్రతను దృష్టిలో పెట్టుకుని డీఎస్పీ, ఆర్డీఓలు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేపట్టారు. శివలింగ ధ్వంసానికి సంబంధించిన విషయంలో అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని దుండగులు ఎవరైనా సరే దొరికిన వెంటనే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఘటనకు ఎలాంటి సడలింపులు ఉండవని, బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని అధికారులు తెలియజేశారు. ముక్కోటి ఏకాదశి వంటి పవిత్ర దినాన ఈ తరహా దాడి జరగడం హిందూ సమాజ భావోద్వేగాలను దెబ్బతీసిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ద్రాక్షారామ పరిసర ప్రాంతాల్లో భద్రతను పోలీసులు మరింత పెంచగా, పరిస్థితిని పూర్తిగా అదుపులో ఉంచుతూ నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యదర్శి,ఈవో అల్లు దుర్గా గంగాభవాని, రామచంద్రపురం శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గణేష్ శర్మ జనసేన నాయకులు సత్యవాడ శ్రీహరి పంతులు తెలుగుదేశం నాయకులు కంచి మూర్తి బాబురావు , కాజులూరు మండల జనసేన పార్టీ యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ,దేవస్థానం అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దుండగులను కఠినంగా శిక్షించాలని కోరాతూ డిమాండ్ చేశారు..

## విచ్చలవిడి మద్యాన్ని నియంత్రించండి ఐద్వా, కేవీపీస్, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నూతన సంవత్సర వేడుకల పేరుతో జరుగుతున్న విచ్చలవిడి మద్యం విక్రయాల వల్ల సామాన్య ప్రజల ప్రాణాలు, మహిళల భద్రత గాలిలో దీపంలా మారుతున్నాయని, తక్షణమే జిల్లా యంత్రాంగం స్పందించి డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1వ తేదీలలో మద్యం షాపులను పూర్తిస్థాయిలో మూసివేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో గారికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి. దైవ కృప, కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ చెట్టుబత్తుల తులసిరావు, మరియు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్య వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఏటా నూతన సంవత్సర వేడుకల సమయంలో మద్యం ఏరులై పారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాల యజమానులు ప్రాణాలు కోల్పోతున్నారని, దీనివల్ల ఆ కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నమై రోడ్డున పడుతున్నాయని వారు పేర్కొన్నారు. అర్ధరాత్రి వేళల్లో మద్యం సేవించి వీధుల్లో చేసే రచ్చ వల్ల మహిళలు, పిల్లలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని, మహిళలపై వేధింపులు మరియు అల్లర్లు పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరించారు.

ప్రజా ఆరోగ్యం మరియు సామాజిక భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని మద్యం దుకాణాలు బార్లు మరియు గ్రామాల్లోని బెల్ట్ షాపులను ఈ మూడు రోజుల పాటు మూసివేస్తూ జిల్లా కలెక్టర్ తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో విచ్చలవిడి మద్యం అమ్మకాల వల్ల జరిగే అనర్థాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగమే బాధ్యత వహించాల్సి ఉంటుందని, సామాజిక బాధ్యతతో ఈ నిర్ణయం తీసుకోవాలని ఐద్వా,కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ప్రజాసంఘాలు నాయకులు పి అమూల్య, వీరప్రసాద్, బి. భువనేశ్వరి, విద్యార్థునులు ఎన్. విడిషా, పి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వారి గ్రామో త్సవము

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పాలకొల్లు పట్టణములో వేంచేసి యున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ది 30-12-2025 మంగళవారం సాయంత్రం 5 గంటలకు ముక్కోటి ఏకాదశి సందర్భముగా శ్రీ స్వామి నంది వాహనము పై పార్వతి పరమేశ్వరులు మరియు శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మి జనార్ధన స్వామి వారు లను వాహనాములపై గ్రామో త్సవము నిర్వాహించారు ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వాహణాధికారి ము చ్చర్ల శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ మీసాల రామచంద్రరావు,సూపెరనెంట్ వాసు, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.